లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

epaper.vaartha.com

WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-1-2019 గురువారం సంపుటి : 24 సంచిక : 355 పేజీలు : 16 వెల : 6.50





రిపబ్లిక్‌డే నాడు ప్రదర్శించనున్న వివిధ రాష్ట్రాల శకటాల రిహార్సల్ బుధవారం న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌లో జరిగిన దృశ్యం

బిసిలంతా ఒక్కటవ్వాలి

≫ ఆదుకునేందుకు ప్రభుత్వం పని చేస్తుందని మళ్ళీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం కొన్ని కులాలను బి.సిల జాబితా నుంచి తొలగించిందన్నారు. దీని ఫలితం ఉత్తరాంధ్రపై ఎంతో ఉందన్నారు. దీనివలన బి.సిలు నష్టపోతున్నారన్నారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ బి.సిల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పవిత్ర ఆశయంతో ముందుకెళుతున్నారన్నారు. వెనుకబడిన కులాలు అభివృద్ధికి, సంక్షేమానికి తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. అన్న ఎన్టీఆర్ వచ్చాక బి.సిలకు రాజ్యాంగ పదవులు వచ్చాయని గుర్తు చేశారు. అదే ఒరవడిని చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు. తెలుగుదేశంపార్టీతోనే బి.సిలకు న్యాయం జరుగుతుందన్నారు. మళ్ళీ ఎన్నికలు వస్తున్నాయని ప్రతిపక్షాల్లో ఎన్నో హామీలు గుప్పించడానికి సిద్దంగా ఉందని వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేలా బి.సిలంతా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ కేంద్రమంత్రి, స్థానిక ఎం.పి అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించడానికి ప్రతిపక్షాలు కృషి చేస్తున్నాయన్నారు. ఎలాంటి గందరగోళానికి గురికాకుండా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం తెలుగుదేశం ప్రభుత్వానికి ఉందన్నారు. 43వేల కోట్ల రూపాయలు ప్రజాదనాన్ని కొల్లగొట్టి 18 నెలలు జైల్లో ఉండి బైలుపై వచ్చి నాయకుడని గెత్తెస్తున్నారని పరోక్షకంగా జగన్మోహన్‌రెడ్డిపై అశోక్ ధ్వజమెత్తారు. మంచి భావాలు వ్యవస్థను ఆదరి ంచాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రానికి 640 అవార్డులు వచ్చాయని ఇందులో 210 అవార్డులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందంటే తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం పనితీరు అర్థమవుతుందన్నారు. భావితరాలు బాగుపడాలంటే స్వతంత్ర భావాలు గల ప్రభుత్వం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో బి.సి నాయకులు, ఎమ్మెల్యేలు కోళ్ళ లలితకుమారి, కిమిడి మృణాళిని, మీసాల గీత, పతివాడ నారాయణస్వామినాయుడు, కాకిగోవిందరెడ్డి, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, జడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభాస్వాతిరాణి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహంతి చిన్నంనాయుడు, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన బి.సి నాయకులు పాల్గొన్నారు.

25న మూడు జిల్లాల్లో సిఎం చంద్రబాబు పర్యటన

అమరావతి,జనవరి23,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 25న గుంటూరు.విశాఖపట్టణం,కడప నగరాల్లో పర్యటించనున్నారు.ఇటివల డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ క్రింద రూ.10వేలు చొప్పున బాబు ప్రకటించిన దరిమిలా పండుగ వాతావరణంలో ఆ కార్యక్రమాలను నిర్వహించడానికి సంబంధిత జిల్లాల డా ్వక్రా మహిళలు నిర్వహించే కార్యక్రమాల్లో బాబు పాల్గొననున్నారు.బాబు 25న గుంటూరు జిల్లా తుళ్ళూరులో డ్వాక్రా మహిళలు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం హెలీకాప్టర్‌లో కడప,విశాఖపట్టణాల్లో బాబు పర్యటించనున్నారు.

'గుప్త'నిధులే

≫ రాబడులు వచ్చినట్లుప్రకటించింది. ఈ మొత్తం అంతాకూడా గుప్తనిదులుగానే ప్రకటించింది. అన్నిపార్టీలకు కలిపి మొత్తం 354.22 కోట్లు అదృశ్యశక్తులనుంచి అందినట్లుచెపుతున్నాయి. స్వఛంద విరాళాల రూపంలో రూ.20 వేలలోపు ఉన్న విరాళాలు 51వాతంగా ఉన్నాయి. ఇక ఇతర అనామత్తు ఖాతాలనుంచి రూ.4.5 కోట్లు అందింది. మొత్తం రాబడుల్లో 36శాతం అంటే 467.13 కోట్లు తెలిసిన ప్రముఖ దాతలనుంచే అందిందని తేలింది. ఇవన్నీ కూడా ఎన్నికల సంఘానికి దాఖలుచేసిన నివేదికల ద్వారానే వెల్లడి అయింది. ఇతర తెలిసిన వనరులనుంచి 136.48 కోట్లు అదనంగా వచ్చినట్లు రాజకీయ పార్టీలుచెపుతున్నాయి. ఈ ఆదాయం స్థిరాస్తులు, ప్రచురణలు విక్రయం, సభ్యత్వరుసుం, బ్యాంకు వడ్డీ, పార్టీ సుంకం వంటి వాటిద్వారా ఈమొత్తం వచ్చిందని వెల్లడించాయి.

కలాం శాట్

≫ లకు అద్దం పడుతోంది. తమిళనాడులోని పల్లపర్తి పట్టణానికి చెందిన రిఫార్ట్ షారుఖ్ అనే 18యేళ్ళ వయస్సు గల విద్యార్థి ఆధ్వర్యంలో ఈ శాటిలైట్‌ను రూపొందించారు. రూ.12లక్షలు ఇందుకోసం వెచ్చించినట్లు తెలిసింది. షారుఖ్ బృందంతో పాటు స్పేస్ కిడ్స్ ఇండియా ప్రతినిధులు ఈ ఉపగ్రహ తయారీకి సహకరించారు. ప్రపంచంలోనే ప్రపంచంలోనే మొట్టమొదటి త్రీడి ప్రింటెడ్ శాటిలైట్‌గా కలాంశాట్‌ను పేర్కొంటున్నారు. భారత మాజీ రాష్ట్రపత్రి, దివంగత ఏపిజె అబ్దుల్ కలాం పేరుతో ఈ శాటిలైట్‌ను తయారు చేసి ప్రస్తుతం శ్రీహరికోట నుండి ప్రయోగిస్తున్నారు. స్పేస్ కిడ్స్ ఇండియా సిఈఓ శ్రీమతి కేశన్ ఈ సందర్భంగా బుల్లి శాస్త్రవేత్తలను అభినందించారు. ఇదిలా ఉంటే కలాంశాట్ ఉపగ్రహాన్ని పిఎస్ఎల్వి సి-44రాకెట్‌లోని 4వ దశలో అమర్చి సరికొత్తగా ఆర్బిటల్ ఫ్లాట్‌ఫారం అనే కక్షలో ఇది పనిచేసేలా శాస్త్రవేత్తలు ప్రయోగాన్ని రూపొందించారు. ఇందుకోసం రాకెట్‌లోని 4వ దశను అల్యూమినియం ట్యాంక్‌తో రూపొందించారు. రాకెట్ ప్రయోగం జరిగిన రెండు, మూడు నెలల పాటు 4వ దశతో పాటు కలాం శాట్‌కు అక్కడే ఉండి భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి చేసే పరిశోధనలకు సహాయపడతాయని తెలిసింది. ఇన్ని ప్రత్యేకతల కారణంగా కలాంశాట్ బరువు తక్కువదే అయినప్పటికీ ఎక్కువ మంది ప్రశంసలను పొందే అవకాశం ఉంది.

వారం - వర్జ్యం

24-1-2019 గురువారం

శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, పుష్యమాసం, కృష్ణపక్షం, కార్తి పూర్వాషాఢ
చవితి రా. 8.54
పుబ్బ సా. 6.22
వ. రా. 12.59-2.27వ
రా. మ. 1.30-3.00
యమ ఉ. 6.00-7.30

వార్తాఫలం

మేషం: క్రయ విక్రయాలలో నమయస్ఫూర్తితో మెలగాలి. శ్రద్ధ వహించాలి. దైవం రక్షించును.

వృషభం: వ్యాధులు అధికం. దూరదేశ సంచారాలు. జాగ్రత్తగా ప్రయాణాలు మంచివి.

మిథునం: మీ నైపుణ్యతకు మంచిరోజుగా పరిగణనలో ఉంటుంది. ధనలాభాలు, ఆరోగ్యం మిశ్రమం.

కర్కాటకం: క్రయ విక్రయాలు రెండునూ నమయస్ఫూర్తితో మెలగాలి. శ్రద్ధ వహించాలి.

సింహం: చక్కని వ్యాపారం జరిగి ఆదాయం విపరీతంగా ఉంటుంది. షేర్ మార్కెట్ వార్కి లాభాలు.

కన్య: క్రయ విక్రయాలలో నమయస్ఫూర్తితో మెలగాలి. శ్రద్ధ వహించాలి.

తుల: రావలసిన ధనం గూర్చి ఆలోచనలు చేస్తారు. ఎక్కువగా మౌనం వహించుట మంచిది.

వృశ్చిక: క్రయ విక్రయాలలో నమయస్ఫూర్తితో మెలగాలి. శ్రద్ధ వహించాలి.

ధనస్సు: రావాల్సిన ధనం గూర్చి ఆలోచనలు, ఎక్కువగా మౌనం వహించుట మంచిది.

మకరం: వ్యాపారాలలో నమయస్ఫూర్తితో మెలగాలి. దైవం రక్షించును.

కుంభం: రావలసిన ధనం గూర్చి ఆలోచనలు. ఎక్కువగా మౌనం వహించుట మంచిది.

మీనం: గతంలో నిలిచియున్న పనులకు శాశ్వత పరిష్కారం. స్థల మార్పులు

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

'రాజకీయం'

≫ బాధ్యతలు తీసుకోవాలని ఒత్తిడిని తెచ్చాయి. అనివార్యపరిస్థితుల్లో ఆమె కాంగ్రెస్ పార్టీ సార్థ్యం వహించారు. ఆసమయంలోనే కాంగ్రెస్ కార్యాలయం సోనియా నివాసం 10 జన్‌పథ్‌కే మారిందని చెప్పాలి. జేవియర్ మోరో రాసిన వివాదాస్పద పుస్తకం రెడ్‌శారీ పుస్తకంలోనే సోనియా రాజకీయాల్లోనికి రావాల్సిన అనివార్యపరిస్థితులను వివరించారు. అయితే ఈపుస్తకంపై 2008లో అప్రకటిత నిషేధం విధించారు. 2015లోనే మళ్లీ కనిపించింది. ఆసమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంనుంచి కనుమరుగైనతర్వాతమాత్రమే ఈ పుస్తకాన్ని మళ్లీ విడుదలచేసారని తెలుస్తోంది.వాస్తవానికి ప్రియాంక ప్రజల్లోనికి రావడం కూడా తక్కువే. 1998లో ఒకసారి ఆమె తన తల్లితో తమిళనాడు శ్రీపెరంబుదూరులో కనిపించింది. ఇక యుపిలోని అమేథి, రాయ్‌బరేలిల్లో మాత్రమే ఆమెప్రచారం నిర్వహించారు. 2008 ప్రాంతంలో మాత్రమే స్వల్పంగా ్రచారంలో పాల్గొన్నారు. అంతేకాకుండా తన తండ్రి రాజీవ్‌ను హత్యచేసిన వారిని జైలులో కలిసారు. అయితే ఈపర్యటన పూర్తిగత తన వ్యక్తిగతమని చోరవచేసి వచ్చానని ఆనాడే ప్రకటించారు.వెల్లూరుజైలులో నళిని శ్రీహరన్‌ను కలవడంపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. అయితేమీడియాను తన గోప్యతను హోదాను గౌరవించాలని కోరడంతో అప్పట్లో పెద్దగా ప్రచారంలోనికి రాలేదు. ఒకసారి అమేథిలోని ప్రచారంలో మాట్లాడుతూ ఈ ప్రాంతం ఇందిరాజీ పనిచేసిన ప్రాంతమని, ఇది తమకు ఎంతో గౌరవమని, ఆమె తనకు నాయనమ్మ మాత్రమే కాదని, భారత్‌లో ఎంతోమార్పుతెచ్చినవారని దేశంకోసం పరితపించిన నాయకురాలని మీ అందరి శ్రేయస్సుకోసం పాటుపడిన నాయకురాలని పేర్కొన్నారు. అయితే క్రియాశీలకరాజకీయాల్లోనికి వచ్చేందుకు ఆమె అంతగా ఆసక్తిచూఎంచలేదు.

ఇపుడు దేశంలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారాయి. మహాకూటమి ఏర్పాటు, కాంగ్రెస్ సార్థ్యంపై మీనమేషాలు వెలువడుతున్న తరుణంలోప్రియాంక గాంధీ ఒక్కసారిగా యుపి బాధ్యతలుచేపట్టడంతో కాంగ్రెస్‌శ్రేణుల్లో ఉత్సాహం చెలరేగింది. కాంగ్రెస్ పార్టీకి పునరుజ్జీవం తధ్యమన్న విశ్లేషణలు మిన్నంటాయి. ఇప్పటివరకూ కేవలం ఎన్నికల ప్రచారానికి మాత్రమే ఒకటిరెండుపర్యాయాలు పరిమితం అయిన ప్రియాంక గాంధీ ఇక తన తల్లిస్థానంలో ఆమె ప్రముఖ పాత్రపోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులోభాగంగానే స్వరాష్ట్రంయుపినే కీలక కేంద్రంగా ఎంచుకుని దేశరాజకీయాలను మలుపుతిప్పుతారని కాంగ్రెస్ నాయకుల్లో ఎక్కువ వినవస్తోంది. దీనికితోడు రాహుల్ గాంధీ ఎఐసిసి అధ్యక్షుడుగా కొనసాగుతుండటం ఆయనకు పార్టీపరంగాను ప్రచారం పరంగాను సలహాలు సూచనలు అందించేందుకుసైతం ప్రియాంక నియామకం ఎంతో ఉపకరిస్తుందని పార్టీపెద్దలుసైతం విశ్లేషిస్తున్నారు. అయితే ప్రియాకరాకపై బిజెపి తనదైన విమర్శలుచేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సైతం ప్రియాంకరాకపై ఛలోక్తులు విసిరారు. ఒక్క కుటుంబమే కాంగ్రెస్‌కు ఒక పార్టీ అని విమర్శించారు. కనీసం ఇపుడయినా కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రియాంక వ్యాప్తిచేస్తారని ఆశిస్తున్నట్లు మోడీ వెల్లడించారు. ప్రియాంక రాకతో కాంగ్రెస్‌లో మళ్లీ కుటుంబరాజకీయాలు ప్రారంభం అయ్యాయని రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ ఎద్దేవాచేసారు. అలాగే రాహుల్ గాంధీ ఎఐసిసి అధ్యక్షుడుగా విఫలం అయ్యారని ప్రియాంక గాంధీ నియామకం స్పషంచేసిందని మరో కేంద్ర మంత్రి రవిశంకర్‌ప్రసాద్ విమర్శించారు. పార్టీలోనికి యువనాయకత్వం రాక స్వాగతించాల్సిన పరిణామమని ప్రియాంక రాకతో పార్టీకేడర్‌కు మంచి ఉత్తేజం తీసుకువస్తారని అభిషేక్‌మనుసింఘ్వి అన్నారు. మొత్తంమీద ప్రియాక రాకను కాంగ్రెస్ పార్టీ హారతులు పట్టిస్వాగతిస్తుంటే అధికారపక్షం బిజెపి మాత్రం కుటుంబరాజకీయాలు మళ్లీప్రారంభించారని విమర్శలు గుప్పిస్తోంది. ఇక ప్రియాంక వ్యవహరించే శైలిన అనుసరించే ప్రణాళికలే భవిష్యత్తులో పార్టీకి కీలక ంఅవుతాయనడంలో సందేహంలేదు.

రూ.3,500 కోట్లు

≫ గవర్నెన్స్ వర్క్స్, ఇండియా 4.0, మేకింగ్ టెక్నాలజీ వర్క్‌ఫర్ ఆల్ అంశాలపై జరిగిన చర్చా కార్యక్రమాల్లో పాలొని ప్రసంగిస్తూ పాలనలో విప్లవాత్మక మార్పులు రావాల్సిన అవసరముందన్నారు. పెద్ద ఎత్తున టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిచవచ్చన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అము దగ్గరనుండి వివిధ సేవలకోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలచుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా తాము అమలు చేస్తున్న రియల్‌టైం గవర్నెన్స్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున టెక్నాలజీ వినియోగిస్తూ కనిపించని ప్రభుత్వం, కనిపించే పాలన తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామనా న్నరు. పేపర్‌లెస్ గవర్నెన్స్, ఈ క్యాబినెట్, ఈ ఆఫీస్, రియల్‌టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నామనా న్నరు. ప్రతింటికి ఆర్ఎఫ్ఐడి కార్డు ఏర్పాటు చేసి చెత్త సేకరణ చేస్తున్నామన్నారు. ఈపద్ధతిని రాష్ట్రమంతా విస్తరించనున్నామన్నారు. డేటా అనలిటిక్స్, టెక్నాలజీ వినియోగం ద్వారా తక్కువ వర్షపాతం వున్నా, వ్యవసాయ వృద్ధి సాదించామన్నారు. 4.0 పారిశ్రామిక విప్లవం వల్ల ఉద్యోగాలు పోతాయనేది అపోహ మాత్రమేనని, ప్రతి పారిశ్రామిక విప్లవం వచ్చినప్పుడు ఉద్యోగాల సంఖ్య పెరుగుతూనే వుందన్నారు. 4వ పారిశ్రామిక విప్లవంతో మాన్యుఫ్యాక్చరింగ్ రంగం ఎంతో అభివృద్ధిచెందుతుందని, మహిళలకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలువస్తాయన్నారు. సంక్షోభాలను అధిగమించి ప్రగతిపథంలో పయనిస్తున్నామన్నారు. టెక్నాలజీస్ ఫర్ టుమారో పై ఆంధ్రప్రదేశ్ లాంజ్‌లో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇతర దక్షిణాధిరాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయం తక్కువ వుందన్నారు. రు.16వేల కోట్లు లోటు బడ్జెట్‌తో ప్రయాణం ప్రారంభించామన్నారు. 15శాతం వృద్ధి సాధించాలని లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. తక్కువ సమయంలో వృద్ధిసాధించడానికి టెక్నాలజీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆధునాతన టెక్నాలజీ వినియోగంలో ఆంధ్రప్రదేశ్ అందరికంటే ముందుందన్నారు. జననం నుండి మరణం వరకు ప్రభుత్వం అందించే సేవలన్నీ టెక్నాలజీ ద్వారా ప్రజలకు సులువుగా చేరేలా వ్యవస్థలు పనిచేస్తున్నాయన్నారు. చంద్రన్న బీమా, రేషన్, యువనేస్తం ఇలా అన్ని సంక్షేమకార్యక్రమాల అమలులో టెక్నాలజీని వినియోగిస్తున్నామన్నారు. బ్లాక్‌చైన్, బిగ్‌డేటా, పింటెక్,ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ లాంటి అధునాతనమైన టెక్నాలజీలు సమర్థంగా వాడుకుంటున్నామన్నారు.

ప్రముఖులతో భేటీలు:

ఇన్సూరెన్సు సర్వీసెస్ అందిస్తున్న మార్ష్ అండ్ మేక్లీనన్ కంపెనీ చైర్మన్ అలెగ్జాండర్ ఎస్ మాక్జర్స్కతో సమావేశమైన మంత్రి నారా లోకేష్ ఏపిలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ఇండియాలో వ్యాపారం విస్తరించాలనే ఆలోచనలో వున్నామని, ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెట్టడానికి కొన్ని సడలింపులు అవసరమని అలగ్జాండర్ పేర్కొన్నారు. ఏపిలో పెట్టుబడులు పెట్టడానికి అవకాశాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అనంతరం పెగాసిస్టంస్ సిఇఓ అలన్ ట్రెపర్‌తో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఏపిలో ఐటి రంగం అభివృద్ధికి తీసుకున్న చర్యలు, వివిధ ఐటి పాలసీలు, కల్పిస్తున్న రాయితీల గురించి వివరించారు. ఎపిలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. పెగాసిస్టంస్ సిఇఓ ఆలన్ ట్రెప్లర్ దీనికి సానుకూలంగాస్పందించారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు ఇంధన, మౌలికపెట్టుబడుల శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లోకి వచ్చా

≫ ఉంటానని ఆయన అన్నారు. 2019 జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ఆర్థికంగా, ఉద్యోగ, ఉపాధి, విద్య, వైద్య వ్యవస్థలను అభివృద్ధి చేస్తూ పాడేరు, అరకు ప్రాంతాల అభివృద్ధికి సంపూర్ణంగా కృషి చేస్తామనని పవన్ హామీ ఇచ్చారు. ఒక పదవి, ఒక ఎమ్మెల్యే లేక పోయినా జనసేన పోరాటం చేస్తూ వస్తుందన్నారు. మైనింగ్ అడ్డగోలుగా చేస్తే తోలు తీస్తామని చెప్పామని అన్నారు. వైసిపి చట్ట సభల్లోకి వెళ్లకుండా ఉంటూ బాక్సైట్‌పై మాట్లాడకుండా ఉంటున్నారన్నారు. బాక్సైట్ వెనుక ఉన్న నాయకులు వైఎస్సార్సీ నాయకులేనని పవన్ ఆరోపించారు. బాక్సైట్‌ను ఆపేస్తామని సిఎం ప్రకటించినా ఆ ప్రయత్నాలు జరుగుతున్నాయని బాక్సైట్ అడ్డుకోడానికి జనసేన, వామపక్షాలు, ప్రజాసంఘాలు, యువకుల అండతో పోరాటం చేస్తామన్నారు. గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవని ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడంలేదని కనీసం స్కూల్‌కు మరుగు దొడ్డి కూడా కట్టరని అభివృద్ధి లేకుండా ఉంటే యువత ఎక్కడికి వెళతారు ! డబ్బులు ఎలా సంపాదిస్తారని ఆయన ప్రశి ్నంచారు. 25 కేజీలు బియ్యంఇచ్చి రెండువేలు ఇస్తే సరిపోతుందా అంటూ ఇలా ఉంటే యువత గంజాయి వైపు వెళ్లరా అంటూ ప్రశ్నించారు. సిఎం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తే యువత గంజాయి వైపు వెళతారా అన్నారు. 25 సంవత్సరాలు భవిష్యత్ ఇవ్వడానికే జనసేన వచ్చిందన్నారు. ప్రతిపక్ష నాయకుడు చట్టసభలకు వెళ్లడని ఎద్దేవా చేశారు. పదవులు కావాలంటే తాను పార్టీ పెట్టనవసరంలేదని డబ్బులు కావాలంటే సినిమాలు చేస్తే చాలన్నారు. అడ్డగోలుగా అక్రమ మైనింగ్ జరుగుతున్నా ప్రజాప్రతినిధులు ప్రశ్నించకుండా దోపిడీ వ్యవస్థలో భాగమయ్యారని ఆరోపించారు. దీనిపై అధికారులు బాధ్యత తీసుకొని అక్రమ క్వారీని అడ్డుకొని ఉంటేనాయకులు బలిఅయి ఉండే వారుకాదన్నారు. జనసేన యువత నుంచి బలమైన నాయకత్వం తీసుకురావడానికి కృషి చేస్తుందన్నారు. అనుభవజ్ఞులు ఉంటే బాగుంటుందని 2014లో మద్దతు ఇచ్చి టిడిపికి ప్రచారం చేశానన్నారు.

రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్‌పై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తాము వద్దనుకున్న రాజ్యసభ సీటు దక్కించుకున్న టీజీ చిల్లర మాటలు మాట్లాడుతూ ప్రజల మనో భావాలను గాయపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన తీవ్ర స్వరంతో హెచ్చరించారు. నాలుగు సంవత్సరాలుగా ఎందుకు ఓపికతో తిరుగుతున్నామంటే నాయకులను తయారు చేయాలనుకుంటున్నామన్నారు. ఇది అఖరు సభ కాదు ఆఖరి శ్వాస ఉన్నంత వరకూ మీతో మమేకమై ఉంటా నిరంతర ప్రక్రియ అన్నారు. యువత కోసం శాశ్వత అభివృద్ధి పనులు చేసే బాధ్యత జనసేన తీసుకుంటుందన్నారు. 25 సంవత్సరాల భవిష్యత్ కోసం జనసేన కృషిచేస్తుందన్నారు. జనసేన అధికారం లోకి వచ్చిన వెంటనే గిరిజన యూనివర్సిటీ, టూరిజం అభివృద్ధి కృషి చేస్తానని తద్వారా లక్ష ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటానన్నారు. పర్యావరణం దెబ్బతీయకుండా ప్రకృతి వ్యవసాయం, పండ్ల తోటలు అభివృద్ధి అన్ని రకాల పోడు వ్యవసానికి పట్టాలు ఇవ్వడం ఆస్పత్రుల్లో మహిళా వైద్యులను నియమించడం సంపూర్ణంగా వైద్య వ్యస్థను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మహిళా పాఠశాలలకు గోడల నిర్మాణం చేపడతానన్నారు. ఐటిడిఎకు అధిక నిధులు వచ్చేలా కృషిచేస్తామన్నారు. టిడిపి, వైసిపి పార్టీలు వారి సొంత పార్టీలు కావని జనసేన జనంలో నుంచి వచ్చిన పార్టీ అన్నారు. ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి, విద్య, వైద్య అభివృద్ధికి అలాగే పాడేరు, అరకు ప్రాంతాల అభివృద్ధికి ఏంచేస్తామో చెబుతామన్నారు. గిరిజన హక్కులను, ఆస్తులను దోచుకున్న నాయకులు గిరిజనులకు క్షమాపణలు చెప్పాలన్నారు. గిరిజనులు జాతి సంపద అని వారిని తీర్చిదిద్దాల్సిన ప్రజా ప్రతినిధులు దోపిడీ చేస్తున్నారన్నారు. జనసేన అధికారంలోకి రాగానే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సభలో మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో లేవన్నారు. బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసామన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం జనసేన అధినేత పవన్ అనుక్షణం ఆలోచిస్తునే ఉంటారన్నారు. ప్రజలకోసం నిలబడే పార్టీ జనసేన అన్నారు. ఈ బహిరంగ సభకు అధ్యక్షత వహించిన మాజీ మంత్రి బాలరాజు గిరిజన ప్రాంత అభివృద్ధికి తన హయాంలో చేసిన పనులను జనసేన పార్టీ సిద్దాంతాలను వివరించారు. జనసేన పార్టీ నాయకులు వంపూరు గంగులయ్య, బూరా దేముళ్లు, పద్మ, మణి, నాగరాజు, కన్నాపాత్రుడు కేశవ, జగన్, ఆనంద్, రాజు, అశోక్ ఏజెన్సీ నలుమూలల నుంచి వేలాది సంఖ్యలో గిరిజనులు పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

జనసేన పార్టీలోకి పాంగి రాజారావు, తుడుము అశోక్...

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాంగి రాజారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుడుము అశోక్ జనసేన పార్టీలోకి చేరారు. వీరికి పవన్‌కల్యాణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.



బుధవారం పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద పవన్ బహిరంగసభకు హాజరైన జనసందోహం

మైక్రోశాట్-ఆర్ నేడే

≫ లోని నాల్గవ దశ పిఎస్-4 కూడా ఒక ఉపగ్రహంలాగా పనిచేసే విధంగా ఈ రాకెట్ ప్రయోగాన్ని చేపట్టడం విశేషం. పిఎస్ఎల్వి ఆర్బిట్ ప్లాట్‌ఫారం అనే ప్రత్యేక కక్ష్యలో ఈ పిఎస్-4 పరిభ్రమించనుంది. 2.5 మీటర్ల పొడవు, 1.34 మీటర్ల వ్యాసంతో ఈ నాల్గవ దశను నిర్మించారు. ఇందులో 1.6 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపుతున్నారు. ఈ దశలోనే తమిళనాడులోని స్టుడెంట్స్ రూపొందించిన కలాంశాట్ అనే నానో ఉపగ్రహాన్ని అమర్చుతున్నారు. నాలుగు కిలోల కన్నా తక్కువ బరువు ఉన్న ఈ కలాం శాట్ రాకెట్‌లోని నాల్గవ దశలోనే ఉండి శాస్త్రవేత్తలు నిర్దేశించిన నూతన కక్ష్యలో పరిభ్రమించనుంది. అంతరిక్ష పితామహునిగా పలు పరిశోధనలను విజయవంతంగా చేపట్టిన ఎపిజె అబ్దుల్‌కలాం పేరుతో నిర్మించిన ఈ బుల్లి ఉపగ్రహం శాస్త్రవేత్తలకు పెద్ద పనిని కల్పించనుంది. రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత ఒక ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన అనంతరం 54వేల సెకన్ల పాటు నాల్గవ దశ అందులోని కలాంశాట్ ఉపగ్రహం సహా పరిభ్రమించి భూమికి 450 కిలోమీటర్ల ఎత్తుకు చేరనుంది. రాకెట్ ప్రయోగంలో 6,151 సెకన్ల తర్వాత 54వేల సెకన్ల వరకు ఈ పిఎస్ఎల్వి ఆర్బిటల్ ప్లాట్‌ఫారం పయనం సాగనుంది. అంటే ప్రయోగం జరిగిన ఒకగంటా 42 నిమిషాల 51 సెకన్ల నుంచి ఏకంగా 15 గంటల పాటు పిఎస్-4 దశ సాగనుంది. ఆ తర్వాత కలాంశాట్‌తో పాటు పిఎస్-4 దశను కనీసం మూడునెలల పాటు అంతరిక్షంలోనే ఉంచి ఒక ప్రయోగాత్మక ఆపరేషన్ నిర్వహించనున్నారు.

రాకెట్ దశలోనే సోలార్ సిస్టం :

పిఎస్ఎల్వి సి-44 నాల్గవ దశలోనే సోలార్ సిస్టం కూడా అమర్చినట్లు తెలుస్తోంది. దీని ద్వారా పవర్ అందుబాటులోకి వచ్చి ఎక్కువకాలం ఈ పిఎస్-4 దశ, అందులోని కలాంశాట్ పనిచేయనున్నాయి. ఇదిలావుంటే రాకెట్ ప్రయోగం జరిగిన 14 నిమిషాలలోపే అంతరిక్షంలోకి చేరుతున్న మైక్రోశాట్-ఆర్ ఉపగ్రహం 750 కిలోల బరువు కాగా, ఎనిమిదేళ్ల పాటు అంతరిక్షం నుంచి తన సేవలు అందించనుంది. ఈ ఉపగ్రహం భారతదేశానికి రక్షణ అవసరాల కోసం ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. దీన్ని ధ్రువీకరించకపోయినప్పటికీ కేవలం ఇమేజింగ్ శాటిలైట్‌గా మాత్రమే శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. జలాంతర్గాములపై నిఘా కోసం ఈ మైక్రోశాట్-ఆర్‌ను ఇస్రో రూపొందించినట్లు కొందరు అంటున్నారు. ఈ నిఘా ఉపగ్రహాన్ని కేవలం రెండునెలల్లో ఇస్రో శాటిలైట్ సెంటర్లో రూపొందించి పిఎస్ఎల్వి సి-44 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు.

పిఎస్ఎల్వి డిఎల్ తరహా తొలి ప్రయోగం :

పిఎస్ఎల్వి సి-44 రాకెట్ ప్రయోగంలోనే కాకుండా నిర్మాణంలోను మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం ఈ రాకెట్‌లో కేవలం రెండు స్ట్రాపాన్ మోటార్లు మాత్రమే అమర్చారు. ఈ తరహా ప్రయోగాన్ని పిఎస్ఎల్వి డిఎల్ ప్రయోగం అంటున్నారు. ఇస్రో చరిత్రలో పిఎస్ఎల్వి డిఎల్ ప్రయోగం జరగడం ఇదే తొలిసారి. 600 కిలోల కన్నా తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అసలు స్ట్రాపాన్లు లేకుండానే తయారు చేసే రాకెట్ల ద్వారా అంతరిక్షంలోకి చేరుస్తున్నారు. సుమారు వెయ్యి కిలోగ్రాముల బరువు ఉన్న ఉపగ్రహాలను ఆరు స్ట్రాపాన్ బూస్టర్లతో నిర్మించిన రాకెట్ల ద్వారా ప్రయోగిస్తున్నారు. ఆరు స్ట్రాపాన్లు అమర్చే విధాన్ని ఎక్స్ఎల్ తరహా ప్రయోగంగాను, నాలుగు స్ట్రాపాన్లు రూపొందించి తయారు చేసే పిఎస్ఎల్విలను క్యూఎల్ తరహాగాను, అసలు స్ట్రాపాన్లు లేకుండా తేలికపాటి ఉపగ్రహాలను ప్రయోగించే రాకెట్లను కోర్‌అలాన్‌గాను పిలుస్తున్నారు. ప్రస్తుతం మొట్టమొదటిసారి రెండు స్ట్రాపాన్లు అమర్చి ప్రయోగిస్తున్న రాకెట్‌ను డిఎల్‌గా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇదిలావుంటే శ్రీహరికోట నుంచి ఈ ఏడాది ఈ ప్రయోగం మొట్టమొదటిది కాగా, మొదటి ప్రయోగ వేదిక నుంచి 35వ రాకెట్ ప్రయోగం జరుపుతున్నారు. పిఎస్ఎల్వి సిరీస్‌లో ఇది 46వ ప్రయోగం. ఉపగ్రహాల ప్రయోగ వాహకనౌకలను శ్రీహరికోట నుంచి ప్రయోగించడం ఇది 70వ సారి కావడం విశేషం.

23 మండలాలు

≫ దన్నారు. అయితే ప్రస్తుతం వాటితో కలిపి తుడా పరిధిలోకి 23 మండలాలను తీసుకుని వాటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మాస్టర్ ప్లాన్‌ను 2035 నుంచి 2040వ సంవత్సరానికి పెంచడం జరిగిందని తెలిపారు. ఒక కోటి 30లక్షల రూపాయలతో రాయలచెరువు రోడ్డులోని రైల్వేగేట్ వద్ద అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. రేణిగుంట- మంగళం రోడ్డును 60 అడుగుల విస్తీర్ణంతో, అదే విధంగా చింతలచేను రోడ్డును అభివృద్ధి చేస్తామని చెప్పారు. స్మార్ట్ సిటీలో 90 శాతం ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపడితే 10 శాతం తుడా నిధులతో అభివృద్ధికి శ్రీకారం చుడతామన్నారు. రూ. 3 కోట్లతో జగజ్జీవన్‌రామ్ పార్కు అభివృద్ధి జరుగుతుందన్నారు. లేఅవుట్స్‌కు సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యం, డ్రైనేజీ, అండర్ డ్రైనేజీ, విద్యుత్, అన్ని సౌకర్యాలుంటేనే తుడా అ ప్రూవల్ ప్లాన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఇప్పటి వరకు లేఅవుట్స్‌కు అప్రూవల్ ఇవ్వడం లేదన్నారు. ప్రతి ఏడాది ముస్లిం, క్రిస్టియన్, హిందువుల పండుగలకు రూ.5లక్షలు నిధులు ఇచ్చేందుకు, పెండింగ్‌లో ఉన్న ఈద్గా ప్రాంతాన్ని అభివృద్ధికి, కాపు, బీసీ, జగజ్జీవన్ రామ్, అంబేద్కర్ భవనాల నిర్మాణానికి బోర్డు సమావేశంలో ఆమోదించడం జరిగిందని తెలిపారు. అలాగే ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల్లోని రోడ్లు, పార్కింగ్ ప్రాంతాలను పూర్తి స్థాయిలో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతు బజార్‌వద్ద ఉన్న 3.68 సెంట్ల భూమి తుడా భూమిని మున్సిపల్ సంస్థకు, తుడా కార్యాలయం సమీపంలో 3.78 సెంట్ల ఇందిరా ప్రియదర్శిని మార్కెట్‌ను స్థలాన్ని తుడా పరిధిలోకి తీసుకుని రానున్నామని చెప్పారు. బోర్డు సమావేశంలో తీసుకున్న పై ప్రతిపాదలను 15రోజుల్లో ప్రభుత్వానికి సంబంధిత నివేదికలు పంపున్నట్లు వారు తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-1-2019 గురువారం సంపుటి : 24 సంచిక : 355 పేజీలు :16 వెల : 6.50

ఇక ప్రియాంక 'రాజకీయం'

ఎఐసిసి ప్రధాన కార్యదర్శిగా నియామకం

యుపి ఈస్ట్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షుడు రాహుల్



న్యూఢిల్లీ, జనవరి 23: గాంధీ కుటుంబంలో నాలుగో నేతగా ప్రియాంక వాద్రా ప్రత్యక్ష రాజకీయాల్లోనికి అడుగు పెడుతు న్నారు. ఆమె భర్త రాబర్ట్ వాద్రాసైతం ఆమెను ప్రోత్సహించి వెన్నుతట్టారు. ఉత్తర ప్రదేశ్ ఈస్ట్ విభాగానికి ఇన్‌ఛార్జిగాను, ఎఐసిసి ప్రధాన కార్యదర్శిగాను నియమించ డంతో నెహ్రూ కుటుంబంలో నాలుగో నేతగా ప్రియాంక ఇపుడు జాతీయ రాజకీయాల్లో కీలక పాత్రపోషిస్తున్నారు. పోలికల్లో రూపురేఖల్లో దివంగత ప్రధాని ఇందిరాగాంధీకి, ప్రియాంకకు దగ్గరిపోలికలు న్నాయి. అయితే రాజకీయాల్లో వీరు మాత్రం ఆకుటుంబంలో ఆలశ్యంగా నాయకత్వ పాత్రల్లోనికి వచ్చారని చెప్పాలి. ఆమె తల్లి తండ్రి తరహాలో కాకుండా ప్రియాంక మొట్టమొదటిసారిగా ఏకంగా జాతీయ రాజకీయాల్లోకి వస్తున్నారు. ఒక ప్రత్యేక రాజకీయ ప్రయోజనంకోసం కాంగ్రెస్ పార్టీ ఆమెను గద్దెపైకి తెస్తోంది. 2012లోనే ఒకపర్యాయంప్రియాంక కాంగ్రెస్ పార్టీలో క్రియా శీలక పాత్ర తీసుకుంటానని, అయితే రాహుల్ తనను ప్రచారానికి రావాలని కోరితే తాను ప్రచారంచేస్తాననికూడా ఆమెచెప్పారు. ఆనాడు ఇందిరాగాంధీ అకాల మరణంతో రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి వచ్చారు. ఆమె హత్యతోనే సిక్కులపై హత్యాకాండ చెల రేగింది. రాజీవ్‌గాంధీ ఆసమయంలో పోషించిన పాత్రను కొందరు ప్రశంసిస్తే అనేకమంది విమర్శించారు. 1991లో రాజీవ్‌గాంధీ హత్యతో సోనియా గాంధీని

≫2

ఒక్క కుటుంబమే కాంగ్రెస్‌కు ఒక పార్టీ: ప్రధాని మోడీ విమర్శ

రామాయపట్నం పోర్టు అభివృద్ధికి రూ.3,500 కోట్లు

ముందుకొచ్చిన జెఎస్‌డబ్ల్యు

దావోస్‌లో మంత్రి లోకేష్ సమక్షంలో ఒప్పందం

ప్రపంచ ఆర్థిక వేదికపై ఎపి అభివృద్ధిని వివరించిన మంత్రి



దావోస్‌లో మంత్రి లోకేష్ సమక్షంలో ఎంఒయు కుదుర్చుకున్న దృశ్యం

అమరావతి, జనవరి 23, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక కేంద్రంగా సన్‌రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌కు మరో ముఖ్య సంస్థ వస్తోంది. ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో బుధవారం జెఎస్‌డబ్ల్యు, ఏపిఇడిబి మధ్య ఈ మేరకు ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మేరకు రామాయపట ్నం పోర్టులో రెండు జెట్టీల అభివృద్ధికి రు.1000 కోట్లు, రామయపట ్నం పోర్టు నుండి స్లర్రిపైప్‌లైన్ ఏర్పాటుకు రు.2500 కోట్లు పెట్టుబడిని జెఎస్‌డబ్ల్యు పెట్టనుంది. జెఎస్‌డబ్ల్యు కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా 215 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. పరోక్షంగా వేలాదిమంది ఉపాధి పొందనున్నారు. కాలక్రమంలో పోర్టు సమీపంలో స్టీల్‌ఫ్యాక్టరీ, ఏపిలోఒనే ఎలక్ట్రిక్ కార్ల ఫ్యాక్టరీ, అపెరెల్‌పార్కు ఏర్పాటుచేసేందుకు సంస్థ సుముఖత వ్యక్తం చేసింది. ఒప్పందానికి ముందు జెఎస్‌డబ్ల్యు ఛైర్మన్ సాజన్ జిందాల్‌తో మంత్రినారా లోకేష్, అధికారుల బృందం భేటీ అయ్యింది. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. ప్రపంచవ్యాప్తంగా స్టీల్, ఎనర్జీ, ఇన్‌ఫ్రా, సిమెంట్ వ్యాపారాలు నిర్వహిస్తున్న జెఎస్‌డబ్ల్యు సంస్థ కార్యకలాపాల విస్తరణకు ఆంధ్రప్రదేశ్‌ఎంతో అనుకూలమైందని లోకేష్ వారికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం త్వరితగతిన ఇస్తున్న అనుమతులు, కల్పిస్తున్న మౌలిక వసతులు, ఇస్తున్న రాయితీలు పరిశీలించామని, చాలా అనుకూలంగా వున్నాయని జెఎస్‌డబ్ల్యు ఛైర్మన్ సాజన్ జిందాల్ ప్రభుత్వాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్లో జరిగిన మేకింగ్ డిజిటల్

≫2



పార్టీలకు 50శాతం 'గుప్త'నిధులే

అదృశ్య శక్తులనుంచే ఎక్కువ వాటా

న్యూఢిల్లీ, జనవరి 23: రాజకీయ పార్టీలకు వస్తున్న విరాళాలు లేదా నిధులు ఏవైనా 50శాతం నిధులు అదృశ్య హస్తాలనుంచే అందుతున్నట్లు తేలింది. అసోసియేషన్ ఫర్‌డెమొక్రటిక్ రిఫామ్స్(ఎడిఆర్) నిర్వహించినసర్వేలో మొత్తం బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, బిఎస్‌పి, టిఎంసి, ఎన్‌సిపిలకు 2017-18లో విరాళాలు లేదా నిధులుగా రూ.1293.05 కోట్లవరకూ వచ్చాయని అంచనా. అలాగే ఈ మొత్తంలో ఈ రాజకీయ పార్టీలకు అదృశ్య హస్తాలుగా చెపుతున్న వ్యక్తులు ఇచ్చిన నిధులు 689.44 కోట్లుగా ఉంది. అంటేమొత్తం నిధుల్లో 53శాతం గుప్తనిధులుగానే వచ్చినట్లు తెలుస్తోంది. ఈమొత్తంలో కూడా ఎన్నికల బాండ్లరూపంలో 31శాతం అంటే 215 కోట్లు వచ్చింది. బిజెపి ఒక్కటేతమకు రూ.553.38 కోట్ల

≫2



పవన్ X టిజివి

జనసేనతో పొత్తుకు అవకాశం

అధిష్ఠానానిదే తుది నిర్ణయం: టిజి

ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం

టిజిగారు! చిల్లర మాటలొద్దు: పవన్



25 సంవత్సరాల భవిష్యత్ ప్రజలకు ఇవ్వడానికే రాజకీయాల్లోకి వచ్చా: జనసేన అధినేత

పాడేరు (విశాఖపట్నం), జనవరి 23, ప్రభాతవార్త: గిరిజనులు జాతి సంపదలో ఒక భాగమని వారి హక్కులు కాలరాస్తే అల్లూరి స్ఫూర్తితో వారి హక్కులను రక్షించడంకోసం జనసేన పార్టీ అండగా ఉంటూ పోరాటం చేస్తుందని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అధ్యక్షతన జనసేన పార్టీ బహిరంగ సభ నిర్వరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పవన్‌కల్యాణ్ వేలాది మంది గిరిజనుల నుద్దేశించి మాట్లాడారు. బాక్సైట్ ఖనిజ సంపదను దోచుకోడానికి నాయకులకు వేలకోట్లు కనిపిస్తున్నాయే తప్పా దానితో ముడి పడిఉన్న లక్షలాది గిరిజనుల భవిష్యత్ కనిపించడంలేదన్నారు. బాక్సైట్ తవ్వకాలకు జనసేన పార్టీ వ్యతిరేకమని పవన్ స్పష్టం చేసారు. గిరిజనులకు భరోసా ఇవ్వడానికి వచ్చానని వారికి అండగా

≫2

పవన్‌తో భేదాభిప్రాయాలు లేవు: టిజి

అమరావతి,జనవరి23,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో తామెప్పుడూ విభేదించలేదని ఆ పార్టీతో వచ్చే ఎన్నికల్లో పొత్తు ఉండేఅవకాశాలుంటాయని టిడిపి నాయకులు,రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్ బుధవారం ఉండవల్లి ప్రజావేదికలో మీడియాతో పేర్కొన్నారు.తమ పార్టీతో పవన్‌కు ఎటువంటి బేధాభిప్రాయాల్లేవని ఆయన అధికారం కోసం ముఖ్యమంత్రి పదవికోసం ఏనాడు తొందరపాటుకు గురికాలేదని ఆమాట పాఠకులందరికీ తెలిసిందేనని అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న పవన్‌కల్యాణ్ తమతో కలిసొస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఉత్తరప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రులు మాయావతి, అఖిలేష్ యాదవ్‌లు ఎంతోకాలంనుంచి వ్యతిరేకులైనా ఎన్నికల్లో పొత్తుపెట్టుకున్నారని పవన్ కల్యాణ్‌తో మరో నెలరోజుల్లో పొత్తుపై చర్చించే అవకాశాలున్నాయని ఆయన స్పష్టంచేశారు.పవన్ కల్యాణ్ మంచి నాయకత్వాన్ని కోరుతున్నారని ఆ నాయకత్వం టిడిపిలో ఉందని బిజేపిని ఓడగొట్టడమే అందరి అభిమతమని ఆయన పేర్కొన్నారు.

ఆర్టీసీలో సమ్మె సైరన్

చర్చలు విఫలం

వచ్చే 6 నుండి సమ్మెబాట!

విజయవాడ సిటి, జనవరి 23, ప్రభాతవార్త: ఎపిఎస్ ఆర్‌టిసిలో సమ్మె సైరన్ మోగనుంది. ఆర్‌టిసి ఎండి సురేంద్రబాబు, కార్మిక సంఘాల నేతల మధ్య జరిగిన చర్చలు విఫలమవ్వడంతో సమ్మె చేయాలని జెఎసి నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా సమ్మెబాటపట్టనున్నారు. 50శాతం ఫిట్‌మెంట్ డిమాండ్ చేయగా 20శాతానికి మించి ఇవ్వలేమని ఎండి స్పష్టం చేశారని దానికి తాము అంగీకరించమని కార్మిక నేతలు జెఎసి కన్వీనర్ పలిశెట్టి దామోదం రావు, కో కన్వీనర్లు సిహెచ్ సుందరరావు, వి వరహాల నాయుడులు బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 2018 డిసెంబర్ 31న గుర్తింపు సంఘంగా తాము ఇచ్చిన ససమ్మె నోటీస్‌పై ఇతవరకు జరిగిన చర్చల్లో ప్రధానంగా పెండింగ్‌లో వున్న కారుణ్యనియామకాలు, కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్ సమస్యలు పరిష్కరించ బడ్డాయన్నారు.



బుధవారం విజయనగరంలో జరిగిన ఉత్తరాంధ్ర బిసి సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి సుజయ్

బిసిలంతా ఒక్కటవ్వాలి

టిడిపితోనే వారికి అభ్యున్నతి

ఉత్తరాంధ్ర బిసి సదస్సులో మంత్రి సుజయ్

విజయనగరం, జనవరి 23, ప్రభాతవార్త జిల్లా ప్రతినిధి: బి.సిల అభ్యున్నతికి తెలుగుదేశంపార్టీ ఎంతో చేసిందని దానిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని రాష్ట్ర భూగర్భ గనులశాఖ మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆనంద గజపతి ఆడిటోరియంలో ఉత్తరాంధ్ర బి.సి సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సుజయ్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి బి.సి సామాజిక వర్గానికి ఎంతో అభినావభావ సంబంధం ఉందన్నారు. తెలుగువారికి సరైన గుర్తింపు స్వర్గీయ నందమూరి తారకరామారావు తోనే లభించిందన్నారు. అదే స్ఫూర్తితో బి.సిల అభివృద్ధికి పార్టీ ఆలోచన చేస్తుందన్నారు. బి.సిల ఓటు బ్యాంకు మనది కాదని ప్రతిపక్షాలు ఎప్పుడో బి.సిల కోసం ఆలోచించడం మానేశాయని గుర్తుచేశాయి. ప్రతిపక్షాలను బి.సిలంతా ఏకమై నిలదీయాలన్నారు. బి.సిలకు పని చేస్తున్న పార్టీ తెలుగుదేశంపార్టీ అని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం బి.సిల కోసం 11 వేలకోట్ల రూపాయలు ప్రత్యేకంగా కేటాయించిందని ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. బి.సి విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలుఏర్పాటు, ఉన్నతవిద్యకోసం ప్రోత్సాహం ఎవరూ మరువలేనిదన్నారు. రాష్ట్రంలో ఆరు కీలకశాఖల్లో బి.సిలను నియమించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ఉన్నత పదవుల్లో బి.సి నాయకులు ఉన్నారని మంత్రి గుర్తు చేశారు. బి.సిలను అన్ని విధాల

≫2



తుడా పరిధిలోకి 23 మండలాలు

16లక్షల జనాభా, 634 గ్రామాలు, నాలుగు పురపాలక సంస్థలకు మహర్దశ

మాస్టర్ ప్లాన్ 2035 నుంచి 2040వ సంవత్సరానికి పెంపు

తిరుపతి (ఎస్వీవర్శిటీ), జనవరి 23 ప్రభాతవార్త: తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) పరిధిలోకి 23 మండలాలను కలిపినట్లు తిరుపతి తుడా ఛైర్మన్ నరసింహా యాదవ్, సెక్రటరీ మాధవీలత తెలిపారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆధ్వర్యంలో బుధవారం తుడా బోర్డు సమావేశం జరిగింది. బోర్టు మీటింగ్ అనంతరం తుడా ఛైర్మన్ నరసింహయాదవ్, సెక్రటరీ మాధవీలత విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుడా రోజు రోజుకు అభివృద్ధి చెందుతోందన్నారు. దీనిలో భాగంగా బుధవారం జరిగిన బోర్టు మీటింగ్‌లో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. గత బోర్డు మీటింగ్‌లో తుడాపరిధిలోకి తొమ్మిది మండలాలను తీసుకోవడం జరిగిం

≫2

అంతరిక్షంలోకి మైక్రోశాట్-ఆర్ నేడే

అర్థరాత్రి ప్రయోగం

రెండు నెలల్లోనే శాట్ నిర్మాణం పూర్తి



ప్రయోగానికి సిద్ధంగా ఉన్న పిఎస్ఎల్‌వి సి-44

శ్రీహరికోట (తడ), జనవరి 23 ప్రభాతవార్త: శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం గురువారం రాత్రి విలువైన సేవల కోసం మైక్రోశాట్-ఆర్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు ఈ ప్రయోగం అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రయోగంగా దీన్ని పేర్కొంటున్నారు. పిఎస్ఎల్‌వి సి-44 రాకెట్ ద్వారా 750 కిలోల బరువు ఉన్న మైక్రోశాట్-ఆర్, నాలుగు కిలోల బరువు ఉన్న కలాంశాట్ మినీ ఉపగ్రహాలను ఈ రాకెట్ అందరిక్షంలోకి మోసుకెళ్లనుంది. బుధవారం రాత్రి 7.38 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. గురు వారం రాత్రి 11.38 గంటలకు రాకెట్‌ను ప్రయో గిస్తున్నారు. ప్రయోగం జరిగిన 13 నిమిషాల 55 సెకన్లలోనే భూమికి 274 కిలోమీటర్ల సూర్యానువర్తన ధ్రువకక్ష్యలో మైక్రోశాట్-ఆర్ ఉపగ్రహాన్ని విడిచిపెట్టేలా శాస్త్రవేత్తలు ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే మైక్రోశాట్-ఆర్ ఉపగ్రహం నిర్ణీత కక్ష్యలో చేరిన తర్వాత సుదీర్ఘ సమయం అనంతరం కలాంశాట్ ఉపగ్రహం కక్ష్యకు చేరనుంది. ఈప్రయోగం వినూత్నంగా చేపడుతున్నారు. పిఎస్ఎల్‌వి సి-44

≫2

చరిత్ర సృష్టించనున్న నానో ఉపగ్రహం కలాం శాట్



కలాం పేరుతో రూపొందించిన బుల్లి శాటిలైట్

తమిళనాడు పల్లపర్తి విద్యార్థి ఘనత ఇది

శ్రీహరికోట(తడ) జనవరి 23 ప్రభాత వార్త: అంతరిక్ష పరిశోధనా చరిత్రలో కలాంశాట్ ఉపగ్రహం నిలిచిపోతుంది. గురువారం రాత్రి శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి పిఎస్ఎల్‌వి సి-44 రాకెట్ ద్వారా కలాంశాట్‌ను ప్రయోగిస్తున్నారు. భారతీయ శాస్త్రవేత్తలు రూపొందించిన మరో మైక్రోశాట్-ఆర్ ఉపగ్రహంతో పాటు ఈ కలాంశాట్‌ను కూడా ప్రయోగిస్తున్నారు. కేవలం 1.2కిలోల బరువున్న 10సెంటీమీటర్ల చతురస్రాకార ఈ బుల్లి ఉపగ్రహం తమిళనాడు విద్యార్థుల పరిశోధన

≫2

వార్త, విజయవాడ, గురువారం 24 జనవరి 2019

వార్త

చీకట్లోనే నక్షత్రాలు కనబడతాయి.
అలాగే కష్టాల్లోనే సత్యాలు
గోచరమవుతాయి.

-శంకరా చార్యులు

ప్రజాస్వామ్య 'పంచాయతీ'యేనా?

అ పంచాయతీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పంపిణీ చేస్తున్న డబ్బు ఏరులై పారుతున్న మద్యం, కొందరు అభ్యర్థులు పెడుతున్న ఖర్చు ప్రజాస్వామ్యవాదులకే విస్మయం కలిగిస్తున్నది. ఇది ప్రజాస్వామ్యమా? పైసల స్వామ్యమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నా మరొక పక్క జంకు,భయం లేకుండా నిరాటంకంగా ఈ కార్యక్రమం జరిగిపోతున్నది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్ని హెచ్చరికలు చేసినా, మరొకపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్దఎత్తున మద్యం, డబ్బును స్వాధీనం చేసుకొని కేసులు పెడుతున్నా ఇవేమీ ఆగడం లేదు. ఒక వ్యూహం ప్రకారమే ఈ మద్యం సీసాలను తరలింపు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇలా, అలా అనికాదు. ఎక్కడ, ఏ రూపంలో, ఏ దారిలో మద్యాన్ని తరలించి ఓటర్లకు చేర్చేందుకు సకల విద్యలు ప్రయత్నిస్తున్నారు. మొన్న ఏకంగా ఒక అంబులెన్స్‌లోనే భారీఎత్తున మద్యం తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడటం చూస్తే ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. కొన్ని అంబులెన్స్‌ల్లో రోగుల్లాగా కొందరిని పండబెట్టి ఆక్సిజన్ సిలిండర్‌ను కూడా ఏర్పాటు చేసింది. కింద పెద్దఎత్తున డబ్బు మూటలు పెట్టి తరలించే కార్యక్రమం జరుగుతున్నట్లు సమాచారం. ఆర్టీసీ బస్సుల్లో, ఆటో, రిక్షాల్లో, కూరగాయల తరలింపు వ్యాన్‌లల్లో ఒక్కటేమిటి ఎలా వీలైతే అలా తరలిస్తున్నారు. మొన్న విడత పోలింగ్ రోజు అయితే తెల్లవారే సరికి ఇళ్లల్లోకి మద్యం, మాంసం సరఫరా అయింది. ఇలా రకరకాలుగా డబ్బును తమతమ వార్డుల్లోకి, గ్రామాల్లోకి పంపిణీ చేసేందుకు రెండో విడతకు సంబంధించి మార్గాల అన్వేషణలో ఉన్నట్లు చెప్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సర్పంచ్ పదవులకు, చివరకు ఉపసర్పంచ్ పదవులకు కూడా ఈసారి పోటీ తీవ్రంగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో దాదాపు కోటి వరకు ఖర్చుపెట్టిన అభ్యర్థులున్నారని చెప్తున్నారు. కొందరు ఇందుకోసం స్థిరాస్తులను కూడా అమ్ముకుంటున్నారు. మరికొన్ని గ్రామాల్లో మద్యంతో పాటు గృహవినియోగ సామాగ్రి కూడా సరఫరా చేస్తున్నారు. ముఖ్యంగా పట్టణాలకు, నగరాలకు సమీపంలో ఉన్న గ్రామపంచాయతీల్లో పోటీ చాలా తీవ్రంగా ఉంది. అదేస్థాయిలో లక్షలాది రూపాయలు గుమ్మరిస్తున్నారు. వెంచర్లకు అనుమతులు ఇవ్వాల్సిన అధికారం గ్రామ సర్పంచ్‌లకు ఉండటం వల్లనే కొందరు రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కూడా రంగంలోకి దిగి తమ తమ అభ్యర్థులను గెలుపించుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ముందుగా పెట్టుబడిపెట్టి తమ అభ్యర్థులను గెలిపించుకుంటే ఆ తర్వాత అంతకు రెట్టింపుస్థాయిలో తమ రియల్‌ఎస్టేట్ వ్యాపారం ద్వారా దోచుకోవొచ్చనే ఆలోచన లేకపోలేదు. అందుకే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ పదవులకే ఇంత భారీ ఎత్తున ఖర్చుపెడుతున్నా రంటే ప్రజాస్వామ్యప్రియులు ఆశ్చర్యపోతున్నారు. మొత్తం మీద అడ్డదారులే రాజమార్గాలు అవుతున్నాయని ఈ ఎన్నికలు మరొకసారి రుజువుచేస్తున్నాయి. ఏమి చేసి అయినా, ఎలాగైనా పదవులు దక్కించుకోవాలనే ఆరాటంలో చేయకూడని, చేయరాని పనులకు తెగబడుతున్నారు. ఇందులో లక్ష్మీపుత్రులు, అంగబలం ఉన్నవారే పోటీల్లో నిలబడగలుగుతున్నారు. రాజకీయమే జీవన సరళిగా జీవనం సాగించి ప్రజాసేవతో కాలం గడిపేవారి సంఖ్య కనుమరుగైపోతున్నది. పంచాయతీ ఎన్నికల నుండే ఈ పరిస్థితి దాపురిస్తే ప్రజాసేవకే అర్థం మారిపోతుంది. ప్రజాస్వామ్యానికే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఇంకెంతో దూరం లేవని చెప్పొచ్చు.ఇందులో ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది ఎన్నికల సంఘాన్నే. ప్రజాస్వామ్యమనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ఆ ఎన్నికలే అస్తవ్యస్తమై డబ్బు, మద్యం ప్రలోభాలతో మునిగిపోతుంటే ఇక ప్రజాస్వామ్యం ఎలా వర్థిల్లుతుంది? అనే ప్రశ్న ఉదయించకతప్పదు. వాస్తవంగా ఎన్నికల్లో ఎలా ప్రచారం చేయాలి? ఎంత ఖర్చుపెట్టాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. ఇంత పకడ్బందీగా నియమావళి ఉన్నా అమలుకు వచ్చేసరికి అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. పంచాయతీ ఎన్నికలే కాదు సాధారణ శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో కానీ ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా, ఓటర్లను ప్రలోభాలు పెట్టకుండా స్పష్టమైన నిబంధనను రాజ్యాంగంలోనే రూపొందించారు. అందుకే భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తితో, హోదాతో కేంద్రంలో కేంద్ర ఎన్నికల కమిషన్, రాష్ట్రాలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లు ఏర్పాటు చేశారు. కేంద్రానికి సంబంధించి 1952 నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఎన్నికల కమిషన్ నిర్వహణలో, పర్యవేక్షణలో జరుగుతున్నాయి. రాష్ట్రాలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కేంద్రంలో శేషన్ ఎన్నికల కమిషన్‌గా ఉన్నప్పుడు మాత్రమే ఎన్నికల కమిషన్‌కు గతంలో ఎన్నడూ లేని ప్రాముఖ్యత లభించింది. అదే అధికారులు, అదే చట్టాలతో ఆయన కొమ్ములు తిరిగిన నాయకులను కూడా గడగడలాడించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏమాత్రం వ్యవహరించినా ఆనాడు ఇదే అధికారులు చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనుకంజ వేయలేదు. ఇప్పటికైనా కనీసం రెండో,మూడో విడతల్లో ఎన్నికల నాటికైనా మరింత పటిష్టమైన బందోబస్తు, నిర్దిష్టమైన కార్యాచరణతో ఈ ఎన్నికల్లో జరుగుతున్న అక్రమార్కులకు అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రధాన మంత్రి బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం కేవలం ప్రకటన ఆడంబరమే తప్ప మరొకటి కాదు.



రాహుల్‌గాంధీ
కాంగ్రెస్ అధ్యక్షుడు

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు రుణమాఫీ వంటి ప్రజాకర్షక చర్యలు శాశ్వత పరిష్కారం చూపలేవు.



గీతాగోపీనాథ్
ఐఎంఎఫ్ ప్రధాన ఆర్థికవేత్త

ప్రజావాక్కు

అభివృద్ధికి ఆమడదూరంలో కుగ్రామాలు

ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నా, పంచవర్షప్రణాళికలలో భారీగా నిధుల కేటాయింపులు జరుగుతున్నా అనేక కుగ్రామాలు నేటికీ అభివృద్ధికి ఆమడదూరంలో ఆగిపోవడం శోచనీయం. కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామికాభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వాలు చూపిస్తున్న శ్రద్ధలో ఒక శాతమైనా గ్రామీణాభివృద్ధి పట్ల కనబరచకపోవడమే ముఖ్యకారణమని పలు సామాజికవేత్తలుచేస్తున్న విమర్శలు ఈ సందర్భంగా గమనించదగినది. ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం కొరవడుతోంది. భారీ అవినీతితో పాటు ప్రభుత్వ పరంగా నియంత్రణా, ప్రత్యక్షపర్యవేక్షణ లేకపోవడం కూడా మరొక కారణం. విద్యుత్ సరఫరా, సురక్షిత తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య,వైద్యం వంటివి ఇప్పటికీ 39 శాతం గ్రామాలకు అందుబాటులో లేవు. కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన సన్సద్ ఆదర్శ గ్రామయోజన కార్యక్రమం ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదన్న పలునివేదికల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి.

- సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఫీజులు తగ్గించాలి

ఇంగ్లీషు మీడియం స్కూళ్లు స్థాపించడం చాలామంచి విషయం. పారిశ్రామికవేత్తలు ఇంగ్లీషు మీడియం స్కూళ్ల స్థాపనకు ముందుకు రావాలి. వారికి యాభైశాతం పన్ను రాయితీ ఇవ్వాలి. ఫీజు నెలకు ఐదువందలు మించరాదు. అయితే ఓట్ల రాజకీయాల కోసం 'ఉచితం' అనేది ఉండకూడదు. ఉచితంగా ఇస్తే మనిషి దానికే అలవాటుపడి కష్టపడటం మానేస్తాడు. ఇంగ్లీషు మీడియం స్కూళ్లు నడిపే కార్పొరేట్ యాజమాన్యాలు తమ ఫీజులను తగ్గించి సామాన్యల ప్రజల భారాన్ని తగ్గించాలి. లేదా కార్పొరేట్ బడులను పూర్తిగా మూసివేయాలి.

-ఇ.ఈశ్వరి, విశాఖపట్నం

కొత్త బస్టాండ్‌లు నిర్మించాలి

తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వివిధ జిల్లాల్లో కొన్ని బస్టాండ్‌లు శిథిలావస్థకు చేరుకుంఉటన్నాయి. వాటిస్థానంలో నూతన బస్టాండ్‌లు నిర్మించాలి. కొత్త డిపోలు ఏర్పాటు చేయాలి. కాలం చెల్లిన బస్టాండ్‌ల వలన ప్రయాణీకులకు ఇబ్బంది. అందువలన రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని గమనించి కాలంచెల్లిన బస్టాండ్‌లను తొలగించి నూతనంగా బస్టాండ్‌లు నిర్మించాలి. ప్రయాణీకుల ఇబ్బందులు తొలగించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, మునగాల

498-ఎ సెక్షన్‌ను తొలగించండి

వరకట్నకేసు అడ్డుపెట్టుకొని విచ్చలవిడిగా అమ్మాయిలు, అబ్బాయిలు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఏదో ఒక కారణంతో పోలీసు స్టేషన్లకు వెళ్లుతున్నారు. 498-ఎ కేసు పెట్టిస్తున్నారు.దీనివలన అబ్బాయిల కుటుంబసభ్యులు అందరూ నేరస్తులుగా ఎఫ్ఐఆర్‌లో రాస్తున్నారు. తిరిగి సెటిల్‌మెంట్‌కు డిమాండ్ చేస్తున్నారు. అమ్మాయిలకు, అబ్బాయిలకు పెళ్లిళ్లు చేసేముందు ఇద్దరికి ఇష్టమైతేనే పెళ్లిచేయండి. లేదంటే మానేయండి. బలవంతంగా పెళ్లి చేసి వారి జీవితాలతో ఆటలాడుకోవద్దు. కుటుంబ సభ్యులను ఇరకాటంలో పెట్టవద్దు. వృద్ధులైన తల్లిదండ్రులను తీరని బాధకు గురిచేయవద్దు.

-కె.పాండురంగచారి, హైదరాబాద్

ఓటర్ల బాధ్యత

ఓటర్లు ప్రలోభాలకు లొంగిపోయి తమ బాధ్యతను విస్మరిస్తే అసమర్థ, నిరంకుశ,అవినీతి ప్రభుత్వాలు ఏర్పడుతాయి. రానున్న లోక్‌సభతోపాటు మరికొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయిదు రాష్ట్రాల్లో ఓటర్ల నాడిపై లోక్‌సభ ఎన్నికల ఫలితాలను అంచనావేసే అవకాశం ఉంది. ఒకప్పుడు యథారాజా తథాప్రజా అనేవారు.ఇప్పుడు ఆపరిస్థితి మారింది. ప్రజాస్వామ్యంలో ప్రజలు కోరుకునే ప్రభుత్వాలు ఏర్పడాల్సి ఉంది. అన్ని విషయాలను లోతుగా ఆలోచించి ప్రజలు ఓటు హక్కును సద్వినియోగంచేసుకొంటేనే సమర్థులైన నేతలు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవుతారు. ఓటు ఆలోచించాలి వేయాలి.

-కె.రామకృష్ణ, హైదరాబాద్

యువత నాగలిపట్టాలి

నేటి యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కావాలి. మంచి జీవితం, విలాసవంతమైన జీవితం కావాలని కోరుకుంటారు. అయితే అది అందరికీ సాధ్యంకాదు. కనుక ప్రభుత్వ ఉద్యోగాలకై ఎదురుచూడక వ్యవసాయంపై దృష్టి పెట్టాలి. యువతకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు రెండు లక్షల వరకూ ఇవ్వాలి. బంజరు భూములు బాగు చేసి పంటలు పండించాలి. యువత నాగలిపట్టి పొలానికి వెళ్లితే తప్ప ప్రతి విద్యాధికుడు ఉద్యోగం కోసం ఎదురుచూడటం మానేస్తారు. వారు చదివిన చదువులు కేవలం పరిశ్రమలకే పరిమితం చేయకుండా వ్యవసాయం రంగం అభివృద్ధి చెందడానికి ఉపయోగిస్తే వ్యవసాయరంగం తోపాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. ఉద్యోగం కోసం ఎదురు చూసి వయసు తరిగిపోతుందే తప్ప ప్రయోజనం లేదు.కనుక యువత నాగలి పట్టాలి.

-కమలాకర్‌రావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

బాలికలకు ఏదీ భద్రత?

సమాజంలో బాలికల స్థితిగతుల్ని మెరుగుపర్చడానికి స్త్రీ వివక్షని తొలగించడానికి, వారి ఆరోగ్యం, విద్య, హక్కులు, సామాజికంగా ఎదుగుదల వంటి అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించడానికి, బాలికల అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించడానికి 2008 సంవత్సరం నుంచి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. సమాజంలో స్త్రీ, పురుషులిరువురూ సమానమని ఎలుగెత్తి చాటడానికి, బాలికల హక్కుల గురించి వివరించడానికి, బాలికల విద్య, ఆరోగ్యం, పోషకాహారం మొదలైన అంశాలపై అవగాహన కల్పించడానికి, గర్భస్థ ఆడ శిశువుల అంతాన్ని అడ్డుకోడానికి, స్త్రీ పట్ల సంఘంలో నెలకొన్న అపోహల్ని తొలగించడానికి, మహిళాభ్యుదయానికి సంబంధించిన సంక్షేమ చర్యలు, చట్టాల గురించి తెలియచెప్పడానికి జాతీయ బాలిక దినోత్సవం ఎంతగానో ఉపకరిస్తుంది.



ఆచార్య గిడ్డి వెంకటరమణ

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరాలు గడిచి పోయాయి. భారీగా సంబరాలు జరుపుకుంటున్నాం. వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని చూసి మురిసిపోతున్నాం. అంతరిక్ష పరిశోధనలో సైతం పురోగతిని సాధించామని పొంగిపోతున్నాం. నిజమే. ఆకలి, అజ్ఞానం, అంధవిశ్వాసాలు, సామాజిక దురాచారాలు- వీటి గురించి ఆలోచిస్తే మన ప్రగతి వెక్కిరిస్తుంది. ప్రధానంగా స్త్రీ వివక్ష విషయంలో మనం తల ఎత్తుకొనే పరిస్థితి పోయి తలదించుకొనే పరిస్థితిలో ఉన్నాం. సమాజంలో వివిధ దశలలో స్త్రీ మీద వున్న ఆంక్షలు, నిర్బంధాలు, దాడుల్ని చూస్తే "ఆడపిల్లగా పుట్టడంకంటే అడవిలో మానై పుట్టడమే మంచిదనే సామెత గుర్తుకొస్తుంది. సమాజం స్త్రీని బలహీనురాలుగా ఉండటానికి, బలిపశువుగా మారడానికి, పితృస్వామ్య వ్యవస్థే పరోక్షంగా కారణమవుతుంది. స్త్రీ శిశువుని 'మైనస్'గా భావించడానికి, మహిళని అబలగా ముద్రవెయ్యడానికి, స్త్రీ అణిచివేతకి, స్త్రీ అభివృద్ధి చెందకపోవడానికి పురుషాధిక్యత సమాజమే కారణమంటే అతిశయోక్తి కాదు. పుత్రుడు పుట్టాడంటే సంబరపడటం, భారీగా ఖర్చు పెట్టి వేడుకగా జరపడం స్త్రీ వివక్షే మొదటి మెట్టు. పుత్రుడంటే పున్నామ నరకాన్ని దాటిస్తాడనే విశ్వాసం. సుతులు లేనివారికి గతులు లేవు.. అనే భావనకు ఊపిరి పోసింది. ఆడపిల్ల అనగానే చులకనగా చూడటం, స్త్రీ శిశువు పట్ల కనికరం చూపకపోవడం, పెంపకంలో తేడా చూపించడం, బాలికల ఎదుగుదలకి పెద్ద అవరోధంగా నిలుస్తుంది. తరతరాల బూజుభావాలకి, మూఢనమ్మకాలకి బాలికలు బలికావడం శోచనీయం. సమాజంలో బాలికల స్థితిగతుల్ని మెరుగుపర్చడానికి స్త్రీ వివక్షని తొలగించడానికి, వారి ఆరోగ్యం, విద్య, హక్కులు, సామాజికంగా ఎదుగుదల వంటి అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించడానికి, బాలికల అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించడానికి 2008 సంవత్సరం నుంచి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. సమాజంలో స్త్రీ, పురుషులిరువురూ సమానమని ఎలుగెత్తి చాటడానికి, బాలికల హక్కుల గురించి వివరించడానికి, బాలికల విద్య, ఆరోగ్యం, పోషకాహారం మొదలైన అంశాలపై అవగాహన కల్పించడానికి, గర్భస్థ ఆడ శిశువుల అంతాన్ని అడ్డుకోడానికి, స్త్రీ పట్ల సంఘంలో నెలకొన్న అపోహల్ని తొలగించడానికి, మహిళాభ్యుదయానికి సంబంధించిన సంక్షేమ చర్యలు, చట్టాల గురించి తెలియచెప్పడానికి జాతీయ బాలిక దినోత్సవం ఎంతగానో ఉపకరిస్తుంది. విశ్వవ్యాప్తంగా స్త్రీ జనాభాలో పెరుగుదల కనిపిస్తుంటే దక్షిణాసియా దేశాలలో ప్రత్యేకించి భారతదేశంలో స్త్రీ, పురుష నిష్పత్తి సరిగాలేదు. దేశ వ్యాప్తంగా బాల బాలికల నిష్పత్తిలో తేడా కనిపిస్తుంది. 1901లో దేశ జనాభాలో పురుషుల, స్త్రీల నిష్పత్తి 1000:972, స్త్రీ జనాభా 2001 నాటికి 933కి పడిపోయింది. 1991లో స్త్రీల నిష్పత్తి 972 వుంటే అది 2001 నాటికి 978కి పెరిగింది. ఇది కేవలం స్వల్పంగా పెరుగుదలే. అయితే ఆరేళ్లలోపు ఆడపిల్లల సంఖ్య 1991లో 945 వుంటే 2001 నాటికి అది 964కి తగ్గింది. ప్రతి 1000 మంది పురుషులకు 940 మంది స్త్రీలు వున్నారు. ఆరు సంవత్సరాల లోపు ఆడపిల్లలైతే ప్రతి 1000 మంది మగపిల్లలకు 914 మంది మాత్రమే ఉన్నారు. దీనినిబట్టి చూస్తే సమాజంలో స్త్రీ పురుషులిరువురూ సమానమన్న భావన అటకెక్కింది. ఆడపిల్ల పుట్టిందంటే భయపడే పరిస్థితి వచ్చింది. ఫలితంగా స్త్రీ శిశుహత్యలు, భ్రూణ హత్యలు పెరుగుతున్నాయి. సభ్య సమాజానికి తలవంపులు తెచ్చిపెడుతున్నాయి. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఐదు లక్షల ఆడ శిశువుల భ్రూణ హత్యలు జరుగుతున్నట్లు ఒక అంచనా. గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణ పరీక్షలను నిషేధించిన చట్టం 1994లోనే ప్రారంభమైనా ఫలితం సున్నా. పుత్రుడి పట్ల వున్న వెర్రి వ్యామోహంతో ఆడపిల్లలను



నేడు జాతీయ బాలికా దినోత్సవం

కనడానికి ఇష్టపడని తల్లిదండ్రులు వుండటం కడు బాధాకరం. కేరళ, సిక్కిం, త్రిపుర, మిజోరాం మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలలోనూ బాల బాలికల నిష్పత్తి బాగా పడిపోయింది. హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో తామర తంపరగా స్త్రీ శిశు హత్యలు పెరుగుతున్నాయి. కొన్ని రాష్ట్రాలలో బాలికా శిశు అమ్మకాలు జరుగుతున్నాయి. మానవ అక్రమ రవాణా సంగతి సరేసరి. ఇటువంటివి నాగరిక సమాజానికి తలవంపులు తెచ్చిపెడుతున్నాయి. బాలికల ప్రగతికి సంబంధించిన రెండు పథకాల్ని కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతుంది. బాలికలకు బాగా ఉపకరించే 'బేటీ బచావో.. బేటీ పడావో', సుకన్య సమృద్ధి పథకాలు. ఈ రెండు కూడా ఆడపిల్లల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడతాయి.'బేటీ బచావో.. బటీ పడావో' (ఆడపిల్లల్ని కాపాడండి, చదివించండి) అనే నూతన పథకానికి 2015 జనవరి 20వ తేదీన హర్యానా రాష్ట్రంలోని పానిపట్‌లో ప్రారంభించారు. తొలుత దేశంలో ఎంపిక చేసిన 100 జిల్లాల్లో కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. మలి అంచెలో ఇంకో 61 జిల్లాలకు కూడా ప్రవేశం కల్పించి మొత్తం 640 జిల్లాలలో అమలు జరపాలనంటున్న ప్రభుత్వ నిర్ణయం హర్షించదగ్గది. గర్భస్థ స్త్రీ శిశువులను రక్షించుకోడానికి శిశు మరణాల్ని అరికట్టడానికి, లింగ వివక్షని రూపుమాపడానికి, సమాజంలో నెలకొన్న స్త్రీ, పురుషుల మధ్య అసమానతల్ని తొలగించడానికి విద్యాపరంగా వనితలు అభివృద్ధి చెందడానికి ప్రత్యక్షంగానే ఈ పథకం ఉపకరిస్తుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో సగటున ప్రతి వేయి మంది పురుషులకు 918 స్త్రీలు వున్నారు. దీనికన్నా తక్కువగా ఆడపిల్లల నిష్పత్తి ఉన్న 100 జిల్లాలను ఎంపిక చెయ్యడం, ఆ జిల్లాల్లో స్త్రీ శిశు జననాల్ని పెంచడం, శిశు మరణాల్ని అరికట్టడం, ఆడపిల్లలకు పోషకాహార స్థాయిని పెంపొందించడం, ఎంపిక చేసిన జిల్లాలలోని పాఠశాలల్లో ఆడపిల్లల కోసం మరుగుదొడ్లను నిర్మించడం, చదువుకొనే అమ్మాయిల సంఖ్యను పెంచడం వంటి లక్ష్యాలతో 'బేటీ బచావో.. బేటీ పడావో' పథకం పని చేస్తుంది. బాలికల పాలిట వరంగా ఉన్న మరో పథకం 'సుకన్య సమృద్ధి పథకం'. పది సంవత్సరాల వయసు దాటని ఆడపిల్లలకు మాత్రమే సుకన్య పొదుపు వర్తిస్తుంది. అమ్మాయి తల్లి లేదా తండ్రి లేదా సంరక్షకుని చేత సుకన్య పొదుపు ఖాతాను ప్రారంభించవలసి ఉంటుంది. దీనికింద కనీసం 1000 రూపాయల నుంచి 1,50,000 రూపాయల వరకు జమ చేయబడుతుంది. 14 సంవత్సరాల కాలపరిమితి వర్తించేలా ఈ మొత్తాన్ని ఖాతాకు జమచేస్తారు. దీనికిగాను నెలకు 9.1 శాతం వడ్డీ లభిస్తుంది. అమ్మాయి పేర ఖాతా మొదలైన నాటినుంచి 21 సంవత్సరాలు గడిచాక ఈ మొత్తం అందుబాటులోకి వస్తుంది. లేదా అమ్మాయి వివాహం రోజుకు సుకన్య పొదుపు మొత్తం సొమ్మును తీసుకొనే అవకాశం ఉంటుంది. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే- అమ్మాయికి 18 సంవత్సరాల వయసు వచ్చినప్పుడు పొదుపు మొత్తంలో సగ భాగాన్ని విద్యకోసం వినియోగించుకోవచ్చు. ఖాతా కలిగిన అమ్మాయి అకాల మరణానికి గురైతే, కాల వ్యవధిలోపే ఖాతా మూసివేయడం జరుగుతుంది. ఏది ఏమైనా అమ్మాయికి విద్యాపరంగా లేదా వివాహ సందర్భంగా ప్రయోజనకారిగా 'సుకన్య సమృద్ధి' పథకం వుంది. మహిళల సామాజిక, ఆర్థిక స్థితిగతులలో మార్పు రావాలంటే వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలి. వేధింపులు, అత్యాచారాలు, ఆమ్ల దాడులు, పరువుహత్యలు, గృహ హింస, వరకట్నం, లింగ నిష్పత్తి క్షీణత, పోషకాహార లోపం, అనారోగ్యం, ఆర్థిక స్వావలంబన లేమి వంటి సమస్యల్ని పరిష్కరించకుంటే స్త్రీ ప్రగతి ఎలా సాధిస్తుంది. సాధికారతను ఎలా పొందుతుంది. అది బాలికల స్థాయి నుండి ప్రారంభం కావాలి. ప్రధానంగా వారి ఆరోగ్యం, విద్య, ఉపాధి, భద్రతపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. గతంలో ఉన్న పథకాల్ని సమీక్షించాలి. లోపాల్ని సవరించాలి. నూతన ఆలోచనలతో ముందుకెళ్లాలి. అలా జరిగితే బాలికల దినోత్సవ లక్ష్యం నెరవేరినట్టే. ●

పేదలు, ధనికుల మధ్య తగ్గని అంతరాలు

డా.డి.వి.జి. శంకరరావు

ఏటేటా వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ఆర్థికాభివృద్ధిపై నివేదిక అందించే ప్రముఖ ఆర్థిక సర్వేసంస్థ ఆక్స్‌ఫామ్ తాజాగా 2018 సంవత్సరపు గణాంకాల్ని విడుదల చేసింది. ఆ నివేదిక చూస్తే భారతదేశంలో సంపద పంపిణీ ఎంత పక్షపాతంతో జరుగుతుందో, ధనిక పేదలమధ్య అంతరాలు ఎంతగా పెరిగిపోతున్నాయో కళ్లకుకడుతుంది. ప్రభుత్వవిధానాలు ప్రజలపై ఉదాసీనత, పెద్దలపై ఉదారత చూపిస్తున్న దానికి సజీవ సాక్ష్యాలు ఈ వాస్తవాలు. అత్యంత ధనికుల్లో పైనున్న ఒక్క శాతంమంది ఆదాయం39శాతం పెరగ్గా సగం భారతీయజనాభా ఆదాయం కేవలం మూడు శాతం పెరిగింది. భారతీయ కోటీశ్వరుల ఖాతాలో గత ఏడాది సగటున రోజుకి 2,200 కోట్ల రూపాయలు జమయ్యాయి.కాగా అత్యంతపేదలు పదమూడున్నర కోట్ల మంది 2004 నుండి నేటి వరకూ ఎలాంటి పైసా మాత్రం అభివృద్ధి లేకుండా అప్పుల్లో కొనసాగుతున్నారు.అరవై శాతం పేదప్రజలకి 4.8శాతం దేశ సంపద అందుబాటులో ఉంటే,పదిశాతం మందిపై వరుస ధనికుల చేతిలో 77.4 శాతం పోగుబడింది. అందులో ఒక్కశాతం పైవరుసలో ఉన్నవారి చేతిలోనే 51 శాతం మూలుగుతోంది. రానున్న నాలుగేళ్లలో రోజుకి డెబ్బై మంది కోటీశ్వరులు పుట్టు కొస్తారని నివేదిక చెప్తోందంటే ప్రస్తుత విధానాల సరళిలో ఒక్కో కోటీశ్వరుడి సృష్టికి, ఎన్ని లక్షల మంది బికారులుగా మారవలసి వస్తుందో, కొత్తగా చేరవలసి వస్తుందో అనూహ్యం.గత ఏడాది కొత్తగా 18 మంది బిలియనీర్లు జతబడి భారతీయ బిలియనీర్ల సంఖ్య 118 కాగా,వారి మొత్తం ఆస్తి 28 లక్షల కోట్లకు చేరింది. గత ఏడాది పెరిగిన వారి ఆదాయం ప్రపంచ రికార్డు. ఆర్థిక సంపద పెరుగుతోందంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకున్నా, అది ఎంత తక్కువమంది చేతిలో కేంద్రీకృతమవు తుందో చెప్పడం లేదు. అవకతవకవిధానాలు పెంచుతున్న అంతరాల్నితగ్గించే మార్గంచూడకపోతే దేశం నష్టపోవడంఖాయం. విద్య,వైద్యం పూర్తిగా ఖరీదైపోయాయి. ఉన్న కొద్దిపాటి ప్రభుత్వ పాఠశాలలు అరకొర వసతులతోఉంటున్నాయి. ఈ వారంలోనే వచ్చిన ఆసర్ నివేదికప్రకారం యాభై శాతం ఎనిమిదవ తరగతి పిల్లలు రెండవ తరగతి పాఠాన్ని చదవలేకపోతున్నారు.అత్యంత ధనికులసంపదపై కేవలంఅరశాతం పన్నువిధిస్తే ఆరోగ్యంపై కేంద్ర బడ్జెట్‌ని యాభై శాతం చేయవచ్చు. సామాన్యుల నడ్డివిరిచే విధానాలు, సంపన్నులకురాయితీలిచ్చే విధానాలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయి.ఆ దృక్పథం మారేవరకూ సామాన్యుడికి చెందాల్సిన వాటా సంపన్నుడి ఖాతాలోకి ఈజీగా ట్రాన్స్‌ఫర్ అయిపోతుంది. ●

రక్షణ రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకత

బి.చంద్రయ్య

రక్షణరంగాన్ని ప్రైవేటీకరణను నిరసిస్తూ, నూతన పెన్షన్ విధానం రద్దుకై మూడు ఫెడరేషన్లు (ఎఐడిఇఎఫ్, బిపిఎంఎస్, ఐఎన్‌డిడబ్ల్యుఎఫ్) ఇచ్చిన పిలుపు మేరకు నాలుగు లక్షల సివిలియన్ ఉద్యోగులు దేశవ్యాప్తంగా సమ్మెలో పాల్గొంటున్నారు. ఏ దేశానికైన ఆ దేశ రక్షణ అతిముఖ్యమైన అంశం. అందుచేతనే ప్రపంచ దేశాలన్నీ వాటి స్వంత రక్షణ పాలసీ కలిగి ఉన్నాయి. అత్యధిక మిలటరీ సామర్థ్యం కలిగిన ప్రపంచ దేశాలలో భారతదేశం మూడవస్థానంలో ఉన్నది. ఆర్మీ, నేవి, ఎయిర్‌ఫోర్స్ దేశీయ పరిజ్ఞానంతో పూర్తిసామర్థ్యం కలిగి ఉన్నట్లయితే దేశాన్ని సురక్షితంగా కాపాడుతాయి. రక్షణరంగంపై ఖర్చుపెట్టే దేశాలలో భారతదేశం ప్రపంచంలో ఐదవస్థానంలో ఉన్నది. 2015 సంవత్సరంలో భారతదేశ జిడిపిలో 2.4038 శాతం రక్షణరంగంలో ఖర్చు చేసింది. రక్షణరంగంలో ఉపయోగించే టెక్నాలజీ చాలా క్లిష్టమైనది. ఖర్చుతో కూడుకున్నది. బ్రిటిష్‌వారు దేశం నుండి వెళ్లాక భారత దేశం స్వంత రక్షణ సామర్థ్యం గురించి మొదటి పారిశ్రామిక తీర్మానం 1948లో అన్ని అంశాలు చేర్చడం జరిగింది. దీనిలో దేశ సార్వభౌమత్వం, స్వావలంబన గురించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ తర్వాత 1956లో భారతదేశంలోని కీలకరంగాలైన రక్షణ, రైల్వే, ట్రాన్స్‌పోర్టు, అటామిక్ ఎనర్జీ మొదలగు రంగాల్లో ప్రభుత్వ ఆధీనంలోనే అభివృద్ధి చేయాలని తీర్మానించారు. 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, 52 రక్షణరంగ పరిశోధన సంస్థలు (డిఆర్‌డిఒ) డాక్‌యార్డులు, మొదలైనవి నిర్మించబడ్డాయి. వీటిని విస్తరించి పటిష్టపరచాల్సిన కేంద్ర ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసే పనులను గత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. బిజెపి ప్రభుత్వం వాటిని మరింత ఉధృతంగా అమలు జరుపుతున్నది. ఇందులో భాగంగానే రక్షణ రంగంలోనికి 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇచ్చింది. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు ఉత్పత్తి చేసే 182 వస్తువులను బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేయాలని నిర్ణయించింది. 20వేల కోట్ల రూపాయల విలువైన యుద్ధనౌకల నిర్మాణాలను రిలయన్స్ లేదా ఎల్అండ్‌టి సంస్థలకు అప్పగించాలని నిర్ణయించుకున్నది. వీటి టెండర్లలో హెచ్ఎస్ఎల్ లాంటి ప్రభుత్వరంగ సంస్థలు ఏవీ పాల్గొనకూడదని షరతు పెట్టింది. ఇప్పటికే 220 కంపెనీలకు లైసెన్సులు ఇచ్చారు. 35వేల కోట్ల రూపాయలతో 12 యుద్ధనౌకలను దక్షిణ కొరియా నుండి కొనుగోలు చేయడానికి నిశ్చయించింది. ఒక లక్ష 40వేల కోట్ల విలువైన యుద్ధ విమానాలను అమెరికా లేదా యూరప్ దేశాల నుండి కొనుగోలు చేయాలని నిర్ణయించారు. భారతదేశంలో 1958 సంవత్సరంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసింది. దీనికి సెక్రటరీ, రక్షణ మంత్రి సలహాదారు (ఎస్ఎ టు ఆర్‌యం) నాయకత్వం వహిస్తున్నారు. చాలా సంవత్సరాలు డా॥ అబ్దుల్‌కలామ్ మాజీ రాష్ట్రపతి ఈ పదవిలో ఉండి ఈ సంస్థకు ఎనలేని కృషి చేసి ఎన్నో విజయాలు సాధించారు. వారి నాయకత్వంలోనే డిఆర్‌డిఒ చాలా అభివృద్ధి చెందింది. దేశవ్యాప్తంగా 52 రిసర్చ్ ల్యాబ్‌లు పనిచేస్తున్నాయి. ప్రస్తుతం డిఆర్‌డిలో 291 ప్రాజెక్టులు పరిశోధనగావిస్తున్నాయి. వాటి విలువ రూ. 49,300 కోట్లు. వీటితోపాటు రూ.5076 కోట్ల విలువగల 120 కొత్తప్రాజెక్టులు కూడా నడుస్తున్నాయి. ఇప్పటి వరకు డిఆర్‌డిఒ రూ.69,444 కోట్ల టెక్నాలజీని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు రక్షణ ఉత్పత్తి సంస్థలు కొన్ని ప్రైవేట్ సంస్థలకు ప్రొడక్షన్‌కు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం డిఆర్‌డిఒ 510 పెద్ద, మధ్య, చిన్న పరిశ్రమలతో ఒప్పందంచేసుకున్నది. ఐజియండిపి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం మూలంగా మిస్సైల్ తయారీలో భారతదేశాన్ని ప్రపంచంలో మొదటి ఐదు దేశాలలో ఒకటిగా ఉంచడం జరిగింది. అతికొద్ది సంవత్సరాలలోనే ఎల్ఆర్ఎస్ఎస్‌బియం 'అగ్ని' 'నక్షత్ర' 'ఆకాష్' 'బ్రహ్మాస్' 'అస్రబీ' మిస్సైల్స్, ఆంటిట్యాంక్ మిస్సైల్ 'హెలినా' గ్లిడ్ బాంబ్, అర్జున్ యంబిటి, యంకె-2, 155యంయం ఆల్టరీగన్ 'వరునాస్త్ర' 'రాడార్స్' 'జామర్స్', బుల్లెట్ ప్రూవ్‌జాకెట్ మొదలైనవి విజయవంతంగా పరిశోధించి టెక్నాలజీని ప్రొడక్షన్‌కు అందించింది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రక్షణ శాఖలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 100 శాతం అనుమితిస్తూ రక్షణ శాఖలో డిపిపిపి అనే కొత్త పాలసీని ప్రవేశపెట్టారు. ఈ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పాలసీ డి.ఆర్.డి.ఒలో వేలాది మంది అనుభవం, సామర్థ్యం ఉన్న సైంటిస్టులు, టెక్నీషియన్లు ఉన్నారు. అయినా ఈ ప్రభుత్వం టెక్నాలజీ పరిశోధన పనిలో పెద్ద పెద్ద ప్రైవేట్ కంపెనీలు ఎల్ఎన్‌టి, మహేంద్ర లాంటికంపెనీలకు కట్టపెట్టారు. 2000 సంవత్సరంలో డిఆర్‌డిఒలో 35వేల మంది పనిచేసేవారు. ప్రస్తుతం వారి సంఖ్య 24వేలకు చేరింది. డిఆర్‌డిఒలో 28 శాతం మాత్రమే పర్మినెంట్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో డిఆర్‌డిఎల్, డిఎల్ఆర్ఎల్, డియంఆర్ఎల్, అనురాగ్ మొదలగు డిఆర్‌డిఒ ల్యాబ్స్ ఉన్నాయి. వీటిలోసుమారు ఐదువేల మంది సైంటిస్టులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరితో పాటు సుమారు ఐదువేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు అతి తక్కువ జీతాలు, పి.ఎఫ్, ఇయస్ఐ లేకుండా పనిచేస్తున్నారు. ప్రభుత్వ విధానాల మూలంగా ఇంత ప్రతిష్టాత్మకరంగాన్ని భవిష్యత్తులో పూర్తిగా ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నది. లాభాల కోసం ఏ పనికైనా పెట్టుబడిదారులు తెగబడతారన్నది జగమెరిగిన సత్యం. వీరు తయారు చేసిన ఆయుధాలు లాభాల కోసం ఎవరికైనా అమ్ముకుంటారు. ఇప్పటికే ఉగ్రవాదులు, నక్సలైట్లు, సంఘవ్యతిరేకశక్తుల చేతిలో ఆయుధాలు చూస్తున్నాం. రేపు అమెరికాలో లాగా స్కూల్ పిల్లల సంచులలో పెన్‌లకు బదులుగా గన్‌లు చూడవల్సి వస్తుంది. పెట్టుబడిదారులకు లాభాలు రావాలంటే వారు తయారు చేసే ఆయుధాలు అమ్ముడుపోవాలి. దానికి యుద్ధాలు కావాలి. ఆ యుద్ధాలను అమెరికా ఏరకంగా సృష్టించిందో అన్న విషయం ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్, లిబియా, సిరియా, ఆఫ్రికా ఖండంలోని అనేక దేశాలను చూస్తే అర్థం అవుతుంది. పక్కనున్న పాకిస్థాన్‌కు ఆయుధాలు అమ్మడంతోపాటు ఉగ్రవాద మూకలను ఏవిధంగా మనదేశం పైకి ఎగదోస్తుందో నిత్యం చూస్తున్నాం. ప్రైవేట్ కంపెనీలు అద్భుతంగా పనిచేస్తాయని ప్రభుత్వ నేతలు ఊదరగొడుతుంటారు. ఇదే నిజమైతే దేశవ్యాప్తంగా ఐదు లక్షల పైబడిన భారత, ప్రైవేట్ కంపెనీలు ఎందుకు మూతపడ్డాయో చెప్పాలి? విజయమాల్యవంటి పెద్దపెద్ద పెట్టుబడిదారులు 11 లక్షల కోట్ల రూపాయలను ఎందుకు బ్యాంక్‌లకు ఎగనామం పెట్టారో సమాధానం ఇవ్వాలి. రాజకీయ నాయకులకు, పెద్ద పెద్ద అధికారులకు ఆయుధ వ్యాపారులు భారీ ముడుపులు సమర్పించుకుంటారు. ఈ కమిషన్ల కోసమే ప్రైవేట్ ఆయుధ పరిశ్రమలను దేశాన్ని ఏలే పాలకవర్గాలు ప్రోత్సహిస్తున్నాయి. బోఫోర్స్ తుపాకుల నుండి వెస్టా హెలికాప్టర్లు కొనుగోలు వరకు చూశాం. చివరికి శవపేటికలు కొనుగోలులోను గతంలో బిజెపి ప్రభుత్వ నేతలు కమిషన్లకు కక్కుర్తిపడ్డారు. రక్షణరంగం అనగానే రహస్యం అని ప్రభుత్వం చెప్తుంది. ఈ రహస్యం మాటున వేల కోట్లు ప్రజాధనానికి జవాబుదారీతనం లేకుండాపోయింది. రాఫెల్ కుంభకోణాన్ని చూస్తున్నాం. ప్రభుత్వ ఆధీనంలోని ఇస్రో ఒకసారి 103 ఉపగ్రహాలను అంతరిక్షంలోనికి పంపి ప్రపంచానికి మన సత్తా చాటింది. అటువంటి సత్తా మనదేశంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, డిఆర్‌డిఓలకి ఉన్నది. కావలసిందల్లా వాటికి తగిన నిధులు ఇచ్చి వాటి పరిశోధనలకు అడ్డం పడకుండా ప్రభుత్వం ఉండాలి. ●

(రచయిత: ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎఐడిఇఎఫ్)



ఆడబిడ్డని బతకనిద్దాం

మనదేశంలో ఆడపిల్ల అంటే మహాలక్ష్మి అని భావించేవారు ఇప్పటికీ ఉన్నారు. అయితే కొందరు ఇప్పుడు ఆడ పిల్ల పుడితే భారంగా భావిస్తున్నారు. భ్రూణ హత్యలకు పాల్పడుతున్న వారు ఉన్నారు. పుట్టిన నిమిషాల్లోనే ఆడ బిడ్డలను అమ్మేస్తున్నారు. చెట్ల పొదల్లో మురికికాల్వల్లో ఆడ శిశువులు దర్శనమిస్తున్నారు. పుట్టిన క్షణం నుంచే ఆడబిడ్డలకు ఆంక్షలు విధిస్తున్నారు. ఆ అంతరాన్ని దాటి కళ్లు తెరిచి భూమ్మీదికి వచ్చినా ఆ అమ్మాయి అడుగడుగునా వివక్షకు గురి అవుతోంది. నేడు ఆడపిల్లల భ్రూణ హత్యలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. అందులో భాగంగానే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ 2008 నుంచి ప్రతి ఏడాది జనవరి 24న భారత జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి, బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్యా, సామాజికంగా ఎదుగుదల అంశాలపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టం (పీసీ పీఎస్‌డీటీ) ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం. పీసీ పీఎస్‌డీటీ చట్టాన్ని అతిక్రమించిన వారికి 3ఏళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా! స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు, రేడియాలజిస్ట్, డాక్టరుతోపాటు అందుకు కారణమైన కుటుంబ సభ్యులూ శిక్షార్హులే! భారత్‌లో రెండు దశాబ్దాల కాలంలో కోటి మంది ఆడ శిశువుల్ని పొట్టన పెట్టుకున్న వైనాన్ని బ్రిటన్‌కి చెందిన "ఇండిపెండెంట్" పత్రిక బట్టబయలు చేసింది.

నిష్పత్తిలో తేడాలు: తాజా జనగణన లెక్కల్లోనూ స్త్రీ, పురుష నిష్పత్తిలో ఆందోళనకరమైన తేడా కనిపిస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం... ప్రతీ వెయ్యిమంది పురుషులకు 940 మంది మాత్రమే ఉన్నట్లు జనాభా లెక్కల్లో వెలుగు చూసింది. అక్షరాస్యత శాతంను చూస్తే మహిళల అక్షరాస్యత శాతం 68.4 శాతంగా ఉంది. బాల్య వివాహాలు భారత్‌లో అధికంగా అవుతున్నాయి. 26.8 శాతం మంది బాలికలకు బలవంతంగా వివాహాలు చేస్తున్నారు. అత్యధికంగా పశ్చిమబెంగాల్‌లో 40 శాతం బాల్య వివాహాలు అవుతున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయమే. గత దశాబ్ద కాలంలో సుమారు 3లక్షల మంది బాలికలు అదృశ్యమయ్యారు. దీంతో బాల బాలికల లింగ నిష్పత్తిలో వ్యాత్యాసం అధికమవుతోందని, మొత్తం జనాభాలో బాలికల సంఖ్య తగ్గిందని స్పష్టంగా అర్థం అవుతుంది. చదువులోనూ తప్పని వివక్ష.... ఆడపిల్లలకు అందించే విద్యావకాశాలు కూడా దయనీయంగా ఉన్నాయి.

ముఖ్యంగా గ్రామీణ భారతంలో ఆడపిల్లల చదువులు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. మగపిల్లలతో వారిని పాఠశాలల్లో చేర్పించినా, కుటుంబ ఆర్థిక అవసరాల కోసమో, ఇతరబాధ్యతలు నెరవేర్చడం కోసమో ఆడపిల్లలను చదువుకు దూరం చేస్తున్నారు. ఉన్నత విద్యావకాశాలు అందుకుంటున్న మహిళలు కూడా నూటికి 10 నుంచి 30 శాతం మాత్రమే ఉండడం ఇందుకు సాక్ష్యం. నేటికి ఆడపిల్లలు ఎదుర్కోంటున్న ప్రధాన సమస్య: నేటికి ఆడపిల్లలు ఎరుర్కోంటున్న ప్రధాన ఆరోగ్య సమస్య పోషకాహార లోపం. కుటుంబ ఆర్థిక సమస్యలతో ఏదో ఒక పనిచేసి కడుపునింపుకోవాల్సిన దుస్థితి వస్తోంది. ఉన్న ఊర్లో పనులు దొరకక వలసలు పోతున్న ఆడపిల్లలు, అక్కడా రక్షణ లేక లైంగిక దాడుల బారిన పడుతూన్నారు. కనిపించకుండా పోతున్న వారి సంఖ్య వందల సంఖ్యల్లో ఉంది. సామాజిక,ఆర్థిక పరిస్థితిల్లో వచ్చిన మార్పుల ఫలితంగా బాలికలంటే కేవలం కట్నం తెచ్చే యంత్రంగానే పరిగణిస్తున్నారు. దాంతో ఆడపిల్లల పెళ్లిళ్లు భారంగా మారాయి. దీంతో పేద తల్లిదండ్రులు తప్పని పరిస్థితుల్లో మైనార్టీ తీరకుండానే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నారు.దాంతో వారు అతి చిన్న వయస్సులోనే తల్లులుగా మారుతున్నారు.ఫలితంగా భవిష్యత్తులో అనేకరకాల ఆరోగ్యసమస్యల బారిన పడుతున్నారు.

సమాన అవకాశాల కల్పన:

వీటితో పాటు రోజు రోజుకూ బాలికలపై, స్త్రీలపై జరుగుతున్న అకృత్యాలు మరోకటి. ఆడపిల్లకు బడిలో,గుడిలో,స్నేహితుల

నేడు జాతీయ బాలికా దినోత్సవం

మధ్య,బంధువుల మధ్య అత్తగారింట్లో చివరికి ఇంట్లో కూడా ఎక్కడా సరైన రక్షణ లేదు. ఆడపిల్లల పైన జరిగే ఆకృత్యాలకు అంతే లేకుండా పోయింది. 5 సంవత్సరాల పాప నుండి 80 సంవత్సరాల ముదుసలి వరకు, రోజు కూలి చేసుకునే మహిళ దగ్గర నుంచి కోట్లు సంపాదించే సినీ తారల వరకు, చదువుకునే అమ్మాయి నుంచి, చదువు చెప్పే ఉపాధ్యాయుల వరకు, తెల్లగా మిల మిల మెరిసే తెల్ల వారి నుండి, నల్లగా నిగనిగ లాడే నల్ల జాతి స్త్రీల వరకు ప్రాణాలు తీసే రౌడీల నుండి ప్రాణాలు పోసే డాక్టరు వరకు, చదువుకునే పిల్లవాడి దగ్గర నుండి చదువు చేప్పే పంతుల్ల వరకు, సిల్లీగా గల్లీలో తిరిగే కుర్రకారు నుండి ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పే బాబాల వరకు ప్రపంచంలో ఎక్కడో అక్కడ ప్రతి రోజు,ప్రతీ నిత్యం మనం అనేక ఆకృత్యాలు జరుగుతున్నట్లు చూస్తూనే ఉన్నాము.వీటిని అరికట్టి బాలికలకు సమాజంలో రక్షణ ఉందనే నమ్మకాన్ని కల్పించే బాధ్యత ప్రభుత్వం, సమాజం తీసుకోవాలి.

సామాజిక బాధ్యతగా.... నేటి సమాజంలో బ్రూణ హత్యలు బాల్య వివాహాలు,అక్రమ రవాణా, అత్యాచారాలు వంటివి జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రవాలి. సతీసహగమనం, కన్యాశుల్కం వంటి దురాచారాలను ఎందరో మహానుబావుల కృషి వలన రూపుమాపినా ప్రస్తుతం బాలికలు ఎదుర్కోంటున్న ఇతర దురాచారాలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉంది. బాలికల చదువుకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. బాలికల బంగారు భవిష్యత్ కోసం సమాజం,ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. దేశంలో పుట్టిన పన్నెండు మిలియన్ల బాలికల్లో మూడు మిలియన్ల మంది తమ పదిహేనవ పుట్టిన రోజును, ఒక మిలియన్ మంది తమ మొదటి పుట్టిన రోజును జరుపుకోకుండానే మరణిస్తున్నారు, లింగ వివక్ష వల్ల ప్రతి ఆరుగురిలో ఒక బాలిక చావుకి గురవుతోంది. యాభై శాతం బాలికలకు పోషకాహారం అందడం లేదు. బాలికలలో ఇద్దరిలో ఒకరు సరైన పోషకాహారం పొందడం లేదు.

> బాలల అక్రమ రవాణాకు ప్రభుత్వాల నిర్లక్ష్యమే ప్రధాన కారణం. పిల్లల భద్రత గానీ, వారికి కల్పించాల్సిన సదుపాయాలపైన గానీ దృష్టి పెట్టడం లేదు. ఇటీవల కాగ్ ఇచ్చిన నివేదిక ప్రకారం 24శాతం కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేయలేదు. పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందిస్తామంటున్న పాలకులు దాన్ని మిథ్యగా మారుస్తున్నారు.

భద్రత కరువు:ఇంతకు ముందే చెప్పుకున్నట్లు బాలికలకు ఎక్కడా సరైన భద్రతా లేదు. విద్యాసంస్థల్లో చదువు కొనసాగిస్తున్న వారికి భద్రత కరువయింది. పసి బాలికలపై కూడా పైశాచిక దాడులు జరుగుతున్నాయి. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు తెచ్చి పెండ్లి చేసుకోమని అంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వేల మంది ఆడపిల్లలకు ఇప్పటికి సరైన విద్యా అవకాశాలు లేవు. కాలేజీ స్థాయికి రావడం ఎంతో కష్టంగా మారింది. గ్రామాల నుంచి ఆడపిల్లను సిటీకి పంపి చదివించడమంటే ఖర్చుతో కూడు కున్న పని. ఇంత ఖర్చుపెట్టి ఆడపిల్లల్ని చదివించడానికి తల్లిదండ్రులకు స్థోమత లేదు. కనీస సౌకర్యాలు లేని పాఠశాలలు, కొన్ని చోట్ల అభద్రతా భావం, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోవడం, ఇంటిపనులు వెరసి 30శాతం మంది అమ్మాయిలు ప్రైమరీ స్కూల్స్‌లోని డ్రాప్‌అవుట్‌గా మిగిలిపోతున్నారు. దీనికి మనమంతా సిగ్గుపడాలి. నేటి బాలలే రేపటి పౌరులు పదేపదే అనేక సందర్భాల్లో పాలకులు ఉటంకించే మాట. అనుచిత ప్రవర్తనపై బాలికలకు అవగాహన కల్పించాలి. పాఠశాల స్థాయిలో నైతిక,మానవతా విలువలను నేర్పించే విద్యను ప్రవేశపెట్టాలి. ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టి బాలికలకు తోడ్పాటును అందించాలి. మంచి మార్పు కావాలంటే మాత్రం తల్లిదండ్రుల సహాయ సహకారాలు కూడా తప్పక అవసరం. **- కాళంరాజు వేణుగోపాల్**




వ్యథ



గతాన్ని మర్చిపోవడమే మంచిది..

ప్రేమంటే మోసం, దగ, అబ్బాయిలకు ఆట, అమ్మాయిలకు పిచ్చి అంటూ రోడ్లపై అరవాలనిపిస్తోంది. ప్రేమ పేరుతో మోసపోతున్న యువతులను మేల్కోల్పాలని నా మనస్సు తపిస్తోంది. నన్ను మోసగించిన వాడిని ఏమీ చేయలేక నన్ను నేనే హింసించుకుంటున్నాను. చేతులపై బ్లేడుతో గాట్లు పెట్టుకున్నాను. నా ముఖాన్ని నేనే గిచ్చుకుని గాయపర్చుకున్నాను. రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నం చేసి విరమించుకున్నాను. నిద్ర పట్టక, అన్నం సహించక పిచ్చిదానిలా తయారయ్యాను. అసలు విషయం అమ్మ, నాన్నలకు చెప్పలేక, వ్యథ భరించలేక సతమతమవుతు న్నాను. నా మనస్సు మాన్పే గాయం కోసం వెతుకుతున్నాను. నా వయసు 23 సంవత్సరాలు. బి.టెక్ చదివాను. చెన్నైలో సాఫ్ట్‌వేర్ రంగంలో పని చేస్తున్నాను. నెలకు పాతిక వేలు జీతం వస్తుంది. మాది చిత్తూరు జిల్లాలోని ఓ పల్లెటూరు. అమ్మా, నాన్న ఉన్న ఎకరం పొలం ఆధారంతో ఆవులను మేపి, పాలమ్మి జీవిస్తున్నారు. నాకొక చెల్లెలు ఉంది. ఆమె ఇప్పుడు ఎం.బి.ఎ చదువుతున్నది. మంచి సంబంధం చూసి నాకు పెళ్లి చేయాలని రెండు సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారు. నేను కెరీర్ సాకు చెప్పి పెళ్లి నుంచి తప్పించుకుంటున్నాను. అసలు కారణం ఉద్యోగంలో చేరిన కొత్తలోనే ఒక అబ్బాయితో ప్రేమలో పడ్డాను. అతను మా కంపెనీలోనే పని చేస్తుంటాడు. నాకంటే ఏడాది పెద్దవాడు. చాలా చురుగ్గా, చలాకీగా ఉంటాడు. జీతం మాత్రం నాతో సమానమే. ఆ అబ్బాయితో జీవితం పంచుకుంటే బాగుంటుందని తలంచాను. ఇద్దరం చదువుకుని ఉద్యోగం చేస్తున్నాం. ఇద్దరికి కలిపి నెలకు 50 వేలు జీతం వస్తుంది. త్వరలో ప్రమోషన్‌తో పాటూ జీతం పెరుగుతుంది. బ్యాంకు రుణం తీసుకుని ఒక నివాసం, కారు సమకూర్చుకుని దర్జాగా బ్రతకవచ్చని కలలు కన్నాను. ఈ ఆశలు నాలో మత్తును కలిగించాయి. దీంతో ప్రేమ పిచ్చి తలకెక్కింది. అతనికి సర్వస్వం అర్పించేశాను. సినిమాలు, షికార్లులకు కొదువ లేకుండా కాలం గడిపేశాం. మా ఇద్దరి కులాలు వేరు కావడంతో ఇరువైపులా పెద్దలు మా ప్రేమను సమ్మతించరని భయపడ్డాం. ఇంకొంత స్థిరపడ్డాక ధైర్యంగా పెద్దలను ఎదురించి అయినా పెళ్లి చేసుకుందామని నిర్ణయించుకున్నాం. ఆరు నెలల క్రితం అతనిలో మార్పు గమనించాను. మా సంస్థలోనే పని చేసే మరొక అమ్మాయితో చనువుగా ఉండటం గమనించాను. అనుమానం వచ్చి అడిగితే దూరపు బంధువు కావడంతో కలుపుగోలుగా వున్నాని నమ్మించాడు. రానురాను నన్ను విస్మరించి ఆమెతో తిరగడాన్ని గమనించి నిలదీశాను. దీంతో తాను ఆమెను ప్రేమిస్తున్నాని, నాకంటే తానే బాగుంటుందని, పైగా ఇద్దరి కులాలు ఒక్కటే కావడం వల్ల పెద్దల అభ్యంతరం ఉండదని వాదించాడు. మరి నన్నేమి చేయమంటావంటే, తనలాగే మరొకరిని వెత్తుకోమ్మని వ్యంగ్యంగా సలహా ఇచ్చాడు. నేను నేరుగా వెళ్లి ఆ అమ్మాయిని కలిసి విషయం చెప్పాను. అంతా విన్న ఆమె ఎవరి ఖర్మ వారిదని, నా దారి నన్ను చూసుకొమ్మని చెప్పింది. మరొకసారి తన దగ్గరికి వస్తే మంచిదికాదని మందలింపు ధోరణిలో హెచ్చరించింది. దీంతో నా జీవితం కుక్కలు చింపిన విస్తరిలా తయారైంది. మోసపోయానన్న బాధ, మోసగాడిని ఏమీ చేయలేకపోయానన్న బలహీనతతో బాధపడుతున్నాను. తీవ్రమైన ఉద్వేగాలకు లోనై స్వీయహింసకు పాల్పడుతున్నాను. నిద్ర, ఆహారాలకు దూరమై డిప్రెషన్‌తో బాధపడుతున్నాను. ఈ దశలో నేను ఆత్మ విశాసం పెంచుకుని, పగతీర్చుకునే మార్గం చెప్పండి.

– సుకన్య, చెన్నై.



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

అమ్మా, ప్రేమికుని చేతిలో మోసపోయిన మీ పట్ల ప్రతివారికి జాలి వుంటుంది. మీలాంటి వారు కృంగుబాటుకు గురి కావాల్సిన అవసరం లేదు. సామాజిక పోకడలను అర్థంచేసుకుని, వాస్తవిక పరిస్థితులను తెలుసుకుని ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడమే మంచి పరిష్కారం. అయితే పగ, ప్రతీకారం పేరుతో అతన్ని సాధించబోయి మరొక విషవలయంలో చిక్కుకోవడం మాత్రం మంచిది కాదు. గతం నుంచి పాఠాలు నేర్చుకుని, భవిష్యత్తుకు బాటలు వేసుకోవడమే సరైన దృక్పథం. పగలు, ప్రతీకారాలతో రగిలిపోయి అనర్థాలను కొని తెచ్చుకోడం వివేకమనిపించుకోదు. ఈ కాలం యువతలో అనేక మంది మీలానే మోసపోతున్నారు. వయస్సులో కలిగే కోర్కులు, వ్యామోహాలను ప్రేమగా భ్రమించి మోసపోయేవారే ఎక్కువగా వున్నారు. ఒకరిది నిజమైన ప్రేమ అయినంత మాత్రాన సరిపోదు. ఇద్దరిదీ ఒకేలా వున్నప్పుడు మాత్రమే సఫలమవుతుంది. అయితే ఎదుటి వారిది వ్యామోహమా లేక ప్రేమా అన్నది పసిగట్టడం అంత సులభం కాదు. అవసరాలు, ఆశలు, కోర్కెలు, పరిస్థితులు, పరిసరాలు మనిషి ప్రవర్తనను ప్రభావితం చేస్తుంటాయి. పురాణాలలోని శ్రీరామ చంద్రుడు, సీత, భీష్ముడు, ఆంజనేయుడు లాంటి శీలం, స్థిత ప్రజ్ఞత వున్న వారిని ఈ సమాజంలో వెదకడం కష్టం. అందుకే మన సమాజంలో పలు సంస్థలను ఏర్పాటు చేసుకున్నాం. అందులో వివాహ వ్యవస్థ కీలకమైనది. ఇరువైపులా ఇష్టం, అంగీకారం, భద్రత , బంధం కొనసాగేలా మన వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇందులో మోసపోవడాలు తక్కువగా వుంటాయి. ఉద్యోగం లేదా జీవితంలో స్థిరపడిన తరువాత అన్నీ విధాల తగిన వ్యక్తిని భాగస్వామిగా ఎంచుకునే వెసులుబాటు మన వ్యవస్థలో ఉన్నాయి. ఇందులో వైఫల్యాలు వున్నాయి. అయితే, ప్రేమ వైఫల్యాలంత తీవ్ర పరిస్థితులు మన వివాహ వ్యవస్థలో లేవు. ప్రేమ పెళ్లిళ్లు తప్పని కాదు గానీ ఇక్కడ తప్పటడుగులు వేసే అవకాశాలు ఎక్కువ. కాబట్టి గతాన్ని మరచి మంచి భవిష్యత్తును వెతుక్కోండి. తక్షణం మంచి సైకియాట్రిస్టును కలిసి మీలోని తీవ్ర స్థాయి ఉద్వేగాలు తగ్గేందుకు చికిత్స పొందండి. అలాగే సైకాలజిస్టు ద్వారా వివేక కల్పన కౌన్సిలింగ్ తీసుకోండి. మనసు కుదుట పడిన తరువాత, ప్రశాంతంగా ఆలోచించి, మరొక మంచి వ్యక్తిని ఎంచుకుని పెళ్లి చేసుకోండి. జీవన స్థితి మెరుగు పరచుకుని, కుటుంబ జీవనాన్ని సుఖమయం చేసుకోండి. ❐

♣ లావుగా వున్నవారు రోజూ ఉదయం ఒక నిమ్మకాయ రసం రాత్రి నీళ్ళల్లో కలుపుకొని పరగడుపున తాగాలి ఆ నీళ్ళల్లో చక్కెరగాని ఉప్పుగాని వేయరాదు ఇలా 40 రోజులు చేస్తే వాటి గుణం కన్పిస్తుంది

♣ కత్తెరగాని చాకుగాని బొగ్గుపొడితో పాలిష్ చేస్తే మెరుస్తూ ఉంటాయి బట్టలుపై కిళ్ళీ మరకలు పడిన పెరుగుతో గాని నిమ్మరసంతో గాని రుద్దాలి నీలిమందు ఎక్కువై మరకలు పడితే ఉప్పు నీళ్ళలో జాడించితే ఆ కలరు పోతుంది

♣ గోధుమలపై వేపాకు ఉప్పు చల్లితే చాలారోజులు నిల్వ ఉంటాయి

♣ చల్లటి ద్రవపదార్థాన్ని ఎప్పుడూ వేడి కళాయి గిన్నెలో పోయాకూడదు అలా చేస్తే కళాయి త్వరగా పోతుంది

♣ ఏదైనా గిన్నెకు ఉల్లిపాయ వాసనపట్టి ఎంత తోమినా పోకపోతే ఆ గిన్నెలో బంగాళాదుంపలు ఉడక పెడితే మామూలు గిన్నెలా అయిపోతుంది అలా చేస్తే కళాయి త్వరగా పోతుంది

♣ ఇంగువ పలుకును కొద్దిగా నీళ్ళల్లో అరగతీసి ముక్కు మీద దట్టంగా పట్టిస్తే

చిట్కాలు

కొంచెం సేపట్లో ఆరిపోతుంది ఓ అరగంట అలాగే ఉంచి కడిగేస్తే గుణం కన్పిస్తుంది

♣ గొంతు ఏ కారణము వల్లనైనా నొప్పి వచ్చి మాట సరిగా రాకపోతే ఓ అరగ్లాసు చుట్టుడుకు నీళ్ళు తీసుకొని పేరిన నెయ్యి అరటీస్పూను పది ఎండుమిర్చి గింజలు కలిపి త్రాగితే గొంతు మాట సరిగా వస్తుంది. మరువం చెవిపోటుకి చాలామంచిది గుప్పెడు మరువం ఆకుల్ని తీసుకొని గుడ్డలో వేసి బాగా పిండితే రసం వస్తుంది.

♣ క్రొత్త బెల్లం వాత పైత్యాన్ని హరిస్తుంది గుండెకు మేలు చేకూరుస్తుంది క్రొత్త బెల్లం ఆకల్ని భేదిస్తే పాత బెల్లం ఆకల్ని పుట్టిస్తుంది. మలమూత్ర వ్యాధులను హరిస్తుంది బెల్లం అల్లపురసంతో తీసుకొంటే కపరోగాలు కరక్కాయ చూర్ణముతో కలిపితే పైత్యం శొంఠి కలిపి తింటే వాతము ఇట్టే మాయమవుతాయని వాడుక. ❐

ఇది మాయే!

సాయిబాబా తనను మహనీయునిగా ఎన్నడూ చాటుకొనలేదు. తాను సామాన్య మానవుడని చెప్పేవారు. సగటు మానవులకు ఉండే గుణములన్ని తనలో ఉన్నాయని ఆయన మనకు చెప్పేవాడు. సాయిబాబా ఒకసారి మాయశక్తిని గూర్చి మాట్లాడుతున్నాడు. అప్పుడు ఆయన 'ఈ భగవంతుని మాయ బ్రహ్మ మొదలగువారినే చికాకుపరచుచున్నప్పుడు, నావంటి ఫకీరు దానికి (మాయకు) ఎంత?' అని పలికారు. జనులందరూ ఆయనను (సాయిబాబా)కు మహాదేవుడని కీర్తిస్తారు. కాని ఆయన అలా పలకడంలో ఎంతో అర్థం దాగి ఉంటుంది. సామాన్య మానవుడు మాయదాటికి తట్టుకొనలేకపోతాడు. కానీ, ఆ విషయాన్ని గుర్తుంచుకొనడు. సాయివంటి మహనీయుడే మాయను నిగ్రహించుకొనలేనప్పుడు, సామాన్య మానవులు ఇంకెంత జాగ్రత్త తీసుకోవాలో సాయిబాబా ఆలా పలికి మనకు చెబుతున్నారని గ్రహించవచ్చు. శుకుడు వ్యాసుని కుమారుడు. వ్యాసుడు వేదములను ఏర్పరచిన మహాజ్ఞాని. అష్టాదశ పురాణముల గ్రంథకర్త. భాగవతమును కూడా రచించిన మహనీయుడు. అట్టి మహనీయుడైన వ్యాసుని వద్దకు శుకుడు వచ్చాడు. తండ్రిని చూచాడు. 'తండ్రీ! మాయ ఆవిర్భావమును గూర్చి తెలుసుకోవాలని ఉన్నది, దానిని వివరింపుము' అని అడిగాడు శుకుడు నమ్రతతో. జ్ఞానవేత్త అయిన వ్యాసునకు తెలియని విషయమనునది ఉండరు కదా. వ్యాసమహర్షి కుమారునకు మాయ ఆవిర్భావమును గూర్చి తెలిపాడు. అయినను శుకుడు సంతృప్తి చెందలేదు. ఈ విషయాన్ని వ్యాసుడు గ్రహించాడు. 'కుమారా! నీకింకా శంకతీరుకుంటే, విదేహరాజ్యాన్ని పరిపాలిస్తున్న జనక మహారాజును ఆశ్రయింపుము' అని సలహా ఇచ్చాడు. అలా పలుకుట తనకు చిన్న తనమని వ్యాసుడు తలంచలేదు. తాను జనకరాజు వద్దకు పోవుట తన తండ్రికి చిన్నదనమగునని కూడా అతడు భావించలేదు. సత్యాన్వేషి అయినాడు శుకుడు. సత్యమును ఎవరి వద్ద నుండి అయినను పొందవచ్చును. ఇందులో న్యూనతలేదు. శుకుడు తండ్రివద్ద సెలవు తీసుకుని జనక రాజు వద్దకుపోయాడు. జనకరాజు అంతఃపురమును కావలికాయువారు శుకునికి వెంటనే లోపలకుపోనీయలేదు. ఒక గంట కాదు, రెండు గంటలు కాదు. ఒక రోజుకాదు, రెండురోజులు కాదు. కావలికాయువారు తమతమ విధులను చేసుకొనిపోవుచున్నారు. కానీ, శుకుని మాత్రములోనికి పోనీయలేదు. శుకునకు కావలి కాయువారిపై కించిత్తయిన కోపము రాలేదు. ఎందుకనగా, కావలివారు ఎటు నిర్ణయమును తీసుకొనలేదు. జనక రాజు చెప్పినట్లు వారు నడవవలసిదేనని శుకునకు తెలియదు. శుకుడు సహనం కోల్పోలేదు. అదే జనకునకు కావలసిన గుహము. శుకుడినిలోనికి పిలిపించుకున్నాడు జనకుడు. శుకుడు జనకుని ప్రశ్నించాడు. జనకుడు సమాధానం చెప్పాడు. ఈ విషయమునే తన తండ్రి కూడా తెలిపినాడని శుకుడు చెప్పాడు. అయినను సంశయము తీరలేదని చెప్పాడు శుకుడు. 'అసలు ఈ మాయమే నిన్ను మాయ ఆవిర్భావమును గూర్చి తెలుసుకొనుమని ప్రేరేపించి, ఇక్కడ వరకు తెచ్చినది. ఇదంతయూ మాయమే' అని పలికాడు జనకుడు. మాయనుగూర్చిన ప్రశ్న తనకు కలగుట, తండ్రిని, జనకుని ప్రశ్నించుట, మాయ యొక్క చేష్టలు అని తెలిసింది. **- యం.పి.సాయినాథ్**



పనులకు వాయిదా వద్దు

వ్యక్తిత్వ వికాసం సంపూర్ణమైనది. ఏ ఒక్క అంశాన్నో అభివృద్ధి పరచుకోవటం కాకుండా, అన్ని అంశాలలోనూ సమగ్రమైన, సంపూర్ణమైన అభివృద్ధిని సాధించడం మన ఉద్దేశం కావాలి. మనం బాగుపడాలంటే, చొరవ చూపాల్సింది మనమే. ముందు చూపుతో ముందడుగు వేయాల్సింది మనమే. మన జీవితాన్ని స్ఫూర్తితో తీర్చి దిద్దుకోవటానికి ప్రధానంగా కావలసింది మన చొరవే. సాధారణ వ్యక్తులు అసాధారణ విజయాలను సాధించి చూపటానికి స్ఫూర్తినిచ్చింది (A little bit more) 'ఇంకొద్దిగా, ఇంకొంచెం ఎక్కువగా'. అవును. అపజయం పాలైనప్పుడు నిరాశ చెందకుండా, పట్టు సడలుతూ ఉన్నప్పుడు పట్టుదలను సడలనివ్వకుండా, మరొక్కసారి ఇంకొంచెం ఎక్కువగా, మళ్లీ మరొక్క సారి – ఇలా పట్టువదలని గుణమే వారి విజయసూత్రం. ఇదెంత తేలికైనదంటే – ఎవరైనా అమలు పరచవచ్చు. మనలో చాలామందిలో బలంగా నాటుకున్న బలహీనత ఏమిటంటే – వాయిదా వేయటం. గడువులు పెట్టడం. 'ఇప్పుడు కాదు – కాసేపు అయ్యాకా'లేక 'మరోరోజు చేద్దాంలే'. వాయిదా వేయటానికి కార ణం ఉత్సాహ లోపం కాదు. పకడ్బందీగా సాధన చేసి చక్కగా ప్రారంభిద్దామని అనుకోవడం వల్ల ఆయిదా వేస్తూ ఉండవచ్చు. అసలు ప్రారంభించకుండా వాయిదా వేయడం కన్నా, కొద్దికొద్దిగానైనా, తక్షణమే ప్రారంభించడం, చాలా సందర్భాలలో మేలు చేస్తుంది. కొద్దికొద్దిగా ప్రారంభించిన కృషి అచిరకాలంలోనే చెప్పుకోతగ్గ స్థాయిని చేరుకుంటుంది. అసలు ప్రారంభించడం జరిగితే (వాయిదా వేసే మనస్తత్వంనుండి బయటపడి తొలి అడుగు వేసినపుడు) తరువాతతరువాత ఎక్కువ చేయడం సాధ్యపడు తుంది. మనం సాధించాలనుకున్న మంచి పనిని తక్షణమే మొదలు పెట్టగలగడం ముఖ్యం. ప్రతిరోజూ క్రమం తప్పకుండా కొంచెంగానైనా, పట్టు వదలకుండా వెంటనే ప్రారంభించి కొద్దిగానైనా ముందడుగు వేయడానికి మధ్య ఉన్న వ్యత్యాసం సుస్పష్టం. మనం స్వీయ క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలి కానీ, క్రమశిక్షణా రాహిత్యాన్ని కాదు. ❐

ఇస్మార్ట్ శంకర్ ప్రారంభం

ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాద్ కలయికలో వస్తున్న తొలి చిత్రం బుధవారం అధికారికంగా ప్రారంభమైంది..ఈచిత్రానికి హీరోయిన్ చార్మి తొలి క్లాప్ ఇచ్చారు.. తొలిసన్నివేశాన్ని హీరోపై చిత్రీకరించారు.. స్రవంతి రవికిషోర్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. ఈసినిమాలో రామ్ సరికొత్త లుక్‌లో కన్పించనున్నాడు.. గురువారం నుంచి



రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనుంది.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈసినిమాకు మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. రాజ్‌తోట సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.. ఈసినిమాలోపునీత్ ఇస్సార్, సత్యదేవ్, మిలింద్ గునాజీ ఆశిష్ విద్యార్థి గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్నారు. పూరి జగన్నాధ్ టాకీస్, పూరీ కనెక్ట్స్ పతాకాలపై పూరీ జగన్నాద్, చార్మిసంయుక్తంగా నిర్మిస్తున్న ఈసినిమాను మే నెలలో విడుదలచేసేందుకు సన్నాహాలుచేస్తున్నారు.

వచ్చేనెల్లో 'యాత్ర'



వైఎస్ జీవితం ఆధారంగా 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ అత్యంత భారీ వ్యయంతో, ఎంతోప్రతిష్టాత్మకంగా రూపొందించిన చిత్రం యాత్రం. మళయాళ స్టార్ మమ్ముట్టి ప్రధానపాత్రలో నటించారు.. ఈచిత్రానికి శివ మేక సమర్పకుడు.. ఎపి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంతో ఈచిత్రాన్ని ఫిబ్రవరి 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు. తెలుగుతోపాటు తమిళ, మలయాళంలో కూడ యాత్ర చిత్రాన్ని అనే రోజున విడుదల చేయనునానరు.. నిర్మాతలు విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి మాట్లాడారు.. మహానాయకుడు వైఎస్ జీవితంలో అతి ముఖ్యమైన పాదయాత్ర ఘట్టాన్ని మెయిన్‌గా తీసుకుని యాత్ర చిత్రాన్ని రూపొందించామన్నారు. ఈచిత్రంలో మమ్ముట్టి వైఎస్ పాత్రలో పరకాయ ప్రవేశం చేశారని చెప్పవచ్చు అని అన్నారు..



అఖిల్ అక్కినేని హీరోగా శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర ఎల్‌ఎల్‌పి పతాకంపై తొలిప్రేమ ఫేం వెంకీ అట్లూరి దర్శకత్వంలోభారీనిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ నిర్మించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ మజ్ను. ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని రిపబ్లిక్ డే సందర్భంగా ఒకరోజుముందు జనవరి 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా అఖిల్ అక్కినేనితో ఇంటర్వ్యూ విశేషాలు.. ఆయన మాటల్లోనే.


మజ్ను టైటిల్ మా ఫ్యామిలీకి కలిసొచ్చింది

వెంకీ స్క్రిప్టు చెప్పినపుడు నాన్నకు నచ్చుతుందో లేదో తెలియదు ..అయితే అప్పటికే ఓ సినిమా కమిట్ అయ్యాను.. ఏడాదిన్నర సమయం పడుతుంది.. ఆలోపు మరైదేనా సినిమా చేసుకుంటే చేసుకోమని వెంకీకి చెప్పాను..తను కూడ ఏడాదిన్నర పాటు ఖాళీగా ఉండటం ఎందుకు ? మరో సినిమా చేసుకుంటాను అని చెప్పాడు.. అయితే ఈస్క్రిప్టు మాత్రం నా కోసం పక్కన పెడతానని చెప్పాడు.. అన్నట్టుగానే పక్కన పెట్టాడు. క్యారెక్టర్ బేస్డ్ స్క్రిప్టుకావటంతోనాకు వినగానే నచ్చేసింది.. నేను చేసిన నా రెండు సినిమాల్లోని క్యారెక్టర్‌కుకంప్లీట్ అపోజిట్ కావటంతో నచ్చింది.. ఈసినిమాలో లవ్‌స్టోరీ కాస్త సినిమా కథ స్టార్ట్ అయిన తర్వాత స్టార్ట్ అవుతుంది.. ముందు అంతా ఫ్యామిలీ ఎమోషన్స్ ఉంటాయి.. విక్కీ అనే క్యారెక్టర్‌ను రిజిస్టర్ చేయటానికి ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్ అవసరం కాబట్టి క్యారెక్టర్ రిజిస్టర్ అయిన తర్వాత కథలోకి వెళతాం.. నటుడిగా నాకు ఛాలెంజింగ్‌గా అన్పిస్తుంది. నటుడిగా నేను ఎంట్రీ ఇచ్చినపుడు భారీ అంచనాలుండటం, ప్రెషర్ నా శత్రువులుగా మారాయి..నేను ఆ విషయాన్ని నిజాయితీగా ఒప్పుకుంటాను.. అందుకనే నేను అంచనాలను రీచ్ కావటానికి ప్రయత్నించటం లేదు.. నేను నచ్చిన సినిమాలు చేయటానికి ప్రాముఖ్యత ఇస్తున్నాను. అదే ఒకేసారి కాకుండా ఒక్కొక్క మెట్టుగా ముందుకు వెళ్తున్నాను. గత రెండు చిత్రాలు చాలా అనుభవాన్ని ఇచ్చాయి.. నా తొలిచిత్రం డిజాస్టర్ అయ్యింది.. డిజాస్టర్స్ నుంచి స్టార్ హీరోలు కూడ అంత త్వరగా బయటపడలేరు..అలాంటి ఒక కొత్త నటుడిగా నేను దాన్ని అధిగమించి, హలో సినిమా చేశాను.. హలో సినిమా తో నాలో కాన్ఫిడెంట్ పెరిగింది. మిస్టర్‌మజ్ను విష యానికొస్తే.. ఇది ఎంటర్‌టైనింగ్ మూవీ..ఫ్యామిలీ ఎమోషన్స్ ఉంటాయి. ఎంటర్‌టైనింగ్ సినిమాలకుమంచి ఆదరణ ఉంటాయి... ఓ క్లాసిక్ సినిమాను బేస్ చేసుకుని వెంకీ నేటి స్టైల్‌కు తగ్గట్టు మార్చి రాశారు.. త్రివిక్రమ్‌గారి సినిమాలను చూసి ఇన్‌స్పైర్ అయిన వెంకీ సన్నివేశాలను ఎక్కడా కాపీ కొట్టలేదు.. ఇన్‌స్పిరేషన్‌తో రాసుకున్నాడు. వెంకీ నాకు పదేళ్లుగా తెలుసు.. అయితేమూడేళ్లుగా తనతోఎక్కువగా జర్నీచేశాను.. ఇపుడు తను క్లోజ్ ఫ్రెండ్‌గా మారాడు.. ఈసినిమా పరంగా వెంకీ నన్నుకొత్తగా చూపించే ప్రయత్నం చేశాడు..సినిమా సెట్స్‌కు వెళ్లటానికి ముందు వెంకీ, నేను మాట్లాడుకున్నాం... చిన్నచిన్న విషయాలుకూడ తన కేర్ తీసుకుని చేశాడు.. షూటింగ్ సమయాల్లో ఇద్దరం డిస్కస్ చేసుకునేవాళ్లం.. సాధారణంగా మజ్ను అంటే ట్రాజిక్ ఆలోచనలు వచ్చేస్తాయి.. ఇక్కడ ట్రాజిక్ విషయాలు ఉండవు..

యంగ్ పర్సన్ గురించి చెబుతున్నాం.. కాబట్టి మిస్టర్ మజ్ను అనే టైటిల్‌నుపెట్టాం... అతను అమ్మాయిలను ప్రేమిస్తాడు..అమ్మాయిలు అతన్ని ప్రేమిస్తారు.. ప్లేబోయ్ లాంటి కుర్రాడు లవర్‌బోయ్‌గా ఎలా మారాడనేది కథ..ప్రస్తుతానికి నేను సింగిల్ రెడీ టు మింగిల్... ఈసినిమాకు బాయ్స్ విల్‌బి బాయ్స్ అనే క్యాప్షన్ పెట్టటానికి కారణం.. తెలుసుకోవటానికి సినిమా చూడాల్సిందే.. దానికి న్యాయం చేసేలా రెండు, మూడు చిన్న ట్విస్టులుంటాయి..

వెంకీ తొలిప్రేమ తర్వాత మా స్క్రిప్టులో ఎలాంటి మార్పులేవు.. లొకేషన్ పరంగా అమెరికా నుండి లండన్‌కు మార్చాం అంతే..

స్క్రిప్టు స్టేజ్‌లో నాన్నగారు వింటారు..అలాగే ఈ కథనుకూడ విన్నారు. ఆయనకేమైనా డౌట్ అన్పిస్తే చేంజస్ చేసుకోమని సలహాలు మాత్రమే ఇస్తారు. ఈసినిమా సమయంలో కూడ ఓ సీన్ దగ్గర ఆయనకు చిన్నడౌట్ వచ్చింది.. దాన్ని ఆయన



స్క్రిప్టు స్టేజ్‌లో నాన్నగారు వింటారు..అలాగే ఈ కథనుకూడ విన్నారు. ఆయనకేమైనా డౌట్ అన్పిస్తే చేంజస్ చేసుకోమని సలహాలు మాత్రమే ఇస్తారు.ఈసినిమా సమయంలో కూడ ఓ సీన్ దగ్గర ఆయనకు చిన్నడౌట్ వచ్చింది.. దాన్ని ఆయన చెప్పారు..

చెప్పారు.. లింక్ రావటం లేదని అప్పటికే నాకు, వెంకీ కూడ అన్పించటంతో చిన్న సీన్‌ను రీ షూట్ చేశాం.. సాధారణంగాసినిమాతో మేం ఎక్కువగా ట్రావెల్ చేయటం వల్ల సినిమాను ఎక్కువగా ప్రేమించేస్తాం.. దానివల్ల డిస్‌కనెక్ట్‌గా ఉండే వ్యక్తికి సినిమా చూపిస్తే దానిలో లోటుపాట్లు తెలుస్తాయి కదా..అందుకనే నాన్నగారికి సినిమా చూపించాం.. బివిఎస్‌ఎన్‌ప్రసాద్‌గారి చుట్టూ హ్యాపీనెస్‌తో కూడిన ఒరా ఉంటుంది.. నేను ఆయనతో ఎప్పుడూ మా తాతగారితో సినిమాచేశారు.. ఇపుడు నాతో సినిమా చేస్తున్నారు..నాకుచాలా గర్వంగా ఉంది అనేవాడిని.. బాపినీడు ఎప్పుడు బ్యాక్‌ఎండ్‌లో ఉంటారు..

చరణ్ వినయవిధేయ రామ చిత్రీకరణలో మా సినిమా సెట్‌కు వచ్చి సాంగ్‌చూశారు.. చాలా అప్రిషియేట్ చేశారు..అలాగే తారక్‌ను చూసి నాన్న మాస్ నేర్చుకోమని అన్నాడు.. అదెలాగో ఆయన్నే అడగాలి.. ఒకటిరెండు మల్టీస్టారర్స్ చేయమని అడిగారు కానీ నాకు ఆసక్తిగా అన్పించలేదు.. ఇంట్రాస్టింగ్ స్క్రిప్టు వచ్చినపుడు తప్పకుండా చేస్తాను.. నాకు ఎక్స్ పెండబుల్స్ తరహా మల్టీస్టారర్ చేయాలని ఉంది. ఆరేడు మంది స్టార్స్ కలిసి సినిమా చేసేటపుడు ఆ ఎన్విరాన్‌మెంట్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.



ప్రియా వారియర్.. నటించిన ఒరు ఆడార్ లవ్.. చిత్రం తెలుగులో లవర్స్‌డే పేరుతో విడుదలకు సిద్ధమైంది.. మలయాళంలో క్రేజీ డైరెక్టర్ ఒమర్ లులు దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని నిర్మాతలు ఎ.గురురాజ్, సిహెచ్ వినోద్‌రెడ్డి సుఖీభవ బ్యానర్‌పై ప్రేమికుల దినోత్సవం ఫిబ్రవరి 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా ప్రియా ప్రకాష్‌వారియర్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.

సోషల్ మీడియాతో నాకు చాలా మంచే జరిగింది...

వింకింగ్ గర్ల్ అనే ట్యాగ్ రావటం కచ్చితంగా నాకు చాలా హెల్ప్అయ్యింది... మంచి పాపులారిటీ, గుర్తింపును తెచ్చిపెట్టింది..అయితే ఆ పాపులారిటీ దాటి ఎదగాలనుకుంటున్నాను. నాకు మా ఫ్యామిలీ సభ్యులకు అంత పేరు రావటం కొత్తగానే ఉంది.. నాకు ఆ సమయంలో సెల్‌ఫోన్స్ కూడ ఇవ్వలేదు.. నేను బోర్డింగ్ స్కూల్‌లో చదువుకోవటం లేదు.. కాలేజీకి వెళ్తున్నాను.. కొన్ని రోజులు వరకు ఇంట్లో వాళ్లు నన్ను బయటకు కూడ పంపలేదు.. అమ్మానాన్న కాస్తటెన్షన్ పడ్డారుకూడ.. మీడియా వ్యక్తులునేరుగా ఇంటికి వచ్చికలిసేవారు..వారికి ఇంటర్వ్యూలు ఇచ్చేదాన్ని.. చాలా బయటి వాళ్లు వచ్చిమా నాన్నగారికి నేను ఇంట్లో ఉన్నానా కలవటానికి కుదురుతుందా ..అనిఅడిగేవారట.. ఆ సమయంలో నాన్న నేను ఇంట్లో లేను అని బయట ఉన్నానని చెప్పేవారు.. సోషల్ మీడియా వల్ల పాజిటివ్ ఉంది.. నెగిటివ్ కూడ ఉంది.. నా వరకు చూస్తే సోషల్ మీడియా వల్ల మంచే జరిగింది.. ఒరిజినల్ సినిమాలో సాంగ్ వైరల్ అయ్యింది.. లక్షల మంది వ్యక్తులు ఆ సాంగ్‌నుచూశారు.. నాకు తెలిసి, సోషల్ మీడియా లేకుంటే అంత పేరువచ్చేది కాదు..

ఒరు ఆడార్ లవ్ సినిమా కారణంగా వచ్చినక్రేజ్‌తో నాకు తెలుగు సహా ఇతర సినీరంగాల నుంచి అవకాశాలు వచ్చాయి.. నేను కొన్నింటిని అంగీకరించినట్టు వచ్చిన ప్రచారంలో నిజం లేదు.. ఎందుకంటే ఏడాదిపాటు ఒరు ఆడార్ లవ్‌స్టోరీ సినిమాతో బిజీగా ఉన్నాం.. ముందుగా మేం సాంగ్ మాత్రమే సూట్ చేశాం.. అదిరిలీజైంది.. మంచిపేరు వచ్చింది.. అప్పటికీ సినిమా ఇంకా చిత్రీకరించలేదు..ఈసినిమాకుకమిట్ అవ్వటం వల్ల నేను ఇతర సినిమాల్లో నటించలేనని చెప్పానే తప్ప.. రెమ్యూనరేషన్ మరేదో కారణంకాదు..

అవకాశాలు ఎన్నివచ్చాయంటే.. ఇన్నిఅని కచ్చితంగా చెప్పలేను.. కానీ బాగానే అవకాశాలు వచ్చాయి.. ఇపుడుకూడ అవకాశాలు వస్తున్నాయి.. చర్చలుజరుగుతున్నాయి.. తెలుగు విషయానికొస్తే.. ఒరు ఆడార్ లవ్ తర్వాత బన్నిగారితో నటించే అవకాశం వచ్చింది..కానీ ఒరు ఆడార్ కమిట్‌మెంట్‌లో ఉండటం వల్ల చేయలేకపోయాను. కథలను నేనే వింటాను.. నా పాత్ర గురించి కథ గురించి నాన్నగారితో డిస్కస్ చేస్తాను.. నిర్ణయం నాదేఉంటుంది

రణవీర్ సింగ్‌తో సింబా సినిమాలో నటించే అవకాశం వచ్చిందని రూమర్లు వచ్చాయి.. అలాగే శ్రీదేవి బంగ్లా సినిమాకు సంబంధించి నాకు లీగల్ నోటీసులువచ్చాయంటూ పుకార్లు వచ్చాయి.. నా సినిమాకు సంబంధించి కాంట్రవర్సీ ఉండాలని అనుకోను.. ఒకవేళ మీరన్నట్టు ఏదైనా ఉంటే డైరెక్టర్, నిర్మాతలకు సంబంధించింది.. నా వరకు నా పాత్ర నేను ఎలా చేశాననే చూసుకుంటాను..టైటిల్ టీజర్‌లో ఉన్న ఎలిమెంట్స్,డైరెక్టర్‌క్రియేటివిటీకారణంగా శ్రీదేవిగారి సినిమా అనే పుకార్లు వచ్చాయి.. సినిమాచూస్తే కానీ అసలు విషయం తెలియదుకదా.. స్క్రిప్టు విన్నాపుడు చాలా బాగా అన్పించింది.. లేడీ ఓరియెంటెడ్ సినిమా కాబట్టి ఆ సినిమాను ఒప్పుకున్నాను.

నేను మలయాళీ అమ్మాయిని.. అయినా నాకు నార్త్ ఇండియా,హైదరాబాద్ ఇలా చాలా ప్రాంతాల్లో అభిమానులున్నారు.. అలాంటి సందర్భాల్లో నా అభిమానులకు, ఫాలోవర్స్‌ను కలుసుకునేలా చేసేది సోషల్ మీడియానే.. అదీగాక నా సోషల్ అకౌంట్ ను యాక్టివ్‌గా ఉంచుకోవాలనుకుంటాను.. కాబట్టి వాటిలో ఫొటోలు, వీడియోలు ,మెసేజ్‌లు పోస్ట్‌చేస్తుంటాను.

ఒక నటిగా చాలా విషయాలను సాధించాలనుకుంటున్నాను.. నటిగా నన్ను నేను ప్రూవ్ చేసుకోవాలి. పర్టిక్యులర్‌గా ఉన్న ట్యాగ్స్‌ను దాటి ఎదగాలనుకుంటున్నాను.. అంతే తప్ప ఒత్తిడిగా భావించటం లేదు.

ఒరు ఆడార్ లవ్‌లో కన్ను గీటే సీన్‌ను వన్‌టేక్‌లో చేశాను.. ప్రత్యేకంగా ప్రాక్టీసు చేయలేదు. నా కుటుంబంలో ఎవరికీ సినిమాలతో సంబంధం లేదు.. చిన్నప్పటి నుంచి సినిమాలను ఎక్కువగా చూస్తుండేదాన్ని.. సినిమాలకు సంబంధించిన విషయాలను తెలుసుకునేదాన్ని.. ఓ సందర్భంలో నేనుఎందుకు సినిమాల్లో నటించకూడదు అన్పించింది.

నా స్నేహితులు నాతో ఎప్పటిలాగానేఉంటున్నారు..నేను స్టేజ్ పెర్ఫామెన్స్‌కు వెళ్లినపుడు వాళ్లనుండి వచ్చే ఆదరణే పెద్ద సపోర్ట్‌గా భావిస్తుంటాను.. నేను స్నేహితులతో కలిసి బయటకు వెళ్లటాన్ని ఇష్టపడతాను..మధ్యలో నన్నుకొన్ని రోజులు బయటకు పంపించలేదు.. కానీ.. మళ్లీ స్నేహితులతో కలిసి బయటకు వెళ్లటంస్టార్ట్‌చేశాను.


ఒరు ఆడార్‌లవ్ నాలుగుదక్షినాది భాషల్లో ఒకేసారి ఫిబ్రవరి 14న విడుదలఅవుతున్న మలయాళ సినిమా ..సినిమాపై మంచి అంచనాలున్నాయి.. సినిమాలో ఆరు పాటలుంటాయి..అందరంకొత్తవాళ్లే.. మా బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చాం.. ఎంటర్‌టైనింగ్‌గా ఉండే సినిమా .స్కూల్ లైఫ్‌లో జీవితం గురించిచెప్పే సినిమా ఇది.

నేను మలయాళీ అమ్మాయిని.. అయినా నాకు నార్త్ ఇండియా,హైదరాబాద్ ఇలా చాలా ప్రాంతాల్లో అభిమానులున్నారు.. అలాంటి సందర్భాల్లో నా అభిమానులకు, ఫాలోవర్స్‌ను కలుసుకునేలా చేసేది సోషల్ మీడియానే.. అదీగాక నా సోషల్ అకౌంట్ ను యాక్టివ్‌గా ఉంచుకోవాలను కుంటాను.. కాబట్టి వాటిలో ఫొటోలు, వీడియోలు ,మెసేజ్‌లు పోస్ట్‌చేస్తుంటాను.



నాకు ఒరు ఆడార్ లవ్ పాటకు సంబంధించి ఎంతో హైప్ వచ్చింది. మరోపక్క విమర్శలు కూడ వచ్చాయి.. ముందు ఇదేంటిలా అని అనుకున్నాను కూడ... కొంతమందైతే కేసులు పెట్టారు..కొందరు ఆపాటలో నటించొద్దు అని కూడ అన్నారు.. అయితే ఇవన్నీ సినిమాలో భాగమేనని అర్ధమైంది.. నన్ను చూపించి సినిమా ప్రమోషన్స్ జరుగుతున్నాయి.. అందువల్లే నేనేమీ టెన్షన్ పడటం లేదు.. సినిమాల్లో మంచిపేరు తెచ్చుకోవాలని కలలుకన్నాను.. ఇపుడు ఆ కలల్లో ఉంటున్నాను.. ప్రతి సెకండ్ చరిష్‌ను ఎంజాయ్ చేస్తున్నాను..నా తొలిసినిమాతోనే చాలా విషయాలు నేర్చుకున్నానని అన్పించింది. అల్లు అర్జున్ పెద్ద స్టార్.. ఆయన మా ఆడియో లాంచ్‌కు రావటం చాలా ఆనందంగా ఉంది.. ఆయన మా వీడియోస్ చూసి అభినందించారు.. ఆయనకొడుకు చేసినగన్‌షాట్ సీన్ నేను కూడ చూసి ఎంజాయ్ చేశాను.. ఆయన్ని నేరుగా కలుసుకోవటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను..తదుపరి చిత్రాల గురించి ఇపుడేచెప్పలేను.. శ్రీదేవి బంగ్లా లో నటిస్తున్నాను.. ఇతర భాషా చిత్రాల్లో కూడ నటిస్తున్నాను.. ఆ వివరాలను రివీల్ చేయలేను.

స్నేహానికి సహజీవనానికి డిఫరెన్స్...



కొత్తగా మా ప్రయాణం కొత్త పంథా ప్రేమకథతో రూపొందుతోంది.. ఫ్రాంక్‌గా ఉంటే వచ్చే చిక్కుల గురించి చెప్పనక్కర్లేదు.. అలా ఉండే కుర్రాడు ఓ అమ్మాయి విషయంలోనూ సూటిగా ఉంటే ఆ తర్వాత ఎదురైన పరిణామాలేంటి? అన్నదే ఈసినిమా అని చెబుతున్నారు ప్రియాంత్ . ఈ నవతరం హీరో నటించిన చిత్రం కొత్తగా మా ప్రయాణం. ప్రియాంత్‌ను హీరోగా పరిచయం చేస్తూ నిశ్చయ్ ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతోంది.. యామిని భాస్కర్ హీరోయిన్.. ఈ వర్షం సాక్షిగా ఫేం రమణ ఈచిత్రానికి దర్శకత్వం వహించాను. ఇటీవలే టీజర్ రిలీజై ఆకట్టుకుంది.. టీజర్ ఆద్యంతం ఫన్, లవ్, యాక్షన్ ఎంటర్ టైన్‌మెంట్ మెప్పించాయి..



న్యూ ఫొటో లుక్: అద్వైతీ శెట్టి



నాడి

వార్త, విజయవాడ, గురువారం 24 జనవరి 2019

మృతకణాలను తొలగించే బొప్పాయి



చర్మం ముడతలు పడకుండా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాం. అలాకాకుండా కొంతకాలం ఈ పదార్థాలు వాడితే చర్మం ముడతలు పడటం, మెరుపు తగ్గడం వంటి సమస్యల్ని అదుపులో ఉంచవచ్చు. బొప్పాలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ చర్మం సాగేగుణాన్ని కోల్పోకుండా చేస్తాయి. ముడతల ప్రభావాన్ని కూడా చాలావరకు తగ్గిస్తుంది. బొప్పాయి నుంచి లభించే ఎ,సి,కె,విటమిన్‌లు, కాల్షియం, పొటాషియం, ఫాస్పరస్ వంటివన్నీ శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను బయటకు పంపిస్తాయి. దీన్ని రోజూ తినడం వల్ల మృతకణాలు పోవడమే కాకుండా చర్మం కూడ మెరుస్తుంది. పాలకూరలో ఎ,సి,ఈ, కె విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, ల్యూటెన్ వంటివి ఉంటాయి. ఇందులోని విటమిన్ సి కొలాజిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. దాంతో చర్మం మృదువుగా మారుతుంది. పాలకూరలోని విటమిన్‌ఎ జుట్టు ఆరోగ్యానికి తోడ్పడుతుంది. కాబట్టి పాలకూరను పప్పులోనే కాదు, సలాడ్‌లో, ఇతర పదార్థాల్లో వేసుకోవడం అలవాటు చేసుకోవాలి. నట్స్‌లో విటమిన్ ఈ ఉంటుంది. ఇది చర్మానికి అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా చేస్తుంది. వాల్‌నట్లలోని ఒమెగా త్రీ ఫ్యాటి ఆమ్లాలు చర్మకణాలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఎండ నుంచి చర్మాన్ని కాపాడతాయి. వీటిని నానబెట్టి మాత్రమే సలాడ్‌గాను తీసుకోవచ్చు. చిలగడదుంపలోని విటమిన్ ఎ చర్మం సాగే గుణం కోల్పోకుండా చేస్తుంది. అలాగే చర్మ కణాలు ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతుంది. చర్మం నవయౌవనంగా మారుతుంది. చిలగడదుంపలో సి, ఈ విటమిన్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మాన్ని కాపాడతాయి. దానిమ్మగింజల్లోని విటమిన్ సితో పాటు ఇతర యాంటిఆక్సిడెంట్లు కొలాజిన్ ఉత్పత్తికి తోడ్పడి చర్మాన్ని ఆరోగ్యంగా, తాజాగా ఉంచుతాయి దాన్నిగింజలను నేరుగానే కాకుండా రసంగా, సలాడ్‌లలో, పెరుగన్నంతో కూడా తీసుకోవచ్చు.

మంచి నిద్రకు..



రాత్రిపూట సరిగా ఆహారం తీసుకోకపోవడం వల్ల చాలా మందికి సరిగా నిద్రపట్టక ఇబ్బంది పడుతుంటారు. అలాంటివారు గోరువెచ్చని పాలు తాగాలని చెపుతుంటారు. పాలల్లో శరీరం స్వయంగా తయారు చేసుకోని ట్రిప్టోఫాన్ అనే అమైనోఆమ్లం ఉంటుంది. ఇది సెరటోనినే అనే హార్మోన్‌ను ప్రేరేపిస్తుంది. ఆ సెరటోనినే మెలటోనిన్‌గా మారి, మంచి నిద్రపట్టేలా చేస్తుంది. బాదంలోని పోషకాలూ నిద్ర పట్టడానికి కారణమయ్యే మెలటోనిన్ హార్మోన్‌శాతాన్ని పెంచేందుకు దోహదపడతాయి. అరటిపండ్లలో ట్రిప్టోఫాన్, మెగ్నీషియం వంటి పోషకాల శాతం ఎక్కువ. ఈ రెండూ కూడా నిద్రకు కారణమయ్యే మెలటోనిన్ స్రావాన్ని పెంచుతాయి. పైగా అరటిపండులో అధికశాతం పిండిపదార్థాలే కాబట్టి ఇది తినడం వల్ల పొట్టనిండుగా అనిపిస్తుంది. తేనెలోనూ ట్రిప్టోఫాన్ శాతం ఎక్కువ. అందుకే నిద్రపోయేటప్పుడు టేబుల్‌స్పూన్ తేనె తాగినా మేలే.

థైరాయిడ్‌కు మునగాకు!



శరీర పనితీరుపై హార్మోన్ల ప్రభావం చాలానే ఉంటుంది. ముఖ్యంగా గొంతుభాగంలో ఉండే థైరాయిడ్ గ్రంథి పనితీరులో తేడాల వల్ల థైరాయిడ్ సమస్య ఎదురవుతుంది. ఇది రెండు రకాలుగా ఉంటుంది. అందులో ఒకటి హైపోథైరాయిడిజం. ఈ మధ్య ఈ సమస్య చాలా మందిలో వస్తున్నది. దీన్ని అదుపులో పెట్టాలంటే డాక్టర్లు ఇచ్చే మాత్రలతో పాటు ఆహారపరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నీరసం, అలసట. మానసికంగా కుంగిపోవడం, బరువు పెరగడం, చల్లదనం భరించలేకపోవడం, అతి నిద్ర, బద్ధకం, జుట్టురాలిపోవడం, చర్మం పొడిబారడం, కండరాల నొప్పులు, ఏకాగ్రత లోపించడం వంటివి హైపో థైరాయిడిజం లక్షణాలు ఇది ఆటో ఇమ్యూన్ సమస్య. అయొడిన్ లోపం, ఒత్తిడి, జీవనవిధానంలో లోపాలు వంటివి కొన్ని కారణాలు. కొంత మందిలో ఇది కారణమని కూడా చెప్పలేం. ఈ సమస్యను అదుపులో ఉంచాలంటే థైరాయిడ్ గ్రంథి పనితీరును ఇబ్బంది పెట్టే పదార్థాలను తగ్గించాలి. క్యాబేజీ, కాలీఫ్లవర్, పాలకూర, ముల్లంగి, సోయాబీన్స్, బేరికాయ, స్ట్రాబెర్రీస్‌ను తినగడం తగ్గించాలి. యోగాసనాల్లో మత్స్య, భుజంగ, బ్రహ్మముద్రి సింహాసనం, జిహముద్ర, అలాగే ఉజ్జయీ ప్రాణాయామం చేయడం వల్ల ప్రయోజనం ఉంటుంది. హైపోథైరాయిడిజం సమస్యకు మునగాకు పప్పు లేదా పచ్చడిని రోజూ తినాలి. గ్లాసు నీటిలో గుప్పెడు మునగాకుల్ని కషాయంగా కాచుకుని ప్రతి రోజూ తీసుకుంటే కూడా థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. శొంఠి కొమ్ములను కొద్దిగా నేతిలో వేయించి, చల్లారిన తరువాత చూర్ణంలా చేసుకోవాలి. అన్నం తినేటప్పుడు మొదటి ముద్దలో అరచెంచా శొంఠిపొడి, నెయ్యి కలిపి తినాలి. లేదా శొంఠిపొడితో కషాయం కాచుకుని రోజూ తీసుకోవచ్చు. శుద్ధ గుగ్గుల చూర్ణం గోరువెచ్చటి నీటితో కలిపి తీసుకున్నా మార్పు ఉంటుంది.

రచనలు పంపండి:

వైద్యం, ఆరోగ్యం, వివిధ చికిత్సా విధానాలు, యోగా, నిత్యజీవితంలో పనికివచ్చే చిట్కాలు, సంబంధిత రచనలు 'నాడి' శీర్షికకు పంపండి.

చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com

రక్తహీనతకు ఆకుకూరలు

రక్తహీనత ఉన్నవారు మందులు వడితే సరిపోదు, ఆహార అవాట్లు మార్చుకోవాలి. ఆకుకూరలకు, పండ్లకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. మాంసం, చేపలు, గుడ్లు వంటివి ప్రణాళిక ప్రకారం తీసుకోవాలి తద్వారా తగినన్ని పోషకాలు అందుతాయని నిపుణులు చెపుతున్నారు. ఇనుము, ఫోలిక్ ఆమ్లం, విటమిన్ సి, విటమిన్ బి12 ఉన్న పోషకాహారం తీసుకోకపోతే హిమోగ్లోమిన్ స్థాయి తగ్గే అవకాశం ఉంటుంది. అందువల్ల తీవ్రమైన అలసట, శక్తి లేకపోవడం, జుట్టు రాలిపోవడం, చలిగా అనిపించడం, తరచూ ఇన్‌ఫెక్షన్లకు గురికావలసి వస్తుంది. ఆకుకూరలను ఆహారంలో భాగంగా చేసుకోవాలి. వీటిలో ఐరన్ అధికంగా ఉంటుంది. శరీరానికి కావాల్సిన సూక్ష్మ, స్థూలపోషకాలు, విటమిన్లు, ఇతర పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. పాలకూర, గోంగూర, కొత్తిమీర, పుదీనా, బచ్చలికూర, తోటకూరవంటివి తీసుకోవాలి. పాలకూరలో క్యాల్షియం, విటమిన్ ఎ, బి9, సి, ఐరన్, పీచుపదార్థాలు బీటాకెరోటిన్‌లు ఉన్నాయి. అరకప్పుడు ఉడికించిన పాలకూరలో 3.2 మిల్లీగ్రాముల ఇనుము ఉంటుంది. గ్రీన్‌సలాడ్‌గా తీసుకుంటే 20 శాతం ఐరన్ శరీరంలోకి చేరినట్లే. గోంగూరలో ఐరన్ ఎక్కువ. ఇది ఎర్రరక్తకణాల ఉత్పత్తిని పెంచుతుంది. కాల్షియం, పొటాషియం, ఫాస్పరస్, మెగ్నీషియం లభిస్తాయి. 100 గ్రాముల పుదీనాలో 15. 6 గ్రాముల ఐరన్, 100 గ్రాముల కొత్తిమీరలో 1.42 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. అరకప్పు పుదీనాలో 30 నుండి 60 శాతం ఐరన్ లభిస్తుంది.



పనసలో క్యాలరీలు తక్కువ

పనసపండులోని నిగనిగలాడే తొనలు ఎవరికైనా నోరూరిస్తాయి. పనస చెట్టు తక్కువ నీళ్లతో పెరుగుతుంది. ఎంత ఉష్ణోగ్రతనైనా తట్టుకుంటుంది. పనసలో పోషకాలకు కొదవ లేదు. ఇందులో నీటిశాతం ఎక్కువ. ఫైబర్ పుష్కలం. రక్తపోటును అదుపులో ఉంచే పొటిషియం, కాల్షియం పాళ్లు ఎక్కువ. అలాగే విటమిన్ సి కూడా లభిస్తుంది. ముఖ్యంగా పనస పొట్టుతో చేసిన వంటకాలు ఎంత తిన్నా కొవ్వు పట్టదు. మిగతా రుచులతో పోలిస్తే క్యాలరీలు చాలా తక్కువ. బరువు పెరుగుతామన్న భయం లేకుండా పనసవంటల్ని




ఆరగించేయవచ్చు. మాంసాహారులకు ఇంట్లో కొవ్వు చేరడం, బరువు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఆ ఇబ్బందిలేకుండా పనస ముక్కల్ని తినవచ్చు.

శరీరానికి మేలు చేసే ఆహారం

అన్ని విధాలుగా పుష్టినిచ్చే ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో.. తీసుకునే ఆహారం ద్వారా శరీరానికి ఎంత మేలు లేదా కీడు జరుగుతుందో తెలుసుకోవడమూ అంతే ముఖ్యం. గ్రామీణ ప్రాంతాల్లో సగానికిపైగా జనాభా రక్తహీనతతో బాధపడుతున్నట్లు ఐఎఫ్‌సీటీ సర్వేలో తేలింది. దేశంలో ఆహార పదార్థాల్లోని పోషకాంశాల మోతాదును అంచనా కట్టి దాదాపు 45 ఏళ్లు గడిచిపోయాయి. ఆహారపు అలవాట్లు, వ్యవసాయ పద్ధతులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల రాక నేపథ్యంలో ఇటీవల సమగ్ర అధ్యయనాన్ని చేపట్టారు. ఇందుకు దేశం మొత్తాన్ని నైసర్గిక, వాతావరణ పరిస్థితుల ఆధారంగా ఆరు ప్రాంతాలుగా విభజించింది. ఈ ప్రాంతాల నుంచి 526 రకాల ఆహార పదార్థాలు (బియ్యం, గోధుమలు మొదలుకొని రకరకాల ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, చేపలు, మాంసం తదితరాలు) సేకరించి విశ్లేషించింది. కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లు, పీచుపదార్థం, విటమిన్లు, ఖనిజాలు, కొవ్వు పదార్థాలు వంటి 12 స్థూలాంశాల్లో, విటమిన్ డి, పాలిఫినాల్స్, కాల్షియం, మెగ్నీషియం, రైబోఫ్లెవిన్ వంటి వందకుపైగా సూక్ష్మాంశాల మోతాదును నిశితంగా పరిశీలించింది. వీటన్నింటితో ఇండియన్ ఫుడ్ కాంపోజిషన్ టేబుల్‌ను రూపొందించింది. మధుమేహం, రక్తపోటుతో పాటు అనేక రకాల వ్యాధుల నియంత్రణ, కొన్నింటి చికిత్సలోనూ ఆహారం కీలకపాత్ర పోషిస్తుందన్నది తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నివేదికకు ప్రాధాన్యం ఏర్పడింది. డైటీషియన్లు మొదలుకొని, ఆహార రంగంలో ఉన్నవారికి, పిల్లలు, మహిళలు ఇతరులకు పోషకాహారం అందించే ప్రభుత్వ సంస్థలకు, పరిశోధకులకు ఈ నివేదిక ఒక దిక్సూచిలా ఉండనుంది. తెల్లగా ఉన్న అన్నం తినటం మనలో చాలా మందికి అలవాటు. అయితే ఆరోగ్యం విషయానికి వచ్చేసరికి దీంతో పెద్దగా ప్రయోజనం లేదన్న వాదనలున్నాయి. దంపుడు బియ్యంలో అనేక సూక్ష్మపోషకాలు, బి విటమిన్లు ఉంటాయి. పాలిష్ చేసే క్రమంలో ఇవన్నీ పోతాయి. ఇదే పై పొరలో ఫేటేట్లు అనే రసాయనాలు కూడా ఉంటాయి. శరీరం ఇనుము, కాల్షియం వంటి వాటిని శోషించుకోకుండా ఇవి అడ్డుకుంటాయి. ఈ కారణంగానే బియ్యం పాలిషింగ్‌పై విస్తృత అధ్యయనం జరిగింది. ప్రస్తుతం చేస్తున్న పదిశాతం మిల్లింగ్ స్థానంలో ఎనిమిది శాతం చేస్తే చాలావరకూ సమస్యలను అధిగమించవచ్చని అధ్యయనంలో తేలింది. శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్ డి సూర్యరశ్మి ద్వారా మాత్రమే శరీరం తయారు చేసుకోగలదని, కొన్ని రకాల మాంసాహారాల్లోనూ లభిస్తుందని మనకు తెలుసు. అయితే ఈ విటమిన్ కాయగూరలు, ఆకు కూరలు, తిండిగింజల్లో ఎంత మోతాదులో ఉంటుందో విశ్లేషణ ద్వారా తేలింది.



ఫండ్ మేనేజర్లకు ఈ షేర్లపై ఆసక్తి



న్యూఢిల్లీ, జనవరి 23: గడచిన 2018 డిసెంబరు త్రైమాసికానికి ఫండ్ మేనేజర్లు దాదాపు 194 కంపెనీల్లో తమ ఇన్వెస్ట్‌మెంట్‌ను పెంచారు. వీటిలో చాలా వరకూ జనవరి 2018నాటికి 70శాతం పతనమయినవే ఉండడం విశేషం. ఒక స్టాక్ వరుసగా క్షీణతను చూస్తున్నప్పుడు ఈ షేరు ఎంచుకోవడంలో చాలా కష్టమైన విషయంగా కనబడుతోంది. మార్కెట్ల అస్థిరత, గ్లోబల్ పరిస్థితులు, డాలరుతో మారకంలో రూపాయి విలువ వంటి కారణాలతో కొన్ని మంచి షేర్లు కూడా పడుతూ ఉండొచ్చు. అలాంటి సమయంలోనే ఆయా షేర్లను దీర్ఘకాలిక దృష్టితో కొనడం మంచిదని ఫండ్ మేనేజర్లు అంటున్నారు. ఫండమెంటల్‌గా మంచి కంపెనీ, రానున్న రోజుల్లో భారీ లాభాలను సాధించవచ్చున షేర్ల మీద పెట్టుబడులు క్షేమం అని వారు పేర్కొంటున్నారు. కాగా గత డిసెంబరు క్వార్టర్ నాటికి పలు ఫండ్ మేనేజర్లు కొన్న స్టాక్స్‌లో అశోక్ బిల్డ్‌కాన్, ఎన్‌సిసి, కెఎన్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్, ఓరియంట్ సిమెంట్, డిక్సన్ టెక్నాలజీస్, అపోలో టైర్స్, ఎంఎం ఫోర్జింగ్, బిఇఎంఎల్, అహ్లువాలియా కాంట్రాక్టులు, సోలార్ ఇండస్ట్రీస్ వంటివి కూడా ఉన్నాయి. దీనికి విరుద్ధంగా ఫండ్ మేనేజర్లు కొన్ని కంపెనీల నుంచి తమ వాటాలను తగ్గించుకున్నారు. వాటిలో భారత్ ఫైనాన్షియల్, అతుల్, ఎంసిఎక్స్, దివీస్ లాబ్స్, అరబిందో ఫార్మా, సిఎల్ ఎక్యుకేట్, రేమండ్స్, మన్‌పసంద్ బేవరేజెస్, అరబింద్ వంటి మంచి కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే రిటైల్ ఇన్వెస్టర్లు ఎప్పుడూ ఫండ్ మేనేజర్ల పోర్ట్‌ఫోలియోను అనుసరించవద్దని, షేరులో ఇన్వెస్ట్ చేసి ముందు తమకు తాముగా సొంతంగా ఆయా షేర్ల మీద పరిశోధన చేయడం అత్యవసరం అని సలహానిస్తున్నారు మార్కెట్ విశ్లేషకులు. రిస్క్, ప్రొఫైల్, ఇన్వెస్ట్‌మెంట్ హారిజోన్, పోర్ట్‌ఫోలియో హోల్డింగ్స్ ప్రతి ఒక్క షేరుకు వేరువేరుగా ఉంటాయి. ఇది రిటైల్ ఇన్వెస్టర్ కచ్చితంగా పరిశీలించాల్సిన అంశమని ఎనలిస్టులు భావిస్తున్నారు. మ్యూచువల్ ఫండ్ మేనేజర్ల సంపద గత సంవత్సరం చాలా వరకూ తగ్గింది. గత డిసెంబరు 2018నాటికి మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ అసెట్స్ దాదాపు 23.4లక్షల కోట్ల నుంచి 22.8లక్షల కోట్లకు క్షీణించింది. సాధారణంగా మ్యూచువల్ ఫండ్స్ పెద్ద పెద్ద కంపెనీలు, బ్యాక్ గ్రౌండ్ బాగా ఉన్న కంపెనీల్లోనే పెట్టుబడులు పెడతాయి. కొన్ని సార్లు ఆ వ్యూహం ఫలించక పోవచ్చు. ఇక దేశీయంగా యువత, నెలవారీ వేతనం తీసుకునే సిబ్బంది తమ పొదుపు కోసం క్రమానుగత పెట్టుబడుల ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తారు వీరికి మార్కెట్ పరిజ్ఞానం తక్కువగా ఉంటుంది. ఫండ్ మేనేజర్లనే వీరు నమ్మి పెట్టుబడులు పెడతారు. ఇది కూడా సరికాదని, మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ప్రతి ఒక్కరూ, ముందు దానికి సంబంధించిన అవగాహన పెంచుకోవాలని, ఆ తరువాతే, మార్కెట్లలో ఇన్వెస్టర్‌గా ప్రవేశించాలని నిపుణులు భావిస్తున్నారు. అయితే 2018లో మ్యూచువల్ ఫండ్ కంపెనీలు కోల్పోయిన సంపద దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయలు దాకా ఉంటుందని అంటున్నారు.



రూ.1.16 లక్షల కోట్ల బకాయిలపై చేతులెత్తేసిన బ్యాంకులు

న్యూఢిల్లీ, జనవరి 23: ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకూ 16 బ్యాంకులు కలిసి పేరుకుపోయిన రూ.1.16లక్షల కోట్ల రుణ బకాయిలను రాబట్టలేకపోయాయి. డెట్ రికవరీ ట్రిబ్యునల్, దివాలా చట్టం 2016 వంటి పలు యంత్రాంగాల ద్వారా వసూలుచేయలేకపోయిన బ్యాంకులు ఈ రుణాలను అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీలకు అమ్ముకుని చేతులు దులుపుకున్నాయి. రుణాలను వేగంగా రికవరీ చేసేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన దివాలా చట్టం 2016కింద రుణ రికవరీ ప్రక్రియలో ఆలస్యం జరుగుతుండటంతో బ్యాంకులు రాని బకాయిలను తెగనమ్మి బ్యాలెన్స్ షీట్లను ప్రక్షాళన చేసుకునేందుకు మొగ్గుచూపుతున్నాయి. గత వారం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎస్సార్ స్టీల్‌కు ఇచ్చిన రూ.15వేల కోట్ల రుణాలను 18శాతం రాయితీతో అమ్మి మార్కెట్ వర్గాలను విస్మయానికి లోను చేసింది. డిస్కౌంట్‌కు తాము రుణాలను విక్రయించినా బ్యాంకుకు రూ.9,500కోట్ల నగదు లభించిందని, ఇది ఇతరులకు రుణాలు



ఇచ్చేందుకు వెసులుబాటు కలిగిస్తుందని ఎస్‌బిఐ ఛైర్మన్ రజనీష్ కుమార్ చెప్పారు. అప్పులు పేరుకుపోతే దానికి కేటాయింపులు కూడా పెరుగుతాయని, మూలధనం ఎక్కువకాలం నిలిచిఉండటం మంచిదికాదని ఆయన చెప్పుకొచ్చారు. 62 ఖాతాలకు చెందిన రూ.27,953 కోట్ల రుణాలను ఎస్‌బిఐ వేలం ప్రక్రియలో విక్రయానికి ఉంచింది. ఈ తరహా రుణాలను కొనుగోలు చేసేందుకు డచ్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ అమెరికా, హెడ్జ్ ఫండ్స్‌లు ఆసక్తి చూపుతున్నాయి. ఇక బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా రూ.29,801 కోట్ల రుణాలను విక్రయించడానికి పెట్టగా, కెనరా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు దేనా బ్యాంకులు నిరర్ధక ఆస్తుల అమ్మకానికి దృష్టిసారిస్తున్నాయి.

లాభాలు / నష్టాలు

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
పిసి జ్యుయెల్లరీ	78.25	2.29
ఎస్‌బా ్యంకు	197.25	2.63
టాటాస్టీల్	464.60	1.76
టెక్‌మహీంద్రా	720.70	0.91
హిండాల్కో	205.45	0.93
బాటాఇండియా	1160.95	1.15
జిందాల్‌స్టీల్	139.50	1.27
అశోక్‌లేలాండ్	89.15	1.36
విప్రో	351.55	1.46
గెయిల్‌ఇండియా	334.20	0.39
హెచ్‌సిఎల్	944.45	0.39

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

ఐటిసి	277.30	-4.30
గ్రాసిమ్	782.15	-2.76
భెల్	69.35	-2.60
ఇన్ఫోసిస్	731.65	-1.84
టిసిఎస్	1875.60	-1.38
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు	2105.40	-1.43
డిఎల్‌ఎఫ్	177.25	-1.56
గ్లెన్‌మార్క్	649.40	-1.15
డాబర్‌ఇండియా	430.65	-0.62
ఎన్‌ఎండిసి	89.90	-0.72
ఏసియన్‌పెయింట్స్	1396.55	-0.74

విప్రో జోరుకు కారణాలివే..

న్యూఢిల్లీ, జనవరి 23: సాఫ్ట్‌వేర్ సేవల దేశీయ దిగ్గజం విప్రో లిమిటెడ్ షేరు ర్యాలీబాట పట్టింది. ఒడుదుడుకుల మార్కెట్లోనూ ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటోంది. దీంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపుతున్నారు. విప్రో షేరు 2 శాతంపైగా పెరిగి రూ.355కి చేరింది. ఇది పదేళ్లకాలపు గరిష్టం కాగా, ప్రస్తుతం రూ.354వద్ద ట్రేడవుతోంది. అంతకు ముందు 2000మార్చి 8న మాత్రమే విప్రో ఈ స్థాయిలో ట్రేడయినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో విప్రో ప్రోత్సాహకర పనితీరు సాధించే అవకాశమున్నట్లు పలువురు నిపుణులు భావిస్తున్నారు. ఈ మధ్యకాలంలో భారీ డీల్స్ కుదుర్చుకోవడం, డిజిటల్ విభాగంపై పట్టు, బిఎఫ్‌ఎస్‌ఐ విభాగంలో కొనసాగుతున్న వృద్ధి వంటి అంశాలు కంపెనీ మెరుగైన పనితీరుకు దోహదపడనున్నట్లు అంచనా. జనవరి 14న విప్రో మూడవ త్రైమాసిక ఫలితాలు ప్రకటించింది. త్రైమాసిక ప్రాతిపదికన నికర లాభం 35శాతం పెరిగి రూ.2544కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం 3.5శాతం పెరిగి రూ.14,666 కోట్లకు చేరింది. వాటాదారులకు 1:3నిష్పత్తిలో బోనస్ షేర్ల జారీకి బోర్డు అనుమతించింది. దీంతో విప్రో వాటాదారులకు



తమ వద్ద గల ప్రతీ 3 షేర్లకు ఒక షేరు ఉచితంగా లభించనుంది. దీంతో పాటు షేరుకి రూ.ఒక డివిడెండ్ ప్రకటించింది. దీనివల్ల గత వారం రోజుల్లో విప్రో షేరు 12శాతం పెరిగింది.

బులియన్ ధరలు

	23 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజి)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజి)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజి)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42668	41528

ఎన్‌పిసిఐపై ఆర్‌బిఐ ఆందోళన

న్యూఢిల్లీ, జనవరి 23: నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) కార్పొరేషన్ దేశంలోని చెల్లింపు సేవలపై గుత్తాధిపత్యం చేస్తోందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆందోళన చెందుతోంది. ఒకవేళ ఇదే జరిగితే ఆ కంపెనీ ఏదైనా సాంకేతిక ఇబ్బందుల్లో పడితే భారత్‌లోనే రిటైల్ చెల్లింపు సేవలపై క్లిష్టపరిస్థితులు ఏర్పడతాయని భావిస్తోంది. ఇప్పటికే ఎన్‌పిసిఐ దేశంలోని సగానికిపైగా డిజిటల్ చెల్లింపులను పర్యవేక్షిస్తోంది. ఈ మధ్యకాలంలో దేశంలో చెల్లింపు సేవలను కొన్ని కంపెనీలకే పరిమితం చేయడంపై జరిగిన చర్చలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ విధంగా అభిప్రాయపడింది. కొన్ని రకాల చెల్లింపు సేవలకు నేషనల్ ఫైనాన్స్ స్విచ్, ఇమిడియట్ పేమెంట్ సర్వీస్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వంటివి మాత్రమే ఉన్నాయి. ఈ రంగంలో పోటీని, సృజనాత్మకతను ప్రోత్సహించాల్సి ఉందని



తెలిపింది. అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఈ రంగంలో కొత్త సంస్థల అవసరం ఎంతో ఉందని ఆర్‌బిఐ భావిస్తోంది.

ఆర్‌పిపి ఇన్‌ఫ్రా, సచేతా మెటల్స్ పైపైకి

ముంబై, జనవరి 23: పిఎస్‌యు దిగ్గజం భెల్ చెన్నై యూనిట్ నుంచి మొత్తం రూ.63కోట్ల



విలువైన ఆర్డర్లు లభించినట్లు ఆర్‌పిపి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ పేర్కొంది. ట్యూటికోరన్ జిల్లాలో గల భెల్ యూనిట్‌కు సంబంధించిన సివిల్ పనుల కోసం ఆర్డర్లు లభించినట్లు తెలిపింది. దీంతో ఈ షేరుప్రస్తుతం 2.2శాతం పెరిగి రూ.131వద్ద ట్రేడవుతోంది. కంపెనీలో ప్రమోటర్లకు 52.5శాతం వాటా ఉంది. అదేవిధంగా మొజాంబిక్ నుంచి రూ.36 కోట్లు, బెర్బెరా తదితర దేశాల నుంచి మరో రూ.ఆరు కోట్ల విలువైన కాంట్రాక్టులు వచ్చినట్లు సచేతా మెటల్స్ పేర్కొంది. దీంతో ఈ షేరు బిఎస్‌ఇలో ప్రస్తుతం 3శాతం పెరిగి రూ.46.3శాతం వద్ద ట్రేడవుతోంది. అల్యూమినియం క్యాస్టింగ్, షీట్, నాన్‌స్టిక్ కుక్‌వేర్ తదితర యుటెన్సిల్స్ ఉత్పత్తి ఎగుమతులను చేపట్టే ఈ సంస్థ ప్రమోటర్లకు దాదాపు 56శాతం వాటా ఉంది.

336పాయింట్లు పడిన బిఎస్‌ఇ ఇండెక్స్

ముంబై,జనవరి 23: ఎఫ్‌ఎంజిసి రంగాలకు చెందిన ఐటిసి నిరుత్సాహకర ఫలితాలను ప్రకటించడంతో ఆ షేర్ల అమ్మకాల ఒత్తిడి పెరడగం వలన సెన్సెక్స్ నేడు 1శాతం పడిపోయింది. బిఎస్‌సి సెన్సెక్స్ 336పాయింట్లు క్షీణించి 36,108కి దిగజారింది. నిఫ్టీ ఇండెక్స్ 91పాయింట్లు క్షీణించి 10,831కి చేరింది. నిఫ్టీ ఇండెక్స్ 10,850కి దిగువన పడిపోవడంతో షేరు అమ్మకాలు పెరిగాయి. ఎఫ్‌ఎంజిసి రంగంలోని షేర్లు నేడు బుధవారం ఎక్కువగా నష్టపోయాయి. దీని ఇండెక్స్ 1.69శాతం తగ్గింది. ఇక బిఎస్‌సి మిడ్ క్యాప్ ఇండెక్స్ 42పాయింట్లు తగ్గి 14,883కు చేరింది. బిఎస్‌సి స్మాల్ క్యాప్ ఇండెక్స్ 22పాయింట్లు తగ్గి 14,309కి చేరింది.



ఐటిసి షేరు 4.75శాతం నష్టపోయి 276కు చేరింది. ఈ కంపెనీ ఫలితాల్లో లాభం కనపరిచినా, షేరు ధర నష్టపోయింది. విప్రోషేరు నేడు ఇంట్రాడేలో బాగా పెరిగి 355.45 రూపాయలకు చేరింది. వచ్చే సంవత్సరం ఆదాయం మరింత పెరుగుతుందని కంపెనీకి కొత్త ఆర్డర్లు లభిస్తాయని ముఖ్యంగా బ్యాంకింగ్ ఫైనాన్షియల్ రంగాల్లో కంపెనీ తీరు బాగుంటుందని విశ్లేషకులు తాజాగా ఇచ్చిన నివేదిక వల్ల విప్రో షేరు పెరిగింది. ఆసియా స్టాక్స్ బుధవారం నాడు స్వల్పంగా నష్టపోయాయి. జపాన్ మార్కెట్లు కూడా తగ్గింది. ఆస్ట్రేలియా మార్కెట్ 25శాతం, జపాన్ నిక్కి 0.1శాతం తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లో నేడు చమురు ధరలు స్థిరంగా వున్నాయి. సన్‌ఫార్మా, ఎస్‌బ్యాంక్, టాటాస్టీల్, హెచ్‌సిఎల్ టెక్, ఎల్‌ఎన్‌టి, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. నష్టపోయిన షేర్లలో యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఆటో, ఐసిఐసిఐ బ్యాంక్ ఏసియన్ పెయింట్, రిలయన్స్, ఒఎన్‌జిసి, టిసిఎస్, ఎస్‌బిఐ, ఐటిసి, ఇన్ఫి మొదలైన కంపెనీల షేర్లు వున్నాయి.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్స్‌డ్	(Dressed)	99
విత్ స్కిన్	(with skin)	144
స్కిన్‌లెస్	(Skinless)	163

15శాతం లాభాలను ఇచ్చే



షేర్లు ఇవే..!

ముంబై, జనవరి 23: వారం ప్రారంభంలో దేశీయ మార్కెట్లలో నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీ నిఫ్టీ 10,976పాయింట్ల గరిష్టానికి చేరింది. ఇదే ఉత్సాహం వారం చివరి వరకూ ఉన్నట్లయితే నిఫ్టీ 11,000 పాయింట్లను దాటొచ్చని ఎనలిస్టులు భావిస్తున్నారు. ఇదే సమయంలో బోర్డర్ మార్కెట్ అయిన బిఎస్ఇ సూచీలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ 0.56శాతం పతనాన్ని చవిచూశాయి. ఎన్‌ఎస్‌ఇలో ఒక షేరు పెరిగితే, రెండు షేర్లు క్షీణతను ఎదుర్కొన్నాయి. ఈ పరిస్థితుల్లో నిఫ్టీ 11,000 పాయింట్లను చేరుకోవడమే, స్టాక్ మార్కెట్లకు సపోర్ట్ అవుతుందని బ్రోకరేజ్ సంస్థలు పేర్కొంటున్నాయి. రానున్న నెల వరకూ నిఫ్టీ పెరిగితే, ఈ 5 షేర్లు మంచి లాభాలను ఇవ్వవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. యునైటెడ్ బ్రూవరీస్: కొనుగోలు ఎన్‌టిపి రూ.1486, స్టాప్‌లాస్ రూ.1410: టార్గెట్ ధర రూ.1700, లాభాల అంచనా 14శాతంగా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి: కొనుగోలు ఎల్‌టిపి: రూ.2,156, స్టాప్ లాస్ రూ.2080, టార్గెట్ ధర రూ.2,300, లాభాల అంచనా 7శాతంగా ఉంది. ముత్తూట్ ఫైనాన్స్: కొనుగోలు ఎల్‌టిపి:రూ.545, స్టాప్‌లాస్ రూ.520, టార్గెట్ ధర రూ.625, లాభాల అంచనా 15శాతంగా ఉంది. ఎన్‌ఐఐటి టెక్నాలజీస్: కొనుగోలు ఎల్‌టిపి: రూ.1269, స్టాప్‌లాస్ రూ.1,200, టార్గెట్ ధర రూ.1420, లాభాల అంచనా 12శాతంగా ఉంది. డాబర్ ఇండియా: కొనుగోలు ఎల్‌టిపి: రూ.428, స్టాప్‌లాస్ రూ.410, టార్గెట్ ధర రూ.475, లాభాల అంచనా 11శాతంగా ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మార్కెట్లలో సానుకూలతలు కనబడొచ్చని, స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ రంగాలు ఈ సంవత్సరం మలి అర్ధభాగంలో మంచి ఫలితాలను సాధించవచ్చని ఎనలిస్టులు భావిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు రానుండడంతో ఆ ఫలితాల తర్వాత మార్కెట్లు సుస్థిరంగా కనబడతాయని బ్రోకరేజ్ సంస్థలు భావిస్తున్నాయి.

వాల్‌చంద్ నగర్, వాటెక్ జోరు

ముంబై, జనవరి 23: దేశీయ అంతరిక్ష పరిశోధనా కంపెనీకి చెందిన విఎస్‌ఎస్‌సి నుంచి కాంట్రాక్టును సంపాదించినట్లు వాల్‌చంద్‌నగర్ ఇండస్ట్రీస్ తాజాగా తెలిపింది. ఆర్డర్‌లో భాగంగా పోలార్ శాటిలైట్ లాంచ్ వాహనానికి అవసరమైన ఎస్-139ఎండ్ సెగ్మెంట్స్ ఉత్పత్తి, సరఫరాలను చేపట్టవలసి ఉంటుందని తెలియచేసింది. కాంట్రాక్టు విలువ రూ.96 కోట్లు కాగా, మూడేళ్లలో పూర్తిచేయవలసి ఉంది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 5శాతం పెరిగి రూ.100వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.104 వరకూ పెరిగింది. కంపెనీలో ప్రమోటర్లకు 55శాతం వాటా ఉంది. అదేవిధంగా వాటెక్ వాబాగ్ కూడా పిఎస్‌యు సంస్థ

WALCHANDNAGAR INDUSTRIES

ఎంఆర్‌పిఎల్ నుంచి రూ.467కోట్ల విలువైన ఆర్డర్‌ను పొంది నట్లు వాటెక్ వాబాగ్ తెలియ చేసింది. ఆర్డర్‌లో భాగంగా 30 ఎంఎల్‌డి సామర్థ్యం గల సి వాటర్ డిశాలినేషన్ ప్లాంటును నిర్మించాల్సి ఉంటుందని తెలియచేసింది. కర్ణాటకలోని మంగళూరులో ఏర్పాటు చేయవలసిన ఈ ప్లాంటును 70 ఎంఎల్‌డి వరకూ విస్తరించేందుకు అనుకూలంగా రూపొందించవలసి ఉంటుందని తెలిపింది. 22 నెలల్లోగా కాంట్రాక్టును పూర్తిచేయవలసి ఉన్నట్లు తెలియచేసింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 4శాతం పెరిగి రూ.310వద్ద ట్రేడవుతోంది.

కిల్‌టెక్ డ్రగ్స్ జోష్

ముంబై, జనవరి 23: గత కొద్ది రోజులుగా లాభాల్లో పయనిస్తున్న కిల్‌టెక్ డ్రగ్స్ ఇండియా షేరు మరోసారి జోరందుకుంది. ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దృష్టిసారించడంతో లాభాల్లో ట్రేడవుతోంది. ఎన్ఎస్ఇలో మొదట 3శాతం పెరిగి రూ.243కు పెరగడంతో ఇది సరికొత్త గరిష్టానికి చేరింది. ప్రస్తుతం 1.4శాతం పెరిగి రూ.239 వద్ద ట్రేడవుతోంది. కిల్‌టెక్ డ్రగ్స్ షేరు గత కొంతకాలంగా ర్యాలీతీస్తోంది. జనవరిలో ఇప్పటివరకూ 51శాతం పెరిగింది. గత ఆరు నెలల్లో ఈ షేరు 150శాతం పెరిగి రూ.97స్థాయి నుంచి రూ.240కు పెరిగింది. ఇదే సమయంలో ప్రామాణిక సూచి సెన్సెక్స్ ఒక శాతం పెరిగింది. కిల్‌టెక్ డ్రగ్స్ ఇప్పటికే ఉత్సాహకర పనితీరును సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో నికర లాభం నాలుగు రెట్లు పెరిగి రూ.9కోట్లకు చేరింది. నిర్వహణ ఆదాయం కూడా రెట్టింపునకు పెరిగి రూ.55కోట్లయింది. ఇతర ఆదాయం రూ.రెండు కోట్ల నుంచి రూ.4 కోట్లకు పెరిగింది. దీంతో మూడవ త్రైమాసిక పనితీరుపైనే అంచనాలు పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇందుకు అనుకూలంగా ఈక్వ్టోతో



భాగస్వామ్యం ద్వారా ఇథియోపియాలో నెలకొల్పిన సెఫలోస్పోరిన్ యూనిట్‌పై సంస్థ ప్రత్యేక దృష్టిపెడుతున్నట్లు తెలియచేశారు.

స్వల్పంగా పెరిగిన ఐటిసి లాభం

ముంబై,జనవరి 23: ఎఫ్ఎంసిజి రంగంలో అగ్రగామీ సంస్థ అయిన ఐటిసి 2018 డిసెంబర్ 31కి పూర్తి అయిన త్రైమాసిక ఫలితాన్ని నేడు ప్రకటించింది. గత త్రైమాసికంతో పోల్చితే ఈ సారి లాభం 3.84 శాతం పెరిగి 3,209.07 లక్షలకు చేరింది. గతంలో లాభం 3,090.20. మొత్తం ఆదాయం 12,267.65 గతంలో ఆదాయం 10,594.55 కంటే 15.79 శాతం ఎక్కువ. ఈపిఎస్ 2.54 రూపాయల నుంచి 2.62కు పెరిగింది. మార్కెట్లో ఈ షేరు 282.80 వద్ద ట్రేడ్ అవుతుంది.

ఐఎల్‌ఎఫ్‌ఎస్‌లోని 6 మ్యూచువల్ ఫండ్స్ ఇవే..!



న్యూఢిల్లీ, జనవరి 23: గత సంవత్సరంలో ఐఎల్‌ఎఫ్‌ఎస్ సంక్షోభం మార్కెట్లను అతలాకుతలం చేశాయి. అప్పుల చెల్లింపుల్లో ఆలస్యం కావడంతో ఈ సంస్థలను పాతాళానికి పడేసింది. ఈ సంస్థ సంక్షోభం ఎఫెక్ట్‌తో ఆరు మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు తమ రేటింగ్స్‌ను కోల్పోవాల్సి వచ్చింది. మ్యూచువల్ ఫండ్స్ కంపెనీలు ఐఎల్‌ఎఫ్‌ఎస్‌లో పెట్టిన పెట్టుబడులు ఎస్‌పివిలు తిరిగి వెనక్కి రాకపోవడంతో కొన్ని రేటింగ్ ఏజెన్సీలు ఆయా ఎంఎఫ్ కంపెనీల రేటింగ్స్‌ను కుదించాయి. తాజాగా మంగళవారం నాడు రేటింగ్ ఏజెన్సీ ఇక్రా ఆరు మ్యూచువల్ ఫండ్ మేనేజర్ల రేటింగ్స్‌ను సరిచేసింది. వీటి రేటింగ్స్ తగ్గాయి. హెచ్‌డిఎఫ్‌సి షార్ట్‌టర్మ్ డెబిట్ ఫండ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకింగ్ అండ్ పిఎస్‌యు డెబిట్ ఫండ్, యుటిఐ బ్యాంకింగ్ అండ్ పిఎస్‌యు డెబిట్ ఫండ్, యుటిఐ బాండ్ ఫండ్, యుటిఐ డైనమిక్ బాండ్ ఫండ్, ఆదిత్యా బిర్లా సన్‌లైఫ్ షార్ట్‌టెర్మ్ ఆపర్చ్యునిటీ ఫండ్ కంపెనీల రేటింగ్స్‌ను ఎఏప్లస్ నుంచి ఎఎకు ఇక్రా కుదించింది. ఐఎల్‌ఎఫ్ఎస్ కంపెనీ ఎస్‌పిబిల వల్ల డిఫాల్ట్ నష్టాలు పెరిగాయి. నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారం ఐఎల్‌ఎఫ్ఎస్ తన చెల్లింపులను ఆపివేసిందని కంపెనీ కొత్త యాజమాన్యం మ్యూచువల్ ఫండ్స్ కంపెనీలకు తెలియచేసింది. దీంతో ఎంఎఫ్ కంపెనీలకు రావాల్సిన బకాయిలు రాకుండా పోయాయి. దీనిపై లీగల్‌చర్యలకు కొన్ని మ్యూచువల్ ఫండ్ కంపెనీలు రెడీఅయ్యాయి. 2019 జనవరిలో మరో రెండు ఎంఎఫ్ కంపెనీలు అక్టోబర్ 15 తర్వాత జారీచేసిన రుణ చెల్లింపులను జరపాలని డిమాండ్ చేశాయి. ఈ యుద్ధంపై ఈ జనవరి 28న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ మరోసారి హియరింగ్స్ కొనసాగించనుంది. ఇప్పటికే ఐఎల్‌ఎఫ్ఎస్ కంపెనీ నుంచి బకాయిలు వసూలు కాకపోవడంతో ఇబ్బంది పడుతున్న ఎంఎఫ్ కంపెనీలకు మరో షాక్ తగిలింది. జార్ఖండ్ రోడ్ ప్రాజెక్టులు ఇంపిమెంటేషన్ కంపెనీ నుంచి కూపన్ పేమెంట్స్ రావడం లేదని, ఈ జనవరి 21 వరకూ రావాల్సిన బకాయిలు రాలేదని మ్యూచువల్ ఫండ్స్ కంపెనీలు పేర్కొన్నాయి. సంక్షోభంలో ఉన్న కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని మార్కెట్ ఎనలిస్టులు వివరించారు.

అమూల్ నుంచి ఒంటే పాలు

అహ్మదాబాద్, జనవరి 23: ఆరోగ్యానికి ఒంటే పాలు ఎంతో మంచివని ప్రధాని మోడీ 3నెలల కిందట గుజరాత్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ ఏర్పాటుచేసిన ఒక బహిరంగ సభలో ప్రకటించిన దరిమిళ ఇపుడు అమూల్ సంస్థ ఒంటే పాలను బాటిల్స్‌లో ప్యాక్ చేసి విక్రయానికి ఉంచింది. 500 ఎమ్ఎల్ పెట్ బాటిల్స్‌లో ఈ ఒంటే పాలు 50 రూపాయలకు లభిస్తున్నాయి. గుజరాత్‌కు చెందిన గాంధీనగర్, అహ్మదాబాద్, ఖచ్ ప్రాంతాలలో ఎంపిక చేసిన మార్కెట్లలో ఇవి దొరుకుతున్నాయి. ఈ బాటిల్స్‌లోను రిఫ్రిజిరేటర్‌లో వుంచాలి. మూడురోజుల వరకు అవి తాజాగా వుంటాయి. ఇంతక ముందు అమూల్ సంస్థ క్యామిల్ మిల్క్ చాక్లెట్లు కూడా విడుదల చేసింది. అమ్మకాలను బట్టి గుజరాత్‌లో కాకుండా మిగతా ప్రాంతాలకు ఈ ఒంటే పాలను



విక్రయించే అవకాశం వుంది. అమూల్ డెయిరీ ప్రారంభించిన ఈ సరికొత్త ప్రోడక్ట్ అమ్మకాలను బట్టి మరికొన్ని డెరీలు వీటిని ఉత్పత్తి చేసి మార్కెట్ చేయవచ్చు. గతంలో ప్రధాన్ని ఈ ప్రకటన చేసినపుడు పలువురు ఈ అంశాన్ని ఎగతాళి చేస్తూ వ్యాఖ్యానాలు చేశారు. ఇపుడు ఈ ఒంటే పాలు పాల రైతులకు మంచి ఆదాయాన్ని ఇస్తున్నాయి. మాములు పాలకంటే ఈ ధర రెట్టింపు అవ్వడంతో రైతులు కూడా ఆనందంగా వున్నారు. అమూల్ మొత్తం 20వేల లీటర్ల ఒంటే పాలను ప్రాసెస్ చేసేందుకు బుజ్ వద్ద ఒక కార్మాగారాన్ని నెలకొల్పింది. ఇపుడు రైతుల నుంచి లీటరు 28-30మధ్య రేటుతో కొని ప్రాసెస్ చేసి గుజరాత్‌లో 50-55 మధ్య విక్రయిస్తున్నారు.

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	433	Hyderabad
నెక్ రేట్లు (24 - 1 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ.4.95		(Retail Price Rs.4.95)
విజయవాడ	435	Vijayawada
గోదావరి	435	Godavari
విశాఖపట్నం	435	Visakha
వరంగల్	435	Warangal
చిత్తూరు	443	Chittoor
చెన్నై	450	Chennai
ముంబయి	483	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	474	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	435	Namakkal

జపాన్ నుంచి మద్రాస్‌కు నేరుగా విమానం

చెన్నై, జనవరి 23: ప్రస్తుత సంవత్సరం మధ్య కాలం నుంచి జపాన్‌కు చెందిన ఎఎన్ఎ ఎయిర్‌లైన్స్ జపాన్‌కు, ఇండియకు మధ్య సరాసరిగా విమానాలు నడపనుంది. ఆ మేరకు ఇక్కడ జరుగుతున్న తమిళనాడు గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్‌లో జపాన్ అంబాసిడర్ కెన్‌జీ హీరామస్తూ ఒక ప్రకటన చేశాడు. మొత్తం 7 సర్వీసులు మద్రాస్‌కు ప్రారంభమవుతున్నాయని



ఆయన చెప్పారు. ఈ సర్వీసుల వల్ల ఉభయ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు బాగా పెరుగుతా యని సాంస్కృతిక టూరిజం సంబంధాలు మెరుగుపడుతాయని, మొత్తం దక్షిణాది సంబంధాలు బలపడుతాయని ఆయన అన్నారు. దక్షిణభారత దేశానికి చెన్నై ఒక ముఖద్వారం లాంటిదని జపాన్ పర్యాటకులు ఇక్కడికి నేరుగా చేరుకోవచ్చనని అన్నారు. మొత్తం ఇండియాలో 201 జపాన్ కంపెనీలు తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ఆయన అన్నారు. జపాన్ ఎయిర్‌లైన్స్ ప్రస్తుతం జపాన్-ఢిల్లీ మధ్య, జపాన్-ముంబై మధ్య నేరుగా విమాన సర్వీసులను నడుపుతున్నది. ఇపుడు మద్రాస్‌కు కూడా ప్రారంభిస్తే దక్షిణాదికి విస్తరించినట్లు అవుతుంది. ఇండియా పట్ల జపాన్ దేశీయుల ఆసక్తి నానాటికి పెరుగుతున్నదని ఆయన అన్నారు.

మహాబ్యాంకు, రాడికో ఖైతాన్ అప్

న్యూఢిల్లీ, జనవరి 23: పిఎస్‌యు సంస్థ బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో రూ.3764కోట్ల నికర నష్టం ప్రకటించింది. గతేడాది మూడవ త్రైమాసికంలో నమోదైన రూ.597కోట్లతో పోలిస్తే నష్టాలు భారీగా పెరిగాయి. అయితే నికర వడ్డీ ఆదాయం రూ.853కోట్ల నుంచి రూ.872 కోట్లకు పుంజుకుంది. స్థూల మొండి బకాయిలు 18.64శాతం నుంచి 17.31శాతానికి తగ్గింది. ఇక నికర ఎన్‌పిఎలు మాత్రం 10.61శాతం నుంచి 5.91శాతానికి దిగివచ్చాయి. దీంతో ఈ షేరు జోరుమీదుంది. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 7 శాతం పెరిగి రూ.15.2 వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా రాడికో ఖైతాన్ ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో నికర లాభం 49శాతం పెరిగి రూ.52కోట్లను అధిగమించింది. మొత్తం ఆదాయం కూడా 18శాతం పెరిగి రూ.2058కోట్లకు చేరింది. ఇబిటా 27శాతం పెరిగి రూ.96కోట్లకు చేరింది. దీంతో ఈ షేరు 4.3శాతం పెరిగి



రూ.431వద్దట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.437 వద్ద గరిష్టాన్ని, రూ.412వద్ద కనిష్టానికి చేరింది.

తమిళనాడులో అదానీ గ్రూప్ పెట్టుబడులు

చెన్నై,జనవరి 23: రాబోయే రోజుల్లో అదానీ గ్రూప్ తమిళనాడులో 12వేల కోట్ల మేరకు పెట్టుబడులు పెట్టనుంది. ఆ మేరకు ఒక పరస్పర



ఒప్పందంపై అదానీ పోర్ట్స్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్, తమిళనాడు ప్రభుత్వం సంతకాలు చేసి ఈ పెట్టుబడులు రవాణా రంగంలోనూ, పారిశ్రామిక పార్కు ఏర్పాటుచేయడం వలన సిటి గ్యాస్ డిస్టిబ్యూషన్ రంగంలో వుంటాయి. ఇక్కడ జరుగుతున్న తమిళనాడు గ్లోబల్ ఇన్వెస్టర్ల సమావేశంలో కరన్ అదానీ ప్రసంగిస్తూ ఈ అంశాన్ని తెలియజేశారు. పారిశ్రామికంగా తమిళనాడు ఎంతో అభివృద్ధి చెందుతుందని అందుకే ఇక్కడ పెట్టుబడులు పెడుతున్నామని ఆయన అన్నారు. తమిళనాడు పారిశ్రామిక రంగంలో అదానీ గ్రూప్ 7సంవత్సరాల క్రిందట కాలుపెట్టింది. మొదటగా ఒక కంటైనర్ టెర్మినల్‌ను ఏర్పాటు చేసింది. 3 సంవత్సరాల తరువాత కట్టుపల్లి పోర్టును స్వాధీనం చేసుకుంది. ఇపుడు ఆ ఓడరేవును విస్తరిస్తున్నది. కట్టుపల్లి ఓడరేవు సామర్థ్యాన్ని 320 మిలియన్ టన్స్‌కు విస్తరింపచేస్తుంది. ప్రస్తుత సామర్థ్యం 24.65 మిలియన్ టన్నులు. సామర్థ్య విస్తరణకు 52,400 కోట్లు ఖర్చు అవుతుంది. విస్తరించిన తరువాత 6వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఈ ఓడ రేవు విస్తరణకు కేంద్రం నుంచి కొన్ని అనుమతులు రావలసి వున్నది.

జెఎంసి ప్రాజెక్టులకు 500కోట్ల కొత్త ఆర్డర్

న్యూఢిల్లీ,జనవరి 23: సివిల్ ఇంజినీరింగ్ నిర్మాణ సంస్థ అయిన జెఎంసి ప్రాజెక్ట్సుకు కొత్తగా 507 కోట్లు విలువ చేసే ఆర్డర్లు లభించాయి. దక్షిణ భారతదేశానికి చెందిన వివిధ సంస్థలు జెఎంసీకి ఈ నిర్మాణ పనులు అప్పగించాయి. జెఎంసీ సంస్థ ఈ వివరాలను ముంబై స్టాక్ ఎక్సేంజ్‌కు తెలియజేసింది. ఈ కొత్త ఆర్డర్లతో జెఎంసీ వద్ద మొత్తం 5000 కోట్లు విలువజేసే నిర్మాణ పనులు చేతిలో వున్నాయి. ఫ్యాక్టరీల నిర్మాణం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు వంటి పనులు వీటిలో వున్నాయి. భవిష్యత్తులో మరిన్ని ఆర్డర్లు పొందగలమని జెఎంసి ప్రాజెక్టు సిఇఒ త్రిపాఠి తెలియజేశారు. జెఎంసి ప్రాజెక్టు కంపెనీ కల్పతరువూ పవర్ ట్రాన్స్‌మిషన్‌కు అనుబంధ సంస్థ. ఈ కంపెనీ



షేర్లు ప్రస్తుతం 91 రూపాయల వద్ద ట్రేడ్ అవుతుంది. స్టాక్‌మార్కెట్లో చురుకుగా ట్రేడ్‌అయ్యే కంపెనీల్లో జెఎంసి ప్రాజెక్టు ఒకటి.

టిసిఎస్‌లో ఉన్నత స్థాయి మార్పులు

TATA

TATA CONSULTANCY SERVICES

ముంబై, జనవరి 23: రెండేళ్ల క్రితం రాజేష్ గోపీనాథన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టే దరిమిళ టిసిఎస్ మేనెజ్‌మెంట్ టీమ్‌లో మార్పులు చేస్తున్నది. మానవ వనరుల కార్యకలాపాలు విభాగంలోనూ మ్యానిఫ్యాక్చరింగ్ విభాగంలోనూ డిప్యూటీ హెడ్‌ను నియమించింది. దీని ద్వారా ఆయా వ్యక్తులపై మేనేజ్‌మెంట్‌కు నమ్మకం వుందని, భవిష్యత్తులో వారికి మరిన్ని అవకాశాలు లభిస్తాయనే సంకేతం ఇస్తూ ఈ మార్పును చేసింది. ముంబై ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న టిసిఎస్‌లో డిప్యూటీగా పని చేస్తూన్న హెచ్‌ఆర్ హెడ్‌ను గ్లోబల్ డైవర్సీటీ కొత్త హెడ్ గానూ, మ్యానిఫాక్చరింగ్ విభాగం హెడ్‌గా పనిచేస్తున్నా మిలింధ్ లకడ్‌ను డిప్యూటీ హెచ్‌ఆర్‌హెడ్ గానూ నియమించింది. గతంలో లఖడ్ స్థానంలో అజేయేంద్ర ముఖర్జీ పనిచేసేవారు. ఆయన రిటైర్ అవుతున్నారు. బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ వ్యాపార విభాగాలను పర్యవేక్షిస్తున్న సుశీల్ వాసుదేవన్‌ను డిప్యూటీ హెడ్‌గా నియమించింది. ఈ మార్పులను ఉద్యోగులకు తెలియజేసింది. టిసిఎస్‌లో 2018 డిసెంబర్ ఆఖరు నాటికి 4,17,929 మంది ఉద్యోగులు వున్నారు. అక్టోబర్, డిసెంబర్ మధ్య కాలంలో మ్యానుఫ్యాక్చర్ విభాగం నుంచి మొత్తం 378 మిలియన్ డాలర్ల ఆదాయం లభించింది. గోపీనాథన్ సిఇఒ గానూ, గణపతి సుబ్రమన్యం చీఫ్ ఆపరేటర్ ఆఫీసర్ గానూ 2017 ఫిబ్రవరిలో నియమితులయ్యారు. అంతక ముందు నటరాజన్ చంద్రశేఖరన్ ఈ బాధ్యతలు నిర్వహించేవారు. ఆయనకు టాటా సన్స్ చైర్మన్‌గా ప్రమోషన్ ఇచ్చారు. ఈ కాలంలో కంపెనీ పనితీరు బాగుగా వుండి అందరి అబిమానాన్ని చురగొంది. సాధారణంగా టిసిఎస్ ఉద్యోగుల్లో వలసలు తక్కువగా వుంటుంది. దీని వల్ల కంపెనీ పెరుగుదల కూడా బాగా పుంజుకుంటుంది. టిసిఎస్ 3నెలలకోసారి యాడాదికోసారిగానూ తాము ఇంత వ్యాపారాన్ని పొందుతామని లెక్కలు ప్రకటించింది. సాధారణంగా పెరుగుదల 10 శాతం తక్కువ వుండదు.

ఆటోమొబైల్ రంగానికి గడ్డుకాలం


ముంబై, జనవరి 23: ఆటోమొబైల్ రంగానికి మూడవ త్రైమాసికం గడ్డు కాలమనే చెప్పాలి. ఈ రంగానికి చెందిన కంపెనీ షేర్లు అన్ని డోలాయమానంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పరిశ్రమకు చెందిన పలు అంశాలు వీటి కష్టాలకు కారణంగా చెప్పాలి. ఇన్సూరెన్స్ విధానంలో మార్పులు పెట్రోల్ ధరల పెరుగుదల పండగ సీజన్‌లో డిమాండ్ లేకపోవడం, రుణాలు లభ్యం కాకపోవడం వంటి ఎన్నో ఒడిదుడుకులు ఇబ్బందులకు కారణమయ్యాయి. లిక్విడిటీ క్రంచ్ అన్నింటి కంటే పెద్ద సమస్య. ఇక ద్విచక్రవాహన కంపెనీల మధ్య ఎన్నడూ లేనంతగా పోటీ పెరుగుతుంది. బజాజ్ ఆటో కంపెనీ దిగువ స్థాయిఆటోమొబైల్ ఉత్పత్తి రంగంలో జోరుపెంచటం, 5సంవత్సరాల పాటు ఉచితంగా సర్వీస్ సౌకర్యం ప్రకటించడం, ఉచిత ఇన్సూరెన్స్ కల్పించడం వంటి అంశాలు పోటీని మరింత ఎక్కువ చేసింది. దీంతో ఉత్పత్తి దారులు పోటీలు పడి డిస్కౌంట్ విధించారు. అన్నింటి కంటే అతి పెద్ద లోపం డిమాండ్ పడిపోవడం. ద్విచక్రవాహనాల కొనుగోలుకు వినియోగదారులు ఎక్కువగా ఆసక్తి చూపించడం లేదు. ముఖ్యంగా పెరిగిన పెట్రోల్ ధరలు వారికి చుక్కలు చూపించాయి. వేతన జీవులు నెలాఖరునాటికి తమ ద్విచక్రవాహనాలను ఇళ్ళల్లోనే వుంచుకోని ఇతర చౌకధర ప్రయాణ సాధనాలను ఆశ్రయించడం ప్రారంభించారు. దీంతో ఉత్పత్తి దారుల వద్ద ఇన్వేంటరీ బాగా పెరిగిపోయింది. ఉత్పత్తిదారుల సామర్థ్యం పూర్తిగా వినియోగంలోకి రాకపోవడం, ఉత్పత్తి 5నుంచి 7శాతం తగ్గించవలసి రావడం, లాభాల శాతం తగ్గిపోవడం వల్ల ప్యాసింజ్ వెహికిల్స్ అమ్మకాలు పడిపోయాయి. 2019 తృతీయ త్రైమాసికంలో మారుతీ సుజుకి తన ఆధిక్యాన్ని నిలబెట్టుకోగలిగింది. అయితే కొన్ని మొడల్స్ అమ్మకాలు అనుకున్నంత చురుకుగా సాగలేదు. బలేనో, బ్రీజా కార్ల అమ్మకాలు డిసెంబర్‌లో బాగానే సాగినా దిగుమతులు మాత్రం 20శాతం పడిపోయాయి. అందువల్ల భవిష్యత్తులో



ఇ లాభాలు కొనసాగుతాయన్న నమ్మకం లేదు. దీని వల్ల వాహన రంగ షేర్ల ధరలు బాగా పడిపోయాయి. ఈ రంగంలో ప్రముఖ కంపెనీ అశోక్‌లేల్యాండ్ కంపెనీ సంస్థాగత ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. దీని షేరు ధర 100 రూపాయల దిగువకు పడిపోయింది. మున్ముందు మరింత తగ్గుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ పతనం

న్యూఢిల్లీ, జనవరి 23: ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో ప్రైవేట్ కంపెనీ అయితే ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ నికర లాభం 34శాతం క్షీణించి రూ.297కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం కూడా 35శాతం క్షీణించి రూ.8787కోట్లకు చేరింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 9శాతం కుప్పకూలి రూ.315వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.337వద్ద గరిష్టానికి, రూ.313వద్ద కనిష్టానికి చేరింది. ట్రేడింగ్ పరిమాణం కూడా భారీగా పెరిగింది. గత రెండువారాల సగటు 74,000 షేర్లు కాగా, ఇప్పటిరకూ 1.7లక్షల షేర్లు చేతులు మారాయి. జెఎంసి ప్రాజెక్ట్స్ కూడా తాజాగా రూ.507కోట్ల విలువైన కాంట్రాక్టులు లభించినట్లు కల్పతరు గ్రూప్ కంపెనీ జెఎంసి ప్రాజెక్ట్స్ పేర్కొంది. ఆర్డర్లలో భాగంగా దక్షిణాదిలో రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులను చేపట్టవలసి ఉంటుందని తెలియచేసింది. కాంట్రాక్టుల కారణంగా ఆర్డర్ బుక్ విలువ రూ.5వేలకోట్లను దాటినట్లు తెలిపింది.



కంపెనీలో ప్రమోటర్లకు 67.19శాతం వాటా ఉంది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 3శాతం పెరిగి రూ.92 వద్ద ట్రేడవుతోంది.

ప్రియాంక రాకతో మారుతున్న యుపి రాజకీయం

ప్రియాంక, జ్యోతిరాదిత్యలకు యుపి బాధ్యతలు



లక్నో,జనవరి 23: యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ కుమార్తె, రాహుల్‌సోదరి ప్రియాంక గాంధీ రాజకీయా ల్లోనికి ప్రవేశిస్తున్నారన్న అంచనాలతో ఉత్తరప్రదేశ్‌లో మళ్లీ కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందని పార్టీనేతలు ధీమాగా ఉన్నారు. కొన్ని నెలలు మాత్రమే సార్వత్రిక ఎన్నికలకు వ్యవధి ఉండటంతో ప్రియాంకను రాజకీయాల్లోనికి రావాలని ఒత్తిడితెస్తున్నారు. ప్రస్తుతం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చరిష్మాను అడ్డుకోగల సామర్థ్యం ఆమెకే ఉన్నట్లు పార్టీ సీనియర్లు హైకమాండ్ వద్ద ఏకరువుపెడుతున్నారు. యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ప్రధాని నరేంద్రమోడీలు ఇపుడు బిజెపికి స్టార్ క్యాంపెనరర్లుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లోకూడా వీరిద్దరే ఎక్కువగా ప్రచారానికి వచ్చారు. అదేసమయంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి పూర్వవైభవాన్ని తీసుకురావాలంటే రాజీవ్ వాంసురాలు అల్లుడు రాబర్ట్ వాద్రా సతీమణి ప్రియాంకా గాంధీని ఎన్నికల గోదాలోనికి దించి ప్రచారం నిర్వహించాలని కాంగ్రెష్ పార్టీ యోచిస్తోంది. దీనితో కేవలం ఉత్తరప్రదేశ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ బిజెపి కోటకు బీటలు వేయవచ్చన్నది పార్టీ వర్గాల ప్రణాళిక ఖరారుచేసారు. దేశంలోనే అత్యంత కీలకమైన రాష్ట్రం ఉత్తరప్రదేశ్ కావడంతో ముందు యుపి రాజకీయాల్లోనికి ప్రియాంకను పరిచయం చేయాలని నిర్ణయించారు. మొత్తం 80 స్థానాలే పార్లమెంటుకు కీలకం అవుతున్నాయి. గతంలో కూడా బిజెపి ఈ రాష్ట్రంలో 71 స్థానాల్లో విజయం సాధించింది. దీనితో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను కాంగ్రెస్ పార్టీకి చుక్కెదురయింది. ఆనాటి మోడీ హవాముందు కేవలం కాంగ్రెస్ పార్టీయేకాకుండా ఇతర పార్టీలకు సైతం పార్లమెంటు ఎన్నికల్లో చుక్కెదురు అయింది. బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్న నితీష్‌కుమార్ అప్పట్లో నైతికబాధ్యత వహించి రాజీనామాకూడా చేసారు. తిరిగి ఎమ్మెల్యేల మద్దతుతో మళ్లీ సీఎం కాగలిగారు. ఇపుడు సార్వత్రిక ఎన్నికల వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి పూర్తిగా ఓటమి ఎదురయింది. ఇదే అదునుగా పార్టీకేడర్‌లో పునరుత్తేజం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రియాంక గా:దీ, జ్యోతిరాదిత్య సింధియాలను ఉత్తర ప్రదేశ్‌లో ప్రచారానికి నియమించి వారికే బాధ్యతలు అప్పగించాలని చూస్తోంది. యుపి కాంగ్రెస్ ప్రతినిధి రాజీవ్‌బక్షి వివరణ ఇస్తూ హైకమాండ్‌నిర్ణయం అదే అయితే స్వాగతిస్తున్నామని అన్నారు. ముందు ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, యుపి ఇన్‌ఛార్జిగా నియమించాలని నిర్ణయించారు. జ్యోతిరా దిత్య సింధియా ఇప్పటికే ఎఐసిసి ప్రధాన కార్యదర్శిగాను, యుపి వెస్ట్‌కు ఇన్‌ఛార్జిగాను నియమించాలని నిర్ణయించింది. అయితే పార్టీ రాష్ట్ర యూనిట్ ఈ నిర్ణయాన్ని ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేకపోయింది. ఈ కొత్త ఇన్‌ఛార్జిల మధ్యనేయుపిలోని 80 స్థానాలున్నాయి.

ప్రధాని నరేం ద్రమోడీ ఈరాష్ట్రంలోని వారణాశినుంచే ప్రాతి నిధ్యం వహిస్తున్నారు. ఆదిత్యనాథ్ గోరక్‌పూర్ నుంచిప్రాతిని ధ్యం వహించారు. సంస్థాగతంగా కూడా పార్టీ ఎంతో కీలకంగా పనిచేస్తోందని వీరిద్దరి ఆధ్వర్యంలో మరింతగా పార్టీకి పూర్వవైభవం రాగలదని నేతలు పేర్కొంటు న్నారు. యుపిసిసి ప్రధాన కార్యదర్శి ద్విజేం ద్రత్రిపాఠి మాట్లాడుతూ ఇద్దరు ప్రధాన కార్య దర్శులు, కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్‌గాంధీల నాయ కత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని చెపుతున్నారు. సామా న్యమానవులతోసైతం వీరికి సం బంధాలు మెండుగా ఉన్నాయని, ఎన్నికల ప్రచారంలో సుడిగాలి పర్యటనలతో కాంగ్రెస్ పార్టీకి పునరుత్తేజం తీసుకుని వస్తారని అన్నారు.

కాంగ్రెస్ నాయకులు తమ లోతామే మాట్లా డుతూ ప్రియాంకగాంధీ పార్టీ రాజ కీయాల్లోనికి వస్తే కేడర్‌కు మంచి ఉత్సాహం వస్తుందని, బిజెపి, సమాజ్ వాది బహుజన్‌సమాజ్‌పార్టీ కూటమి రెండింటినీ ధీమాగా ఎదుర్కొనగలమని పార్టీకేడర్ చెపుతోంది. మొత్తం మీద సార్వత్రిక ఎన్నికల పుణ్యమా అని యుపి రాజకీ యాలు పూర్తిగా మారిపోతున్నాయి. అలాగే ప్రియాంక రాకతో దేశవ్యాప్తంగా కూడా కాంగ్రెస్‌కేడర్‌లో ఉత్సాహం పెల్లుబుకుతున్నదనే చెప్పాలి.

సీట్లను కేటాయిస్తేనే కాంగ్రెస్‌తో పొత్తు: ఆర్‌జెడి నేత తేజ్ ప్రతాప్ యాదవ్



పాట్నా, జనవరి 23: తమకు కనీసం 12 సీట్లను కేటాయిస్తేనే కాంగ్రెస్‌తో జతకట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్‌జెడి నేత తేజ్ ప్రతాప్‌యాదవ్ పేర్కొన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లో 16 సీట్లకు కాంగ్రెస్ పోటీచేసేందుకు ప్రయత్నిస్తున్నదని, ఇందులో తమ పార్టీకి కనీసం 12 సీట్ల కేటాయించాలని, లేకపోతే తాము ప్రత్యామ్నాయాన్ని చూసుకుంటామని ప్రతాప్ యాదవ్ తెలిపారు. ఫిబ్రవరిలో పాట్నాలో జరుగనున్న ర్యాలీకి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పాల్గొనున్నారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ తన బలాన్ని నిరూపించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ఇటీవల తేజ్‌ప్రతాప్‌యాదవ్ ఉత్తర ప్రదేశ్‌లోని ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్, బిఎస్‌పి అధ్యక్షురాలు మాయా వతితో భేటీ అయిన విషయం తెలిసిందే. ఉత్తర్‌ప్రదేశ్, బీహార్‌లకు సరిహద్దుగా ఉన్న గోపాల్‌గంజ్ సీటు ఆర్‌ఎల్‌ఎస్‌పి, ఇతర పార్టీలకు చెందిన రిజర్వుకేటగిరిలో ఉందని, అయితే ఆ సీటు గురించి తాము కాంగ్రెస్‌ను అడగడం లేదని, రాష్ట్రంలో కనీసం 12 సీట్లను తమకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని తేజ్‌ప్రతాప్ డిమాండ్ చేసారు. దీనికి కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు స్పందించారు. బీహార్‌లో 27 సీట్లకు గాను ఆర్‌జెడి నాలుగు సీట్లలలో మాత్రమే గెలుపొందే అవకాశాలున్నాయని, ఇది అసెంబ్లీ ఎన్నికల కావని, పార్లమెంటు ఎన్నికలని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో మాయావతితో పొత్తుపెట్టుకున్నట్లుగా బీహార్ అదే విధానాన్ని అవలంభించలేమన్నారు.

క్రిస్టియన్ మిషెల్ తరహాలోనే ఎగవేతదారులను రప్పిస్తాం : కేంద్ర మంత్రి




జైపూర్,జనవరి 23: ఆగస్టా వెస్ట్ ల్యాండ్ హెలికాప్టర్ల కుంభకోణం కేసులో నిందితుడు క్రిస్టియన్ మిషెల్‌ను ఏ విధంగా భారత్‌కు తీసుకొచ్చామో అదే విధంగా బ్యాం కుల్లో రుణాలు ఎగ్గొట్టి పారిపో యిన మెహుల చోక్సీ,నీరవ్ మోడీ, విజయ్ మాల్యాలను కూడా దేశా నికి తీసుకోస్తామని కేంద్ర మంత్రి ప్రకాశ్ జావడేకర్ అన్నారు. మంగళ వారం ఆయన జైపూర్‌లోని తమ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గత యూపీఏ ప్రభుత్వం బ్యాంకులపై ఒత్తిడి తెచ్చింది. ఎటువంటి భద్రతా లేకుండా మెహుల్ చోక్సీ నీరవ్ మోడీ విజయ్ మాల్యాకు రుణాలు ఇచ్చారు.ఆ ప్రభుత్వం అధికారం లో ఉన్నంత కాలం వారంతా ఎటువంటి భయం లేకుండా భారత్‌లోనే ఉన్నారు. కానీ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వారు ఈ సర్కారు తీరు తెలుసుకుని పారిపోయారు అని వ్యాఖ్యానించారు. క్రిస్టియన్ మిషెల్‌ను ఏ విధంగా భారత్‌కు తీసుకొచ్చామో, ఇదే విధంగా ఆ ముగ్గురిని కూడా రప్పిస్తాం. వారికి గట్టిగా బుద్ధి చెబుతాం. దేశ విదేశాల్లో ఉన్న వారి ఆస్తులను ఈ కేసుల్లో జత చేస్తాం. వారు దోచుకున్న ప్రతి పైసాను తిరిగి స్వాధీనం చేసుకుంటాం' అని ప్రకాశ్ జావడేకర్ తెలిపారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు కేసులో కీలక నిందుతుడు, నీరవ్ మోడీ మేనమామ మెహుల్ చోక్సీ ఇటీవల భారత పౌరసత్వాన్ని వదులుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు తన పాస్‌పోర్టును కూడా అంటిగ్వా ప్రభుత్వానికి సమర్పించి నట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయంపై స్పందిస్తూ జావడేకర్ ఈ విధంగా స్పందిం చారు. కాగా, ఆగస్టా వెస్ట్‌ల్యాండ్ హెలికాప్టర్ల కుంభకోణంలో నిందితుడు క్రిస్టియన్ మిషెల్‌ను గత ఏడాది డిసెంబరు 4న యూఎ ఈలో ఆరెస్టు చేసి తీసుకోచ్చిన భారత్ విచారణ జరుపుతోంది.

మహారాష్ట్రలో ఐసిస్ ఉగ్ర కలకలం

ముంబై,జనవరి 23: మహారాష్ట్రలో ఉగ్ర కలకలం చెలరేగింది. ఇస్లామిక్ స్టేట్ ఉగ్ర వాద సంస్థతో సంబంధం ఉన్నట్లు అను మానిస్తున్న 9 మందిన మహారాష్ట్ర ఉగ్ర వాద వ్యతిరేక బృందం (ఏటీఎస్) అరెస్టు చేసింది. వీరిలో 17ఏళ్ల యువకుడు కూడా ఉన్నాడు. గణతంత్ర దినోత్సరం సంద ర్భంగా ఉగ్రదాడులు జరిగే అవకశముండటంతో నిఘా వర్గాలు రంగంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ఉగ్రవాద ముఠా ఐఎస్‌ఐఎస్‌తో సంబంధం ఉన్న కొందరు వ్యక్తులు రాష్ట్రంలోకి ప్రేవే శించినట్లు నిఘా వర్గాలకు సమాచారమం దింది. దీంతో దార్యప్తు సాగించిన మహా రాష్ట్ర ఏటీఎస్ బృందాలు మంగళ వారం రాత్రి నుంచి ముంబ్రా,ఠాణే, ఔరంగాబాద్ ప్రాంతాల్లో ఐదు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టాయి.ఈ తనిఖీల్లో ఉగ్రవాదులుగా అనుమానిస్తున్న 9మందిని అరెస్టు చేసి విచారిస్తున్నారు.

సోదాల్లో కొన్ని రసాయనాలు,మొబైల్ ఫోన్లు,సిమ్ కార్డులు, యాసిడ్ బాటిళ్లు, కత్తులు తదితర ఆయు ధాలను గుర్తించి అధికారులు స్వాధీనం చేసు కున్నారు.

అమిత్‌షా ర్యాలీ రద్దు



న్యూఢిల్లీ, జనవరి 23: పశ్చిమబెంగాల్‌లోని జాగ్రమ్ జిల్లాలో బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా నిర్వహించాలనుకున్న ర్యాలీ రద్దు చేసుకున్నారు. ర్యాలీ నిర్వహించాలనుకున్న ప్రాంతంలో అమిత్ షా హెలికాప్టర్ ల్యాండ్ అయ్యేం దుకు జాగ్రమ్ జిల్లా మెజిస్ట్రేట్ వ్యతిరేకించడంతో ర్యాలీని రద్దు చేసుకోవలసి వచ్చింది. జిల్లా మెజిస్ట్రేట్ వ్యతిరేకంపై బిజెపి నాయకులు విమర్శలు గుప్పించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం ప్రచారం చేపట్టేందుకు పశ్చిమ బెంగాల్‌లో ర్యాలీని నిర్వహించాలనుకున్న బిజెపి పార్టీకి వ్యతిరేకత వ్యక్తమైంది. పశ్చిమబెంగాల్‌లో బిజెపి ప్రభుత్వం ర్యాలీని నిర్వహించకుండా ఉండేందుకు తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ప్రభుత్వం ప్రయత్నించిందని బిజెపి నాయకుడు వినిత్ గోయింకా విమర్శించారు. ర్యాలీని రద్దు చేయడానికే అమిత్ షా హెలికాప్టర్ ల్యాండ్ అయ్యేందుకు జిల్లా మెజిస్ట్రేట్ నిరాకరించడాన్ని కారణంగా చూపుతున్నారు. అమిత్‌షా ఆరోగ్యం సరిగ్గా లేకపోవడం, ర్యాలీలో పాల్గొనేందుకు అమిత్ షా అయిష్టతను వ్యక్తం చేయడంతో ఆయన తిరిగి ఢిల్లీకి వెళ్లిపోయారు. అంతకాకుండా బీర్‌భూమ్ జిల్లాల్లో జరగాల్సి న ర్యాలీని కూడా రద్దు చేసుకున్నారు. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఉపన్యాసించనున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు రామకృష్ణరాయ్ పేర్కొన్నారు. బీర్‌భూమ్ జిల్లాల్లో ర్యాలీని నిర్వహించుకునేందుకు అక్కడి ప్రభుత్వంతో అన్ని అనుమతులు పొందామని, అందులోనే స్మృతి ఇరానీ హెలికాప్టర్ ల్యాండ్ అయ్యేందుకు కూడా అనుమతి పొంది నట్లు ఆయన వెల్లడించారు. అమిత్‌షా ఆరోగ్యం బాగా లేదని, ఆయనకు స్వైన్‌ఫ్లూ సోకడంతో చికిత్స పొంది గత ఐదు రోజుల క్రితమే ఆస్పత్రిని డిశ్చార్జ్ అయ్యారని, మల్దాలో నిర్వహించాల్సి న ర్యాలీ కార్యక్రమం సమయానికి ఆయన జ్వరంతో బాధపడుతున్నారని పశ్చిమబెంగాల్ బిజెపి అధ్యక్షుడు దిలిప్‌ఘోష్ స్పష్టం చేశారు. అమిత్‌షా ఆరోగ్య పరిస్థితులు కారణంగా ర్యాలీని నిర్వహించకూడదని డాక్టర్లు చెప్పారని, వేరే రోజు ర్యాలీ నిర్వహించేందుకు షెడ్యూల్డ్ రూపొందించమని అమిత్ షా పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. విమానాశ్రయం మర టమ్మతులు జరుగుతున్న కారణంగా హెలికాప్టర్‌ను ర్యాలీ జరిగే ప్రాంతానికి దగ్గరలో ల్యాండ్ చేయకూడదని జిల్లా మెజిస్ట్రేట్ బిజెపి నాయకులు సూచించింది. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ప్రభుత్వ పనుల కోసం అదే విమానాశ్రయాన్ని ఉపయోగించు కుంటున్నారని స్థానిక బిజెపి నాయకులు ఆరోపించారు. భద్రతా సమస్యల కారణంగా ర్యాలీ నిర్వహించాల్సి న ప్రాంతానికి దగ్గరలో వేరే చోట ల్యాండ్ చేసుకోమని అనుమతులు ఇచ్చామని, విమానాశ్రయంలో మరమ్మతులు జరుగుతున్న కారణంగా పోలీసులు కోరిక మేరకు నేను కూడా వేరే చోట హెలికాప్టర్ ల్యాండ్ చేసానని, ప్రజాస్వామ్యాన్ని నమ్ముతూ ర్యాలీ నిర్వహించుకునేందుకు అనుమతులు ఇచ్చినప్పటికీ అసలు సమాచారాన్ని కప్పిఉంచి ప్రజలను తప్పుతోవపట్టిస్తున్నారని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెల్లడించారు.

మహారాష్ట్ర సచివాలయంలో 13 వెయిటర్ ఉద్యోగాలు: గ్రాడ్యుయేట్లు సహా పోటీపడుతున్న 7 వేల మంది!



మహారాష్ట్ర, జనవరి 23: మహారాష్ట్ర సచివాలయంలోని క్యాంటీన్‌లో 13 వెయిటర్ ఉద్యోగాలకు డిగ్రీలు చేసిన వారు సహా 7 వేల మంది పోటీ పడుతున్నారు. ఈ ఉద్యోగానికి 4వ తరగతి ఉత్తీర్ణత మాత్రమే విద్యార్హత కాగా, రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య ఎంత ఎక్కువగా ఉందో వెయిటర్ ఉద్యోగాలకు వచ్చిన పోటీని చూస్తేనే తెలుస్తోంది. వెయిటర్ ఉద్యోగాలకు భారీ డిమాండ్ ఏర్పడటంపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత నవాబ్ మాలిక్ స్పందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చాలినన్ని ఉద్యోగాలను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. యువకులు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పిన ఆయన, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రావడం లేదన్నారు. నిర్మాణ రంగంలో ఏ విధమైన ఉపాధీ లభించడం లేదని, నిరుద్యోగులు ఎన్నో ఇబ్బందలు పడుతున్నారని అన్నారు. కాగా, ఎన్సీపీ ఆరోపణలను ప్రభుత్వం ఖండించింది. ఏవైనా ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే, ఎవరైనా దరఖాస్తు చేసుకుంటారని ఆర్థిక మంత్రి సుధీర్ ముంగంతివార్ వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఎన్నో ఉద్యోగాలను కల్పించిందని అన్నారు. ఇక మహారాష్ట్ర గణాంకాలను పరిశీలిస్తే, రాష్ట్రంలోని నిరుద్యోగుల సంఖ్య ఏడాది వ్యవధిలో 33.56 లక్షల నుంచి 42.2 లక్షలకు చేరుకుంది.

ఇదే సమయంలో కొత్త ఉద్యోగాలకు కల్పన 17 వేలకు పడి పోయింది.

ఏటా దీపావళికి ఐదు రోజులు అడవిలో ఒంటరి జీవితం గడిపేవాడిని: ప్రధాని నరేంద్ర మోడీ!



న్యూఢిల్లీ, జనవరి 23: ఏటా దీపావళి సందర భంగా ఐదు రోజుల పాటు అడవిలోని నిర్మానుష్య ప్రాంతంలో ఒంటరిగా గడిపేవాడినని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. యువకుడిగా ఉన్నప్పుడు తన వ్యక్తిత్వ నిర్మాణానికి ఈ చర్య ఎంతో ఉపయుక్తమయ్యేదని అన్నారు. ఓ సామాజిక మాధ్యమానికి ఇంటర్వ్యూ ఇచ్చిన మోడీ తన జీవితంలోని పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. పదిహేడేళ్ల వయస్సులోనే రెండుసార్లు హిమాలయాలకు వెళ్లి వచ్చినట్లు మోడీ తెలిపారు.'ఈ తరానిది తీరికలేని జీవితం. కానీ ఈ జీవితానికి కాస్తంత విరామం ఇచ్చి కొంత సమయం మీతో మీరు గడిపితే అది మీ జీవితానికి ఎంతో ఉపయోగపడుతుంది. అప్పుడే మీరు నిజమైన ప్రపంచంలో జీవించగలుగుతారు. మీ గురించి మీకు తెలుస్తుంది. నమ్మకం పెరుగుతు ంది' అని యువతకు ఆయన సలహా ఇచ్చారు.'నేను అడవిలోకి వెళ్లే ముందు స్వచ్ఛమైన నీరు లభించే ప్రాంతాన్ని ఎంచుకునే వాడిని. అక్కడ గడిపే ఐదు రోజులకు అవసరమైన ఆహారం తీసుకుని వెళ్లేవాడిని. అక్కడికి వెళ్లాకా మరో ప్రపంచంలోకి వెళ్లిపోయే వాడిని' అని తెలిపారు. దిన పత్రికలు, రేడియో వంటి సదుపాయాలేవీ లేని ప్రాంతంలో ప్రశాంతమైన జీవితాన్ని గడపడం చాలా హాయినిచ్చేదని అన్నారు. ఇలా జీవించినప్పుడు ఇతరులు మన గురించి ఏమనుకుంటారో తెలుసుకోవచ్చన్నారు.

అందరిలోనూ ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, దాన్ని నిరూపించుకోవాలి తప్ప ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడడం వల్ల కాలం వృథా అవు తుంది తప్ప ప్రయోజనం ఉండదని యువతకు ఉద్బోదించారు.

ఫేస్‌బుక్ పోస్టుతో కలకలం రేపిన యువకుడి అరెస్ట్!

వాషింగ్టన్, జనవరి 23: నేను చూసిన ప్రతీ అమ్మాయిని చంపేయడమే నా ధ్యేయం అంటూ ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టి న ఓ యువకున్ని అమెరికా పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు.. అమెరికాలోని ప్రోవో ప్రాంతానికి చెందిన క్రిస్టో ఫర్ డబ్ల్యూక్లిరీ అనే యువ కుడు 'ఇంపల్స్ కంట్రోల్ డిసార్డర్'తో బాధపడుతున్నాడు. దాంతో పాటు ప్రతీ చిన్న విషయానికి ఆత్మహత్య చేసుకో వాలనే స్వబావం కలిగి ఉన్నాడు. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం ఫేస్ బుక్ లో కొన్ని వివాదాస్పద పోస్టులు పెడుతూ.. అనుమానాలు రేకెత్తించాడు.'అతి త్వరలోనే ఎక్కువ మందిని చంపిన వ్యక్తిగా నిలువబోతున్నాను. నేను చూసిన ప్రతీ అమ్మాయిని చంపడమే నా ధ్యేయం. ఎందుకంటే నాకు ఇంత వరకు ఒక్క గర్ల్ ఫ్రెండ్ కూడా లేదూ. ఇప్పటికీ నేను వర్జిన్‌నే. ఇందుకు కారణం వారు నన్ను రిజెక్ట్ చేయడమే. అందుకే నన్ను తిరస్కరించిన అమ్మా యిలకు సరైన గుణపాఠం చెప్పాలనుకుంటున్నాను. నేను చావడానికి సిద్ధమయ్యాను. చనిపోవడానికి సిద్ధమైన వ్యక్తి కంటే ప్రమాదకరమైనది ఏదీ లేదు' అంటూ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశాడు. అయితే క్లిరీ ఇలా పోస్ట్ చేసిన వారాం తంలోనే ప్రోవోలో ఓ భారీ మహిళా ర్యాలీ జరగనుంది. ఈ పోస్టులతో అప్రమ త్తమైన పోలీసులు ఎఫ్‌బీఐ సాయంతో ట్రేస్ చేసి క్లిరీని అరెస్ట్ చేశారు. ఈ విషయం గురించి క్లిరీ తాను పోస్టులు పెట్టిన మాట వాస్తవమేనని ఒప్పుకున్నాడు. కానీ బెదిరింపు మెసేజ్ లు రావడంతో వెంటనే వాటిని తొలగించినట్లు తెలిపాడు.

జయలలిత స్మారక స్థూపాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను తిరస్కరించిన మద్రాస్ హైకోర్టు



చెన్నై, జనవరి 23: మరినా బీచ్‌పై మాజీ ముఖ్యమంత్రి, ఎఐఎడిఎమ్‌కె జనరల్ సెక్రటరీ జె.జయలలిత జ్ఞాపకస్థూపాన్ని నిర్మించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించింది. జ్ఞాపకస్థూపం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ దేశీయ మక్కల్ శక్తికి చెందిన ఎమ్.ఎల్ రవి వేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి ఎమ్.సత్యనారాయణన్, పి.రాజ మణిక్కమ్‌ల బెంచ్ తిరస్కరించింది. జ్ఞాపకస్థూపం నిర్మాణం కోసం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయకూడదని, ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తాన్ని కూడా తిరిగి రాబట్టుకునే ప్రయత్నం చేయాలని, ఒకవేళ జ్ఞాపక స్థూపాన్ని నిర్మించాలనుకుంటే జయలలిత ఆస్తి నుంచి లేదా ఇతర మార్గాల ద్వారా డబ్బును సేకరించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. అక్రమంగా ఆర్జిన ఆస్తులని సుప్రీంకోర్టు రూఢీ చేసి, ట్రయల్ కోర్టు ఖైదీగా నిర్ధారించిన వారి జ్ఞాపకార్థం స్థూపాన్ని నిర్మించకూడదని ఆయన పిటిషన్‌లో స్పష్టం చేశారు.

నవాజ్ షరీఫ్‌కు మెరుగైన ఆరోగ్యసేవలు అవసరం



లాహోర్, జనవరి 23: పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి, అక్రమాస్తుల ఆర్జన కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న నవాజ్ షరీఫ్ గుండె సంబంధిత జబ్బుతో బాధపడుతు న్న కారణంగా ఆ బాధ నుంచి ఆయనకు ఊరట కల్పించేందుకు నాణ్యమైన, శక్తి వంతమైన మందులను అందించాలని మెడికల్ రిపోర్టులో పేర్కొ టన్నట్లు మీడియా వెల్లడిం చింది. లాహోర్‌లో ఏడు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించాల్సి న నవాష్ షరీఫ్‌కు గుండెసం బంధిత సమ స్యలు ఎదురు కావడంతో ఆయనను ఆస్ప త్రికి తరలించారు. 69 సంవత్సరాల నవాజ్ షరీఫ్‌ను కోట్ లక్ పత్ జైలు నుంచి లాహోర్‌లోని పంజాబ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్డియాలజీ (పిఐసి)కి తరలించారు. ఆస్పత్రిలో నవాజ్ షరీఫ్ పరీ క్షలు నిర్వహించిన తర్వాత ఆయ న తిరిగి జైలుకు తీసుకువచ్చారు. పరీక్షల రిపోర్టు ప్రకారం నవాజ్ షరీఫ్ ఆరోగ్య పరి స్థితి సీరియస్‌గా లేదని, ఆయనకు నాణ్య మైన మందులు అందించాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని సీనియర్ డాక్టరు తెలియ చేశారు. గుండెకు రక్తప్రసరణ జరిగే ఎల్‌వి పంప్ 56 శాతం బాగానే ఉంద ని పేర్కొ న్నారు. కానీ గుండెకు రక్త ప్రసరణ జరిగే ఎడమ వైపు ఉండే పంపు మాత్రం పాడైం దని ఆయన వెల్లడించారు. పాకిస్థాన్ కు మూడు సార్లు ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్‌కు మెరుగైన ఆరోగ్యసేవలు అందించా లని షరీఫ్ తమ్ముడు షాబాజ్ షరీఫ్ ప్రభు త్వాన్ని కోరారు. జైలులో ఉన్న నవాజ్ షరీ ఫ్‌ను గత వారం స్పెషల్ మెడికల్ బోర్డు పరీక్షలు నిర్వ హించింది. అప్పటికి ఆయన ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నట్లు తేల్చింది.

ప్రధాని అభ్యర్థిగా నరేంద్ర మోడీ ఉంటే మద్దతు ఇచ్చేది లేదు!: తేల్చి చెప్పిన శివసేన!



ముంబయి, జనవరి 23: మరికొన్ని నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేప థ్యంలో అధికార బీజేపీకి మిత్ర పక్షం శివసేన షాక్ ఇచ్చింది. బీజేపీ తరఫున ప్రధాని అభ్యర్థిగా మోడీ ఉంటే మద్దతు ఇవ్వబో మని తేల్చి చెప్పింది. ఒకవేళ మోడీకి బదులుగా ఆరెస్సెస్ మూలాలు ఉన్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే మద్దతు ఇసా _మని తెలిపింది. ఈ విషయమై శివసేన సీనియర్ నేత సంజయ్ రౌత్ మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ కేవ లం తన గురించే ఆలోచిస్తుందని విమర్శించారు. అందువల్లే తమ దారి తాము చూసుకుంటున్నామని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నకల్లో ఏ పక్షానికి పూర్తి మెజారిటీ రాబోదని, హంగ్ ఏరప్డటం ఖాయం అని జోస్యం చెప్పారు. ఇది లా వుంచితే, అటీవల జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు, మోడీని మళ్లీ ప్రధానిని చేసేందుకు కార్యకర్తలంతా కృషి చేయాలని నితిన్ గడ్కరీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

బిల్లు చూసి షాక్ కొట్టింది!

లక్నో, జనవరి 23: కరెంటు తీగ పట్టుకుంటే షాక్ కొట్టడం సహజం. కానీ, కరెంటు బిల్లు చూసి అంతకన్నా షాక్‌కి గురయ్యాడో వ్యక్తి. గృహ అవసరాల నిమిత్తం వాడిన కరెంట్‌కు గాను ఏకంగా రూ. 23 కోట్లు బిల్లు వేశారు విద్యుత్ అధికారులు. వివరాలు.. యూపీ కనౌజ్‌కు చెందిన అబ్దుల్ బసిత్ తన ఇంటి అవసరాల నిమిత్తం నెలకు రెండు కిలో వాట్ల కరెంటును వినియోగించుకున్నాడు. ఇందుకు గాను విద్యుత్ శాఖ అధికారులు అతనికి ఏకంగా 23,67,71,524 రూపాయల బిల్లు వేశారు. ఇంత భారీ మొత్తంలో వచ్చిన బిల్లు చూడగానే అబ్దుల్‌కు నిజంగానే షాక్ కొట్టింది.వెంటనే అధికారుల వద్దకు పరిగెత్తి పరిస్థితి వివరించాడు. ఈ విషయం గురి ంచి అబ్దుల్ మాట్లాడుతూ.. 'బిల్లు చూడగానే షాక్ అయ్యాను. ఇది నా ఒక్కని బిల్లా.. లేకా రాష్ట్రం మొత్తం బిల్లా అనే విషయం అర్థం కాలేదు. జీవితాంతం సంపాదించినా కూడా ఇంత బిల్లు నేను కట్టలేను' అంటూ వాపోయాడు. ఈ విషయం గురించి అధికారులు మాట్లాడుతూ.. 'మీటర్ రీడింగ్‌లో జరిగిన పొరపాట్ల వల్ల ఇలాంటి తప్పిదాలు జరుగుతుంటాయి. వీటిని సరి దిద్దుతాము. ఆ తర్వాతే బిల్లు కడితే సరిపోతుంద'ని తెలిపారు.

ప్రధానిని ఫాలో అవుతున్న ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్



భువనేశ్వర్, జనవరి 23: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు పాలక బీజేడీ చీఫ్, ఒడిషా సీఎం నవీన్ పట్నాయక్ పావులు కదుపుతున్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు సమదూరం పాటిస్తామని ఇప్పటికే ప్రకటించిన పట్నాయక్ ఆ దిశగా ప్రచార పర్వాన్ని పరుగులెత్తించేందుకు సన్నద్ధమయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ఒడిషాలో ర్యాలీలు నిర్వహించిన ప్రాంతాలన్నిటిలో భారీ బహిరంగ సభలకు ఒడిషా సీఎ ం శ్రీకారం చుట్టారు. గత ఏడాది డిసెంబర్ 24 నుంచి జనవరి 15 మధ్య ప్రధాని మోడీ ఒడిషాలోని ఖుర్దా, బరిపద, బొలన్‌గిర్‌లలో భారీ ర్యాలీలను ఉద్దేశించి ప్రసంగించగా, ఇప్పుడు ఆయా ప్రాంతాల్లో భారీ సభలకు హాజరుకావాలని నవీన్ పట్నాయక్ నిర్ణయించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రధాని మోడీ పశ్చిమ ఒడిశాలో జర్సుగుడలో బహిరంగ సభలో పాల్గొనగా గురువారం అదే ప్రాంతంలో పట్నాయక్ భారీ బహారంగ సభలో పాల్గొంటారని బీజేడీ సీనియర్ నేత వెల్లడించారు.ఇక బొలన్‌గిరిలో ఈ నెల 24న జరిగే బహారంగ సభకు సీఎం హాజరు కానున్నారు. మరో వైపు భువనేశ్వర్‌కు కొద్ది దూరంలోనే ఉన్న ఖుర్ధాలోనూ త్వరలోనే సీఎం బహిరంగ సభ ఏరా ్పటు చేసేందుకు పార్టీ శ్రేణులు సన్నహాలు చేస్తున్నాయి. ఒడిషాలో మెరుగైన విజయాలు సాధించేందుకు ఉవ్విళ్లూరుతున్న బీజేపీకి చెక్ పెట్టేందుకే సిఎం నవీన్ పట్నాయక్ ఈ తరహా వ్యూహంతో ముందు కెళుతున్నారని బీజేడీ వర్గాలు పేర్కొన్నాయి.





Career
విద్య-ఉపాధి-వికాసం

విజయపథానికి సమయపాలనే

తొలిమెట్టు



టైమ్ ఈజ్ లైఫ్. టైమ్ ఈజ్ ఇర్రీప్లేస్‌మెంట్. అనుక్షణం మా ప్రియపాఠకులైన మీ మహోన్నతిని ఆకాంక్షించే మేము మీ జీవితాన్ని ఉన్నతోన్నత శిఖరాలకు చేర్చే 'కాలం యొక్క అమూల్యమైన విలువను మీకు తెలియచేసి.. దాన్ని నాలుగు చేతులతో ఉపయోగించుకుంటూ సద్వినియోగపరచుకునేలా మిమ్మల్ని తీర్చిదిద్దే చిరు ప్రయత్నమే ఈ కాలసమయపాలన. నాకు ఈ ప్రపంచంలో నాకు టైమ్‌లేదు" అనే వాళ్ళంటే మహాకోపం' పరమచిరాకు టైమ్‌లేనంత బిజీగా ఉన్నారా అంటే అదేం ఉండదు. టైమ్‌ను సక్రమంగా వినియోగించుకోవటం తెలియనివారే నేను బిజీ అని , నాకు టైమ్‌లేదు అంటుంటారు. ఒక వ్యక్తికి అయిదారు వ్యాపారాలున్నాయి. వయసు మొన్నీ మధ్యే యాభై దాటింది.ఆ వ్యక్తికి .. మీరు రోజూ ఓ అరగంటన్నా వ్యాయామం చేస్తే.. మీ షుగర్ చాలావరకు కంట్రోల్‌లో ఉంటుంది. అని డాక్టర్ ఎన్నోసార్లు చెప్పారు. ఎక్కడసార్ ! నిద్రలేచింది మొదలుఏవో టెన్షన్స్. వ్యాపారరీత్యా ఎందరో వస్తుంటారు. ఇక ఫోన్‌లకయితే తెల్లవారింది మొదలు విశ్రాంతి ఉండదు. ఓ అరగంట వ్యాయామం చేద్దామంటే సమయమేదొరకట్లేదు. డాక్టర్ ,



నేను బ్రేక్‌ఫాస్ట్ చేసే సరికి పది అవుతుంది. . అంటుండే వారు వ్యాయామం చేయకపోవటమే కాకుండా,

> ప్రపంచంలో
> అసాధ్యం అన్నది ఏదీ లేదు. ప్రతీవ్యక్తికి రోజుకు 24 గంటలసమయం. ఇందులో కొందరు విజయపథంలో ముందుకు దూసుకెళ్తారు, మరి కొందరు వెనకబడటానికి కారణం సమయపాలన పాటించకపోవటమే. ఎవరి సమయం వారి చేతుల్లోనే ఉంటుంది. దానిని సరిగా వినయోగించుకోగలిగిన వారు ఉన్నత లక్ష్యాలను చేరుకోగలుగుతారు

ఆహారనియంత్రణ కూడ సరిగా పాటించక పోవటం.. ఇవి చాలవన్నట్లు మందులు రెగ్యులర్‌గా వేసుకోకపోవటం.. వీటన్నిటి కారణంగా.. నియంత్రణలో లేని షుగర్ కారణంగా కాలికి తగిలిన చిన్న దెబ్బ మానలేదు. ఫలితం.. కాలు సర్జరీ చేసి తొలగించాల్సిన అగత్యం ఏర్పడింది. అదే కాలాన్ని సద్వినియోగం చేసుకోవటం తెల్సి ఉంటే వేళకు వ్యాయమం చేసేవారు, వేళకు ఆహారం తీసుకునేవారు, వేళ తప్పకుండా మందులు వేసుకునేవారు ఇలాంటి ప్రమాదం ఆయనకు జీవితంలో ఎదురయ్యేది కాదు. టైమ్‌లేదు. "అదేవిధంగా చాలా మంది విద్యార్థులు చివరి నిముషం వరకు అనవసర కాలయాపన చేసి, అప్పుడు కంగారు పడుతూ పుస్తకాలను తిరగేస్తూ కన్‌ఫ్యూజన్‌తో తమకు తెలిసిన సమాధానాలను కూడా సరిగా రాయలేకపోతారు. అందుకే విద్యార్థులు ముందునుంచే ఒక ప్రణాళికా బద్దంగా చదివితే ఎలాంటి కన్‌ఫ్యూజన్‌లేకుండా మొత్తం సెలబస్‌ను పర్తిచేసి, పునఃశ్చరణకు సమయం మిగులుతుంది. అనే మాటకు అసలు అర్థమే లేదు. మనందరం సంతోషంగా

నేనే చాలా బిజీ అనేవారికన్నా పదిరెట్లు పనిచేస్తూ కూడా జీవించటానికి కావల్సినంత టైమ్ మనకు ఉంది. నేను బిజీ అనే పదం వారి నోటివెంట రాకుండా ఎప్పుడు ఫ్రీగా చలాకీగా ఉండేవారు ఎందరో ఉన్నారు. కారణం వారికి సమయాన్నేలా సక్రమంగా ఉపమోగించుకోవాలో తెల్సు కనుక. నిజానికి కొందరు క్షణం తీరిక లేకుండా తమ విధుల్లో మేనిగితేలుతూ.. ఉండే మాటవాస్తవమే కానీ చాలామంది ఏ బిజీలేకున్నాబిజీగా ఉన్నట్లు ప్రవర్తించటం తాము చాలా బిజీ అని చెప్పుకోవటం గొప్ప విషయంగా భావిస్తుంటారు. తాము చాలా బిజీ అని చెప్పుకోవలం అదొక గొప్ప విషయంగా భావిస్తుంటారు. క్షణం తీరిక లేనంతగా బాధ్యతల్లో మునిగితేలటం దోషంకాదు. బిజీగా లేకున్న బిజీ అని చెప్పుకోవటమే తప్పు. ఇలా బూటకపు బిజీని నటించి వీరిని వీరే మోసగించుకుంటారు. నిజమైన బిజీ కాలాన్ని శరవేగంతో దొర్లించే వారు నిజంగా అదృష్టవంతులు చిన్న చిన్న సమస్యలు, అనవసరపు చీకూ, చింతలు పట్టించుకునే ఓపిక వీరికుండదు. పనికిరాని, పనికిమాలిన ఆలోచనలు వీరిని వేధించవు. ఎందుకంటే వీరి బుర్ర బిజీగా పనులతో , బాధ్యలతో నిండి ఉంటుంది. కనుక ఉన్న సమయాన్ని అంచనా వేసుకుని ఆ సమయంలో మనం చేయవలసిన పనులెన్నున్నాయి. అవన్నీ చేయగలమా? లేక టెన్షన్ పడతామా? అన్న పంథాలో ముందు చూపుతో ఆలోచించి.. ఓ ప్లాన్ ప్రకారం రేపటి అర్జంట్ అర్జంట్ పనులు ఈరోజే అన్నరీతిగా చేయగల్గితే.. ఈ గజిబిజి బిజీ జీవితంలో ఉండదు. ఉదయం అయిదున్నరకే

ట్రెయిన్ అంటే .. తాము ఇంటికి అయిదుగంటలకు తాళం వేసి స్టేషన్‌కు వెళ్లాలి. అరగంటలో స్టేషనుకు చేరుకుని ప్లాట్‌ఫాం తెల్సుకుని తమ బోగి వెతుక్కుని సామానులతో, పిల్లలతో రైలు ఎక్కేసరికి అదికదులుతూ ఉంటుంది. ఇంతకన్నా ముందే ఇంటినుంచి బయలుదేరాలంటే. మూడింటికే నిద్రలేవాలి, సర్దుకోవాలి అంటే హడావుడి, కనుక ముందు రోజు రాత్రే ప్రయాణానికి అవసరం అయినవన్నీ సిద్ధం చేసుకుని కేవలం అలా లేచి స్నానం చేసి సూట్‌కేస్‌లు పట్టుకొని ఆటో ఎక్కే విధంగా రెడి అయిపోతే, నాలుగ్గంటలకు నిద్రలేచి నాలుగున్నరకు బయలుదేరినా హడావుడీ గజిబిజి లేకుండా స్టేషనుకు చేరుకోవచ్చన్న ఆలోచనతో.. ముందు రోజు రాత్రి ఇంటిల్లిపాదీ ఒకచోట చేరి.. ఒక్కొక్కటే అన్నీ సర్దుకుంటే.. తలా ఒక చెయ్యి వేస్తారు. కనుక పాపం ఆ ఇంటి ఇల్లాలికి టెన్షన్ ఉండదు. మమ్మీ వాటర్‌బాటిల్స్ పెట్టావా అని కూతురు గుర్తుచేస్తే.. డాడీ మీరు మీరు హడావుడిలో రిజర్వేషన్స్ చేసుకున్న టికెట్స్ మరచిపోతారు ముందుగానే మీ పర్స్‌లో పెట్టేసుకోండి. అని కొడుకు జాగ్రత్త చెపుతాడు రేపటి పనులన్నీ ముందురోజే లీజర్‌గా చేసుకోవటంతో కొంచెం బిజీగా ఉంటే ఉండవచ్చు కానీ ఈ బిజీలో గజిబిజి టెన్షన్ ఉండదు. హడావుడి, అరుపు లు కేకలు ఉండవు. మేం ముందుగా చెప్పినట్లు మీరంతా బిజీగానే ఉండాలి. మహా బిజీగా కాలాన్నికరి గించి.. మంచి స్థాయికి చేరి గొప్పవారు కండి. అయితే మీ బిజీ గందరగోళం గజిబిజి బిజీ కాకూడదు. ఎప్పుడూ శాంతం, ప్రశాంతమైన బిజితోనే కాలంతో ప్లాన్‌గా పరుగులు తీయాలి. అనవసర కాలక్షేపాలతో.. పనికిమాలిన సొల్లు కబుర్లతో కాలహరణ చేయకుండా.. మీరే రంగానికి చెందిన వారైనా కాలమనే నిచ్చెనపై నిమిషాల మెట్లు చకచకా ఎక్కుతూ .. మెట్టు మెట్టుకూ మీ జీవితాన్ని ఒక్కొక్క మెట్టూ పైపైకి తీసుకెళ్తూ ప్రతినిమిషాన్ని సద్వినియోగ పరచుకుంటూ.. ప్రగతి పథంలో దూసుకు పోండి. మీ జీవితంలో గొప్ప మార్పు తెచ్చే ఈ శీర్షికను మాత్రం మిస్‌కాకుండా ఫాలోకండి. ఈ తొలి భాగం చదివాక మీరు నేర్చుకుంది.. టైమ్ మేనేజ్ మెంట్ పాటించక.. ముందుగా ప్లాన్‌గా ఉండక జీవితాన్ని గజిబిజి బిజీగా తయారు చేసుకోకూడదన్న" నిజం ముందు చూపుతో ప్లాన్‌గా ఉండటం అలవరచుకోండి.

లక్ష్యసాధనకు ఉత్సాహామే ప్రధానం!

'ఉత్సాహం లేనిదే గొప్పతనాన్ని సాధించలేము' అన్నారు ఎమర్సన్. విజయం సాధించాలంటే ఎన్నటికీ అలసిపోని ఉత్సాహం ఉండాలి.

ఉదయం లేచి టీవి చూస్తే యాంకర్లు చక్కటి చిరునవ్వుతో ఎనలేని ఉత్సాహంతో మనల్ని పలకరిస్తారు. వారి పెదవుల్లో వెల్లివిరిసే ఉత్సాహం మనలో ఓ కొత్త నూతనోత్సాహాన్ని నింపుతుంది. అలాగే కాలేజీల్లో, స్కూళ్ళల్లో మనం ఎంతోమందిని టీచర్లని చూస్తుంటాం. వారిలో ఉత్సాహం పొంగిపొరలే వారిని మనం ఇష్టపడుతాం. అలాగే మనం ఎంతోమందిని కలుసుకోవడానికి ఆఫీసులకెళ్తాం. అక్కడ నవ్వుతూ విష్ చేసే రిసెప్షనిస్టులు, నర్సులు మనలో ఉత్సాహాన్ని నింపుతారు.



కాబట్టి ఏ రంగంలో విజయం సాధించాలన్నా అంతులేని ఉత్సాహంతో ఉండాలి. ఆ ఉత్సాహం సహజంగా రావాలి తప్ప తెచ్చిపెట్టుకున్నదై ఉండకూడదు. అది పరీక్ష కోసం కానీయండి, ఉద్యోగం కోసం కానీయండి, వ్యాపారంలో కానీయండి అంతులేని ఉత్సాహంతో ముందుకు సాగాలి. 'అబ్బే! అది నేను సాధించగలనా? అది సక్సెస్ అవుతుందా' అన్న నిరాశవాదం ఎప్పుడూ పనికిరాదు.

కొంతమంది ఎప్పుడుచూసినా నిద్రపోతూనో, ఆవలిస్తూనో ఉంటారు. చాలా నెమ్మదిగా పీతలా చేస్తారు ఏ పనైనా. అలాంటివారిని చూస్తే మనకు చికాకు వేస్తుంది. వారి నీరసం మనకు ఎక్కడ అంటుకుంటుందా అని భయం వేస్తుంది. అలాంటి నీరసపు మొహాలు, డల్ శరీరాలు మీవి కానివ్వకండి. అలాంటివారిని కలిసి మీ శరీరంలో వున్న కొద్దిపాటి ఉత్సాహాన్ని పోగొట్టుకోకండి.

విజయం సాధించాలంటే మీ మనస్సు, శరీరం అణువణువూ సెలయేరులా ఉత్సాహంతో పరవళ్ళు తొక్కుతూ పారుతూ ఉండాలి. అప్పుడే మన శరీరం జలపాతంలా ఉరుకుతూ యాక్టివ్‌గా ఉంటుంది. ఈ ఉత్సాహాన్ని మించిన గుణం మరొకటి లేదు. ఈ ఉత్సాహంతోనే మనం మన క్రిందివారిని ప్రోత్సాహపరుస్తూ ముందుకు సాగేటట్లు చేయగలం. ఎన్ని ప్రతికూల పరిస్థితులు వచ్చినా వెరువక ముందుకు సాగేవారే ఎట్టకేలకు విజయాన్ని సాధించగలరు.

మీకు ఆంజనేయస్వామి గుర్తున్నారు కదా! ఎన్ని కష్టాలు వచ్చిన వెరవక అమితోత్సాహంతో విజయం సాధిస్తారు. ఉత్సాహం ఉన్నవారి దగ్గరే బలం వుంటుంది. మీరే పని చేయాలనుకున్నా అలాంటి ఉత్సాహం కావాలి. అలాంటి తిరుగులేని ఉత్సాహాన్ని పొందటం ఎలానో చూద్దాం.

మీరు సహజంగా ఉండండి:

కొంతమంది వ్యక్తులు తెచ్చిపెట్టుకున్న ఉత్సాహంతో ఉంటారు. ఏదైనా పార్టీ లేదా సమావేశం ఉన్నప్పుడు యమ ఏక్టివ్‌గా ఉన్నట్లుగా నటిస్తారు. అలాకాక సహజంగానే మీరెప్పుడూ రోజంతా సంతోషంగా ఉండండి. అందుకోసం మీరు ఏం చెయ్యాలో చూద్దాం.

♥. మొహం నుండి ఎప్పుడూ చిరునవ్వు వెలుగుతుండాలి.

♥.. సంతోషం మీరున్న పరిసరాల్లో కొట్టొచ్చినట్లుండాలి.

♥. జీవితమంతా సుందరవనం అన్నట్లుగా సున్నిత భావాలు పెంచుకోవాలి. మనుషుల పట్ల కోపం, ద్వేషం, అసహనం, జెలసీ లాంటి ప్రతికూల భావాలను విడనాడండి.

♥.. ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలి.

మీ భావోద్వేగాలను నిర్భయంగా ప్రకటించండి

మీలో కలిగే సంతోష భావోద్వేగాలను నిర్భయంగా ప్రకటించండి. జీవితంలో లేదా కార్యాలయంలో జరిగే ప్రతి ప్రత్యేక సందర్భాన్ని ఇతరులతో పంచుకోండి.

గమ్యాలను నిర్దేశించుకోండి

గమ్యం లేకుండా మీరు ఉత్సాహంగా ఎలా ఉండగలరు? జీవితంలో ఒక గమ్యం కోసం పాటుపడుతున్నప్పుడు ఉత్సాహం సైతం మీలో పొంగి పొరలుతుంది.

కొన్ని రకాల శారీరక పద్ధతులను ప్రాక్టీసు చేయండి

మీలోని ఉత్సాహాన్ని పెంపొందించుకోవాలంటే తరచూ మాట్లాడుతూ ఉండండి. నవ్వటానికి రెడీగా ఉండండి. చిరునవ్వు చిందించండి. ఊపిరి గాఢంగా పీల్చండి. ఆఖరికి టెలిఫోన్‌లో సైతం మాట్లాడుతున్నప్పుడు మీలోని ఉత్సాహం అవతల వ్యక్తికి తెలియాలి.

పాడిపరిశ్రమలో విద్యావకాశాలు

మనది వ్యవసాయ ఆధారిత దేశం. దాని తర్వాత స్థానం పాడిపరిశ్రమదే. ఇలా పాడి పరిశ్రమకు ఈ మధ్య కాలంలో బాగా డిమాండ్ పెరిగిందనే చెప్పాలి. దీనికి అనుగుణంగానే ఇందులో విద్యావకాశాలు,ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయి. అవి ఎలా ఉన్నాయో చూద్దాం. ఆహార సాంకేతిక పరిజ్ఞానం, ప్రాసెసింగ్‌లో భాగంగా పాలు, పాల ఉత్పత్తులను ప్రాసెస్ చేయడంలో సాంకేతిక విధానాన్ని డెయిరీ టెక్నాలజీ అంటారు. దీనిలో నాణ్యమైన పాలను ఎలా ప్రాసెస్ చేయాలి. పాల ద్వారా వచ్చే అనేక ఉత్పత్తులను ఎలా తయారు చేయాలి, అదేవిధంగా వాటిని ఎలా నిల్వచేయాలి అన్నది తెలుసుకుంటారు. పాడి పరిశ్రమపై ఆసక్తి ఉన్న వారు ఈరంగంలో ఉపాధిగా చేసుకోవాలను కునేవారు డెయిరీ టెక్నాలజీని ఎంచుకోవచ్చు.

కోర్సులు: దీనిలో రెగ్యులర్ లేదా దూరవిద్య ద్వారా ఈ కోర్సులను చేయవచ్చు. దీనికి భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంటుందనే చెప్పవచ్చు. ఇందులో గల కోర్సులు డిప్లొమా ఇన్ డెయిరీ టెక్నాలజీ, డిప్లొమా ఇన్ ఫుడ్ అండ్ డెయిరీ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్‌డిప్లొమా ఇన్ డెయిరీ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇవన్నీ డిప్లొమా కోర్సులు, ఇవికాకుండా పిజి కోర్సులు కూడా ఉన్నాయి.

పిజి కోర్సులు: ఎంటెక్ ఇన్ డెయిరీ మైక్రోబయాలజీ, ఎంటెక్ ఇన్ డెయిరీ ఇంజినీరింగ్ , -ఎంటెక్ ఇన్ యానిమల్ బయోకెమి స్ట్రీ, -ఎంటెక్ ఇన్ బయోటెక్నాలజీ, -ఎంటెక్ ఇన్ యానిమల్ జెనటిక్స్ అండ్ బ్రీడింగ్, -ఎంటెక్ ఇన్ డెయిరీ టెక్నాలజీ,దీనికి కావలసిన అర్హతలు చూద్దాం.

అర్హతలు: డిగ్రీ కోర్సులకు మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో, 50% మార్కులతో ఇంటర్‌లో సాధించిన మెరిట్‌ఆధారంగా అడ్మిషన్లుఉంటాయి.

పిజి కోర్సులు: బిఇ,బిటెక్‌లో తీసుకున్న స్పెషలైజేషన్ల ఆధారంగా పిజిలో డెయిరీటెక్నాలజీ చేయవచ్చు. వీటి కాలపరిమితి రెండేండ్లు. వీటిలో ప్రవేశాలు పొందడమెలాగో చూద్దాం. దేశస్థాయిలో icarl న్యూఢిల్లీ నిర్వహించే ఆలిండియా ఎంటెన్స్ ఎగ్జామినేషన్ ఫర్ అడ్మిషన్స్(AIEEA) ఎంట్రెన్స్‌లో చూపిన ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.కొన్ని కాలేజీలు రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఎంసెట్ వంటి ఎంట్రెన్స్‌ల ఆధారంగా కూడా ప్రవేశాలను కల్పిస్తున్నారు.

సంస్థలు: రాష్ట్రంలో పివి నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్, కామారెడ్డి కాలేజీల్లో డెయిరీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. నేషనల్ డెయిరీ అండ్ సైన్స్ టెక్నాలజీ, ఉదయపూర్, గురు ఆనంద్‌దేవ్ కాలేజ్ ఆఫ్ డెయిరీ అండ్ సైన్స్ టెక్నాలజీ, లూథియానా, ఇగ్నో న్యూఢిల్లీ, కాలేజ్ ఆఫ్ ఫుడ్ అండ్ డెయిరీ



టెక్నాలజీ, అలహాబాద్, దేశ్‌భగత్ యూనివర్సిటీ, పంజాబ్ , నేషనల్ డెయిరీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, కర్నాల్, కేరళ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, త్రిస్సూర్, ఇందిరాగాంధీ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, ఆనంద్, ఆంధ్రాయూనివర్సిటీ,విశాఖపట్నం, శ్రీవెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, తిరుపతి.

డిగ్రీ ప్రోగ్రామ్‌లు

బిటెక్ ఇన్ డెయిరీ టెక్నాలజీ, -బిఇ ఇన్ డెయిరీ టెక్నాలజీ, బిఎస్సి ఇన్

ఆర్మీలో ఖాళీలు

దేశంలోనినాలుగో జోన్ లని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్. మహారాష్ట్ర,కేరళ, కర్నాటక



రాజస్థాన్ తమిళ్‌నాడు గుజరాత్, గోవా, పాండిచ్చేరి, దాదర్ నగర్ హవేలీ, డయ్యు డామన్ లక్ష్యద్వీప్ ఖాళీగా ఉన్న సైనిక బెటాలియన్ , గార్డ్స్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి హైదరాబాద్‌లోని మౌలాలీ ఆర్మీ సెంటర్ దరఖాస్తులను కోరుతుంది.

పోస్టు: గార్డ్స్-75, గ్రేనడియర్స్-10 **ఖాళీలసంఖ్య:** 85, **అర్హతలు:** సాధారణ సైనికులు కనీసం 45%మార్కులతో పదవతరగతి పాసైన వారై ఒుండాలి. సైనికట్రేడ్స్‌మెన్‌కి పదవ తరగతి పాసై ఉండాలి.హౌస్‌కీపింగ్, మెస్ కీపర్‌లైతే ఎనిమిదవ తరగతి చదివినా అర్హులే. సైనిక క్లర్క్ ఇంటర్ లేదా 10+2 60% మార్కులతో ఉతీ్తర్ణులై ఉండాలి. **వయోపరిమితి:** ఉద్యోగంలో చేరేనాటికి 18 నుంచి 42సంవత్సరాల లోపు ఉండాలి. **శారీరక ప్రమాణాలు:** ఎత్తు: 160 సెం.మీ, కనీసం 50 కిలోల బరువు కలిగి ఉండాలి. ఛాతీ: 77 సెం.మీ, గాలిపీల్చినప్పుడు కనీసం 5 సెం.మీ వ్యాకోచించాలి. **ఎంపికవిధానం:** రాతపరీక్ష, పిఎస్‌టి, స్కిల్ టెస్ట్ ద్వారా, రాతపరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి3.

ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో పోస్టులు

చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ కిందిఅప్రెంటిస్‌ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** గ్రాడ్యుయేట్ అప్రెంటిస్- 100 టెక్నీషియన (డిప్లిమా) అప్రెం టిస్-120 శిక్షణ కాలం ఏడాది **అర్హత:** సంబంధిత బ్రాంచుల్లో ఇంజినీరింగ్ డిప్లొమా, బిఇ/బిటెక్ ఉత్తీర్ణత.**ఎంపికవిధానం:** విద్యార్హతలో ప్రతిభ ఆధారంగా **దరఖాస్తువిధానం** : ఆన్‌లైన్, **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి 6 వెబ్‌సైట్: http:www.icf.infianraail

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌లో..

న్యూఢిల్లీలోని నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **పోస్టులు:** మేనేజ్‌మెంట్ ట్రైనీ, సీని యర్ ట్రైనీ, డిప్లొమా ట్రైనీ తదితరాలు .**ఖాళీలు:** 260 **అర్హత:** ఐటిఐ, ఇంటర్ ,ఇంజినీరింగ్ డిగ్రీ బిఎస్సీ, పిజి, ప్రొఫెషనల్ డిగ్రీ (లా) ఎంబిఎ, కంప్యూటర్ పరిజ్ఞానం, అనుభవం. **దరఖాస్తు విధానం** : ఆన్‌లైన్, **దరఖాస్తు ఆఖరు తేదీ:** ఫిబ్రవరి9 వెబ్‌సైట్ :https:// www.indiasrrds.com/

డేటా అనలిస్టులు

యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ.. స్కూల్ ఆఫ్ ఓపెన్ లెర్నింగ్ ఒప్పంద ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **పోస్టులు:** డేటా అనలిస్ట్, జూనియర్ కన్సల్టెంట్ తదితరాలు. **ఖాళీలు:** 9 **ఒప్పంద కాలవ్యవధి:** 6 నెలలు **అర్హత:** ఎంబిఎ, బిటెక్/ బిఇ/ఎంసిఏ/ఎంఎస్సీ/, గ్రాడ్యుయేషన్, డిప్లొమా, అనుభవం. **దరఖాస్తువిధానం:** ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్. **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్ర వరి8.**వెబ్‌సైట్:** https://sol.du.ac.in

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co



రాణించిన బౌలర్లు

కివీస్‌పై తొలివన్డేలో టీమిండియా విజయం

నేపియర్: భారత్-న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో కోహ్లీ సేన బోణీ కొట్టింది. తొలి వన్డేలో టీమిండియా 8వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి వన్డేలో టీమిండియా బౌలర్లు అదరగొట్టారు. కుల్దీప్ (4/39), షమీ (3/19), చాహల్ (2/43), కేదార్ జాదవ్ (1/17)లు చెలరేగడంతో 38ఓవర్లలో న్యూజిలాండ్ పర్యాటక జట్టు 157 పరుగులు చేసి ఆలౌటయ్యింది. 158పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియా దూకుడుగా ఆడింది. బోజన విరామం తర్వాత మైదానంలోకి వచ్చిన భారత బ్యాట్స్‌మెన్ అస్తమిస్తున్న సూర్యుడి కిరణాలను

ధావన్ అర్ధసెంచరీ

తట్టుకోలేకపోయారు. ఫలితంగా మ్యాచ్‌ను 30నిమిషాల పాటు నిలిపివేశారు. దీంతో డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం మ్యాచ్‌ను 49 ఓవర్లకు కుదించి టీమిండియాకు 156 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. కివీస్ నిర్ధేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని 34.5ఓవర్లలోనే ఛేదించింది. ధావన్ అర్ధశతకం చేయడంతో ఛేదనలో టీమిండియా పెద్దగా కష్టపడాల్సిన అవసరం రాలేదు.

కివీస్ బ్యాటింగ్ సాగిందిలా...

తొలుత కివీస్ కెప్టెన్ విలియమ్సన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే కివీస్‌కు ఆఆనందం ఎంతో సేపు





నిలవలేదు. తొలి ఐదు ఓవర్లలోనే ఆతిథ్య జట్టు ఓపెనర్లను కోల్పోయింది. షమీ వేసిన రెండో ఓవర్ ఐదో బంతికి గప్తిల్ (5)ఔటవగా..నాలుగో ఓవర్ మూడో బంతికి మన్రో (8) వెనుదిరిగాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన కివీస్ కెప్టెన్ కేన్‌విలియమ్సన్ క్రీజులో నిలదొక్కుకున్నాడు. రాస్ టేలర్‌తో కలిసి స్కోరు బోర్డును నిలబెట్టే ప్రయత్నం చేశాడు. క్రీజులో కుదురుకుంటున్న ఈ జోడీని చాహల్ విడదీశాడు. చాహల్ వేసిన 15వ ఓవర్‌లో టేలర్ అతనికే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో విలియమ్సన్-టేలర్ భాగస్వామ్యానికి తెరపడింది.ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు తనదైన శైలిలో సారథి విలియమ్సన్ రాణించాడు. టీమిండియా బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ మెల్లిగా స్కోరును పెంచే ప్రయత్నం చేశాడు. ఈక్రమంలోనే వన్డే కెరీర్‌లో 36వ అర్ధసెంచరీ నమోదు చేశాడు. రాస్ టేలర్‌తో 34 పరుగులు, నికోలస్‌తో 31 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన లాథమ్(11), నికోలస్(12) క్రీజులో నిలదొక్కుకున్నాడనే సమయంలో జాదవ్ బౌలింగ్‌లో కుల్దీప్ యాదవ్ అద్భుత క్యాచ్‌కు వెనుదిరిగాడు. , శాంటర్న్(14) షమీకి వికెట్ల ముందు దొరికిపోయి అతడు సైతం తక్కువ పరుగులకే పెవిలియన్ చేరారు. మరోవైపు కెప్టెన్ విలియమ్సన్ ఒంటిపోరాటం చేశారు. ఈక్రమంలో విలియమ్సన్ అర్ధశతకం నమోదు చేశాడు. వన్డేల్లో అతడికిది 36వ అర్ధసెంచరీ. అయితే 34వ ఓవర్‌లో 64 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద విలియమ్సన్ కుల్‌దీప్ పెవిలియన్‌కు పంపించాడు. విలియమ్సన్ (64), రాస్ టేలర్ (24) మినహా కివీస్ ఆటగాళ్లు ఎవరూ చెప్పుకోదగ్గ పరుగులు చేయలేకపోయాడు.కివీస్ పతనాన్ని మహ్మద్ షమీ ఆరంభించగా...కుల్దీప్ ముగించాడు. ప్రమాదకరంగా మారుతున్న విలియమ్సన్‌ను ఔట్ చేసిన ఈ లెఫ్టాండర్ బౌర్...అనంతరం టెయిలెండర్ల భరతం పట్టాడు. బ్రాస్‌వెల్ (7), ఫెర్గుసన్(0), బౌల్ట్ (1) పడగొట్టి కివీస్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. దీంతో 38ఓవర్లలోనే న్యూజిలాండ్ 157 పరుగులకే ఇన్నింగ్స్‌ను ముగించింది. భారత బౌలర్లలో కుల్దీప్ 4, చాహల్ 3, షమీ 2 వికెట్లు పడగొట్టగా కేదార్ జాదవ్ ఒక వికెట్ తీశారు.

అర్ధసెంచరీ చేసిన ధావన్....

స్వల్ప విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా దూకుడుగా ఆడింది. సూర్యరశ్మి కారణంగామ్యాచ్‌ను కాసేపు ఆపేశారు. దీంతో 30నిమిషాల తర్వాత మ్యాచ్ పున:ప్రారంభమైంది. బోజన విరామానికి ముందు దూకుడుగా ఆడిన టీమిండియా...బ్రేక్ అనంతరం ఓపెనర్ వికెట్ కోల్పోయింది. పదో ఓవర్‌లో బ్రేస్‌వెల్ వేసిన రెండో బంతికి రోహిత్ శర్మ...గప్తిల్‌కి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ విరాట్ తోడుగా ధావన్ రెచ్చిపోయి ఆడాడు. ఇద్దరూ కలిసి బౌండరీలు బాదారు. కివీస్ బౌలర్లతో ఆటాడుకున్నారు. విరాట్-ధావన్ జోడీ కలిసి జట్టుకు 91 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. ఈ క్రమంలో కోహ్లీ అర్ధశతకం చేసేలా కనిపించాడు. అయితే 29 ఓవర్‌లో కోహ్లీని లాకియా పెర్గూసన్ పెవిలియన్‌కు చేర్చాడు. 29వ ఓవర్‌లో లాకియా వేసిన నాలుగో బంతిని ఆడిన కోహ్లీ (45)...లాథమ్‌కు క్యాచ్ ఇచ్చాడు. అయితే అప్పటికి టీమిండియా విజయానికి 20 పరుగులు మాత్రమే చేయాల్సి ఉంది. తర్వాత క్రీజులోకి వచ్చిన రాయుడు (13)తో కలిసి ధావన్ (75)స్కోరు బోర్డును పరుగులు పెట్టించి 24 పరుగుల అజేయ భాగస్వామ్యంతో టీమిండియా విజయాన్ని అందించాడు. దీంతో ఐదు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1-0ఆధిక్యంలో నిలిచింది.


ధావన్...మరో మైలురాయి

తక్కువ ఇన్నింగ్స్‌ల్లో 6,000 పరుగులు

నేపియర్: టీమిండియా క్రికెటర్ శిఖర్ ధావన్ వన్డే కెరీర్ మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. దీంతో దిగ్గజాల సరసన చోటు దక్కించుకున్నారు. అతి తక్కువ వన్డే ఇన్నింగ్స్‌ల్లో 5వేల పరుగుల మైలురాయిని చేరుకున్న టీమిండియా రెండో క్రికెటర్‌గా నిలిచాడు. కివీస్‌తో జరుగుతున్న తొలివన్డేలో ఆది నుంచి దూకుడుగా ఆడిన గబ్బర్ తన కెరీర్ కీలక మైలురాయిని చేరుకోవడం విశేషం. అతి కొద్ది ఇన్నింగ్స్‌ల్లో ఐదువేల పరుగుల మైలురాయిని చేరుకున్న వారిలో దక్షిణా ఫ్రికా ఆటగాడు హాషీమ్ ఆమ్లా (101 ఇన్నింగ్స్‌లు)తొలి స్థానంలో ఉన్నాడు. తర్వాత ఈఘనతను 114 ఇన్నింగ్స్‌ల్లోనే విండీస్ లెజెండరీ క్రికెటర్ వివ్ రిచర్డ్స్, టీమిండియాసారథి విరాట్ కోహ్లీ సాధించారు. ఇక శిఖర్ ధావన్ కూడా 118 ఇన్నింగ్స్‌ల్లో ఐదువేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. దీంతో క్రికెట్ దిగ్గజం బ్రియన్‌లారా రికార్డును ధావన్ సమం చేశాడు. ధావన్ తర్వాత స్థానంలో కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (119ఇన్నింగ్స్), విండీస్ మాజీ గ్రీనిడ్జ్ (121 ఇన్నింగ్స్), దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఎబి డివిలియర్స్ (124 ఇన్నింగ్స్) ఉన్నారు.

అత్యుత్తమం అయ్యే సత్తా రాహుల్‌కే ఉంది

న్యూఢిలీ : భారత క్రికెట్‌లో మున్ముందు అత్యుతమత క్రికెటర్‌గా మారగలిగే సత్తా కెఎల్ రాహుల్‌కు ఉందని మాజీ క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అన్నాడు. 'కాఫీ విత్ కరణ్' టాక్‌షోలో మహిళలపై



అనుచిత వ్యాఖ్యలు చేసిన భారత క్రికెటర్లు పాండ్యా, రాహుల్‌లు నిషేధం ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. తాజాగా ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గవాస్కర్ మాట్లాడుతూ పేలవ టెక్నిక్, మానసికంగా రాహుల్ ఇబ్బంది పడుతున్నాడు. పరుగులు చేయకపోవడంతో ఆత్మవిశ్వాసం కొరవడింది. గతంలోనే చెప్పాను. అతడు భారత క్రికెట్‌లో అత్యుత్తమంగా మారతాడని అన్నాడు. బ్యాటింగ్ సహా అతడిని వెనక్కి లాగుతున్న అంశాలపై దృష్టిసారిస్తే అత్యుత్తమం అయ్యే సత్తా ఉందని నేనిప్పటికీ నమ్ముతున్నా. అతడి కదలికలపై ఆలోచించాలి. సచిన్ కాస్త ముందుకు జరిగి ఆడతాడు. మరీ ముందుకు కాదు. పక్కకు కాదు. అందుకే ముందుకూ, వెనక్కీ అవసరం మేరకు రాగలుగుతాడని గవాస్కర్ తెలిపాడు. రాహుల్ పరిస్థితి అలా లేదు. అతడు అడుగు వెనక్కి వేసినప్పుడు అవసరమైతే మళ్లీ ముందుకు రాలేకపోతున్నాడు. అతడి గురుత్వాకర్షణ కేంద్రం ముందుకు జరగడంతో బంతిని ఆలస్యంగా ఆడలేకపోతున్నాడని గవాస్కర్ చెప్పుకొచ్చాడు. కాగా, హార్ధిక్ పాండ్యా, కెఎల్‌రాహుల్‌ల భవితవ్యం ఇప్పుడిప్పుడే తేలేలా లేదు. 'కాఫీ విత్ కరణ్' టాక్ షోలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీరిద్దరిపై విచారణ చేపట్టి తుది నిర్ణయం తీసుకునేందుకు వెంటనే అంబుడ్స్‌మన్‌ను నియమించాలని బిసిసిఐ పాలకుల కమిటీ (సిఓఎ) సుప్రీంకోర్టు విజ్ఞప్తి చేసింది. అయితే ఇప్పటిప్పుడు అంబుడ్స్‌మన్‌ను నియమించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన సంగతి తెలిసిందే.

జైలుశిక్ష నుంచి తప్పించుకున్న రొనాల్డో

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: జైలు శిక్ష నుంచి ఫుట్‌బాల్ దిగ్గజం, పోర్చుగల్ కెప్టెన్ క్రిస్టియానో రొనాల్డో తప్పించుకున్నాడు. స్పెయిన్ దేశంలో పన్ను ఎగవేత కేసులో మ్యాడ్రిడ్ కోర్టు అతడికి రూ.152కోట్ల భారీ జరిమానాతో సరిపెట్టింది. ఈ భారీ జరిమానా చెల్లించేందుకు రొనాల్డో



అంగీకరించాడు. దీనికి అంగీకరించని కోర్టు జైలు శిక్ష నుంచి రొనాల్డోను జైటు శిక్ష నుంచి విముక్తిడిని చేసింది. దీని ప్రకారం రొనాల్డో 88లక్షల యూరోలు (సుమారు 152కోట్లు) ప్రభుత్వానికి జరిమానాగా చెల్లించనున్నాడు. స్పెయిన్‌క్లబ్ రియల్ మాడ్రిడ్ తరుపున 2009 నుంచి 2018 వరకు రొనాల్డో ఆడాడు. అయితే 2011-14 మధ్యలో తనకు వచ్చిన ఆదాయాన్ని అతను బాగా తగ్గించి చూపుతూ పన్ను ఎగ్గొట్టే ప్రయత్నం చేశాడు. పైగా నిబంధనల ప్రకారం తక్కువగా పన్ను చెల్లించాల్సి వచ్చే రియల్ ఎస్టేట్‌లో తాను ఈ డబ్బులు సంపాదిం చానంటూ తప్పుడు నివేదికను సమర్పించాడు. ఈ తప్పిదానికి రొనాల్డోపై రూ.118కోట్ల మేర పన్ను ఎగవేతలకు పాల్పడ్డాడనే కేసు నమోదైంది. ఈ కేసులో రొనాల్డోకు సుమారు 23నెలల జైలు శిక్ష పడ్డే అవకాశం ఉండేది. అయితే, కొన్ని రోజుల క్రితం జరిమానా చెల్లించేందుకు సిద్ధమంటూ రొనాల్డో రాజీ ప్రతిపాదన చేశాడు. దీంతో కోర్టు అతడికి అనుకూలంగా తీర్పు వెలువరించింది.



సెరెనా ఓటమి

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మరో సంచలనం నమోదైంది. టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన అమెరికా టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ క్వార్టర్స్‌లో ఓడిపోయింది. బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఏడో సీడ్ కరోలినా ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్) చేతిలో సెరెనా విలియమ్స్ 4-6, 6-4, 5-7తేడాతో విజయం సాధించి సెమీస్‌లో అడుగుపెట్టింది. రెండు గంటల 10నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో చివరకు ప్లెస్కోవానే పైచేయి సాధించింది. తొలి సెట్ కోల్పోయిన సెరెనా అనూహ్యంగా పుంజుకుని రెండో సెట్‌ను సొంతం చేసుకుంది. ఇక, మూడో సెట్ నువ్వా నేనా అన్నట్లు సాగి నప్పటికీ....ప్లెస్కోవానే చివరకు విజయం సాధించింది. ఈ ఓటమితో 24వ గ్రాండ్‌స్లామ్ నెగ్గాలని భావించిన సెరెనా ఆశలు గల్లంతయ్యాయి. మరోవైపు సెరెనా 'ప్లిసో ్కవా ముఖాముఖి రికార్డు 2-2గా నమోదైంది. 2016 యూఎస్ ఓపెన్‌లో సెమీస్‌లో కూడా ప్లిస్కోవా చేతిలో సెరెనా ఓటమి పాలైన సంగతి తెలిసిందే.

పాండ్యా లేనప్పుడే ఈ బాధ : కోహ్లీ

నేపియర్: వన్డే జట్టులో ఆల్‌రౌండర్‌కు ఎంతో ప్రాముఖ్యం ఉంటుందో టీమిండియా సారథి విరాట్ కోహ్లీ నొక్కిచెప్పాడు. యువ ఆటగాడు హార్ధిక్ పాండ్యా ఉంటే బౌలింగ్ విభాగం కూర్పు బాగుంటుందని వెల్లడించాడు. కాఫీ విత్ కరణ్ షోలో పాండ్యా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో బిసిసిఐ అతడిని సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఆల్‌రౌండర్‌ను బట్టే మంచి బౌలింగ్ కూర్పు సాధ్యమవుతుంది. ప్రపంచంలోని అత్యుత్తమ జట్లను చూస్తే అందులో ఇద్దరు, ముగ్గురు ఆల్‌రౌండర్లు ఉంటారు. విజయ్ శంకర్ లేదా హార్ధిక్ పాండ్యా లేకుంటే ముగ్గురు పేసర్లను ఆడించాల్సి వస్తుంది. ఆల్‌రౌండర్ ఆరేడు ఓవర్లు చేస్తే 140 కిలోమీటర్ల వేగంతో వేసే మూడో పేసర్‌ను తీసుకోవాల్సిన అవసరం ఉండదు.



ఇద్దరు ఫాస్ట్‌బౌలర్లు సరిపోతారు. హార్ధిక్ పాండ్యా లేకపోవడంతోనే ఆసియా కప్‌లో ముగ్గురు పేసర్లను ఆడించాం. ప్రతిసారి ఆల్‌రౌండర్ ఉంటే మూడో పేసర్ గురించి ఆలోచించాల్సి అవసరం ఉండదని కోహ్లీ అన్నారు. గెలుపు అనేది చాలా ముఖ్యమైన కారకం. అవకాశాలపై ప్రస్తుతం పరిస్థితుల్లో ఎవరూ నిరాశపడొద్దు. ప్రపంచకప్ ముందు డ్రెస్సింగ్ రూమ్‌లో ప్రశాంతమైన వాతావరణం అవసరం. ఈసిరీస్‌లోనూ కొత్త ఆటగాళ్లకు అవకాశం ఇస్తాం. భిన్న పరిస్థితులకు వారెలా స్పందిస్తారో చూస్తాం. ప్రపంచకప్ లాంటి పెద్ద టోర్నీ ముందు ఆటగాళ్లు అన్ని పరిస్థితుల్లో ఆడేలా ఉండాలి. జట్టుకు సమతూకం అవసరం. న్యూజిలాండ్‌లో బౌండరీలు చిన్నవిగా ఉంటాయి. అందుకే బౌండరీలు రాకుండా బౌలర్లు సరైన ప్రాంతాల్లో బంతులు విసరడం అవసరమని కోహ్లీ పేర్కొన్నాడు.



షమీ ఖాతాలో అరుదైన రికార్డు

నేపియర్: ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా నేపియర్ వేదికగా మెక్‌లీన్ పార్క్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో భారత పేసర్ మహ్మద్ షమీ అరుదైన రికార్డు నెలకొల్పాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ జట్టుకు ఆదిలోనే భారీ ఎదురుదెబ్బ తగిలింది.భారత పేసర్ షమీ తన మొదటి ఓవర్‌లో కివీస్ ఓపెనర్ మార్టిన్ గప్టిల్ (5)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. తద్వారా ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో వన్డేల్లో భారత్ తరుపున అత్యంత వేగంగా వంద వికెట్లు తీసిన బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. షమీ 56మ్యాచుల్లో ఈఘనత సాధించాడు. అతని తర్వాత ఈ జాబితాలో ఇర్ఫాన్ పఠాన్ (59), జహీర్ ఖాన్ (65), అజిత్ అగార్కర్ (67), జవగల్ శ్రీనాథ్ (68) ఉన్నారు.



సెలెక్టర్లకు క్యాష్ రివార్డు

న్యూఢిల్లీ: సుదీర్ఘ ఆస్ట్రేలియా పర్యటనను కోహ్లీసేన విజయవంతంగా ముగించిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి టెస్టు సిరీస్‌ను నెగ్గడంతో పాటు, వన్డే సిరీస్‌ను 2-1తేడాతో టీమిండియా సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అంతకుముందు జరిగిన టీ20 సిరీస్‌ను సమం చేసింది. ఫలితంగా ఆసీస్ గడ్డపై ఏ ఫార్మట్‌లోనూ సిరీస్ కోల్పోని తొలి ఆసియా దేశంగా భారత జట్టు చరిత్ర సృష్టించింది. ఆసీస్ గడ్డపై తొలిసారి టెస్టు సిరీస్ నెగ్గిన నేపథ్యంలో ఆటగాళ్లకు నజరానా ప్రకటించిన బిసిసిఐ...తాజాగా సెలెక్టర్లకు కూడా క్యాష్ రికార్డులను ప్రకటించింది. సెలెక్షన్ కమిటీలోని ఎంఎస్‌కె ప్రసాద్, శరణ్‌దీప్ సింగ్, జితిన్ పరన్జీస్, గగన్ ఖోడా, దేవాంగ్ గాంధీలకు తలో రూ.20లక్షల చొప్పున క్యాష్ రివార్డుని అందజేస్తున్నట్లు బోర్డు అధికారిక ప్రకటన చేసింది. ఎంఎస్‌కె ప్రసాద్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ బిసిసిఐ పాలకుల కమిటీ ఛైర్మన్ వినోద్ రాయ్ ప్రశంసల వర్షం కురిపించాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.

బనగానపల్లె తహశీల్దార్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం

భూబాగోతం బయటపడకుండా ఉండేందుకే కార్యాలయానికి నిప్పు?

బనగానపల్లె, జనవరి 23, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా బనగానపల్లె పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తెల్లవారు జామున భారీ అగ్ని ప్రమాదం జరిగింది. తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డులు, డిప్యూటీ తహశీల్దార్ గదిలో భద్రపరచిన భూరికార్డులు కంప్యూటర్లు, పర్నిచర్ అగ్గికి ఆహుతి అయ్యాయి. వేకువ జుజామున సుమారు 3గంటల సమయంలో ఈప్రమాదం జరగడంతో మంటలను ఆర్పేందుకు చాలా సమయం పట్టింది. దీంతో రికార్డులు కర్నీలు, కంప్యూటర్లు పూర్తిగా తగలబడి పోయాయి. తహశీల్దార్ కార్యాలయానికి కాపలావున్న నైట్ వాచ్‌మెన్ నిద్ర పోతుడటంతో ఒక్కసారిగా పెద్దమంటలు ఎగిసి పడుతుండటంతో భయాందోనకు గురై స్థానిక పోలీసులకు, ఫైర్ సిబ్బంది సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న వారు హుటాహుటిన అక్కడకే చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. ఈ ప్రమాదానికి కారణం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణమని పోలీసులు, రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. అయితే కావాలనే కొందరు కార్యాలయంలోని రికార్డు గదిని లక్ష్యంగా చేసుకొని తగుల బెట్టి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు కారాణాలు వున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం బనగానపల్లె నవాబుల పాలనలో ఉండేది. ఇక్కడ పాలన సాగించిన అప్పటి నవాబ్ బనగానపల్లె సంస్థానాన్ని స్వతంత్ర ప్రాంతంగా ఉంచాలని ప్రత్నించారు.



మంటలతో దగ్ధమవుతున్న బనగానపల్లె తహశీల్దార్ కార్యాలయం

నవాబు పాలనలో వేలాది ఎకరాల భూములు ఉండేవి. స్వాతంత్ర్యం అనంతరం నవాబులు బనగానపల్లెను వీడి హైదరాబాద్‌లో స్థిరపడటంతో ఈ భూములపై రాజకీయ నాయకులు కన్ను పడింది. ఇప్పటికీ నవాబులు ఆధీనంలో ఉండే వేలాది ఎకరాలు అక్రమానకు గురయ్యాయి. ప్రస్తుతం ఇక్కడ విలువైన కనిజసంపద, మైనింగ్‌కు ఉపయోగపడే వేలాది ఎకరాల భూములు ఉన్నాయి. వీటిని ఎలాగైనా దక్కించుకోవాలని రాజకీయ నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి భూ రికార్డులను భారీ ఎత్తున తారుమారు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బనగానపల్లె తహశీల్దార్‌గా ఇక్కడ విధులు నిర్వహించేందుకు రెవెన్యూ అధికారులు వాడలి పోతున్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఆరుగురు తహశీల్దార్లు మారారంటే ఇక్కడ రాజకీయ ఒత్తిడి ఏమాత్ర ం ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. రాజకీయ అండదండలతో విలువైన భూములను స్వాధీనం చేసుకున్న అక్రమార్కులు బండారం ఎక్కడ బయట పడుతుందోనని అగ్ని ప్రమాదం ఘటనను సృష్టించారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. మరి కొంతమంది రెవెన్యూ కార్యాలయంలోని సిబ్బంది పగలు పని చేసే సమయంకంటే రాత్రి వేల్లో పని చేయండ ఎక్కువగా ఉంటుందని, అదికూడా ఆదివారం రోజు పని చేస్తున్నారని, దీనివల్ల భూముల రికార్డులు తరుమారు కూడా జరుగుతుందవచ్చనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మరికొంత మంది ఇటీవలనే ఓ రెవెన్యూ అధికారి తనకు వున్న ఆస్తి కంటే అధికంగా సంపాదించాడని, ఆ అధికారి ఆస్తులపై విచారణ జరిపించాలని ఏసిబి అధికారులకు సమాచారం రావడంతో ఆ అధికారి నివాస ం వున్న ఇంటిపై, అతని బంధులవు ఇంటిపై ఏసిబి అధికారులు దాడులు చేశారు. దీంతో ఆ అధికారిని అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. అందులో బాగంగానే ఆ అధికారి గతంలో ఎక్కడడెక్కడ పని చేశారు అని ఆరాతీయగా ఆయన పని చేసిన స్థానాల్లో బనగానపల్లె ఒకటి. అయితే ఆ అధికారి ఇక్కడ పని చేసిన సమయంలో ఎక్కువ అవినీతికి పాల్పడినట్లు ఏసిబి సమాచారం అందినట్లు తెలుస్తోంది. రెండు రోజుల్లో బనగానపల్లె తహశీల్దార్ కార్యాలయలంలో ఏసిబి అధికారులు విచారణ చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏసిబి అదికారులు ఇక్కడ తనిఖీలు చేస్తే మరింత అవినీతి బయట పడుతుందని, ఈవిషయం తెలుసుకున్న కొందరు వ్యక్తులు కావాలనే తహశీల్దార్ కార్యాలయానికి నిప్పు పెట్టినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అయితే స్థానిక తహశీల్దార్ శివరామిరెడ్డి మాత్రం ఇది విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లే ఈప్రమాదం జరిగిందని, ఈప్రమాదంలో 5కంప్యూటర్లు, 3ప్రింటర్లు, 3టేబుల్స్, 7 బీరువాలు, 3 ఫ్యాన్లు అగ్నికి ఆహుతి అయ్యాయని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు సిఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కమలా హ్యారిస్‌కు పది లక్షల డాలర్ల ఎన్నికల నిధులు!



వాషింగ్టన్, జనవరి 23: అధ్యక్ష ఎన్నికల రేసులోనికి వస్తున్నట్లుగా ప్రకటించిన వెనువెంటనే కమలా హ్యారిస్‌కు 24 గంటల్లోనే పదిలక్షల డాలర్ల నిధులుసమకూరాయి. గుడ్‌మార్నింగ్ అమెరికా ప్రోగ్రాంలో ఎబిసి టివి కమలాహ్యారిస్‌తో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఆమె అధ్యక్ష ఎన్నికల్లో తలపడుతున్నట్లు వెల్లడించారు. 38వేల మంది దాతలు ఆమెకు 1.5 మిలియన్ డాలర్లు ప్రచారం కోసం ఇచ్చారు. భారతీయ సంతతికి చెందినమొట్ట మొదటి మహిళగా కమలాహ్యారిస్ ఇపుడు సెనేటర్‌గా ఉన్నారు. 2020 అధ్యక్ష ఎన్నికలకు పోటీ చేస్తానన్న ప్రకటనతోనే ఆమెకు భారీగా నిధులు వచ్చిపడుతున్నాయి. 54 ఏళ్ల కమలా హ్యారిస్ తన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మహాత్మాగాంధీనుంచే తాను స్ఫూర్తిపొందినట్లు ఆనాడు ప్రకటించినమార్టిన్ లూథర్‌కింగ్‌జూనియర్ తనకు స్ఫూర్తినిచ్చారని వెల్లడించారు. అంతేకాకుండా దాతలందరికీ హ్యారిస్ తన ట్విట్టర్‌లో ధన్యావాదాలు తెలిపారు. మొదటి 12 గంటల్లోనే హ్యారిస్ ప్రచారంకోసం మిలియన్ డాలర్లు వచ్చాయి. సగటున విరాళం 37 డాలర్లుగా ఉందని వాల్‌స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది. వాణిజ్యరంగం నుంచే హ్యారిస్ 1.10 లక్షల డాలర్ల నిధులను సమీకరించారు. టోటే బ్యాగ్, ఆమె ముఖచిత్రంతో ఉన్న టీషర్టులను సేకరించారు. టీషర్టులపై ప్రజలకోసం కమలాహ్యారిస్ అన్న నినాదాలున్నాయి. దేశ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పై నిష్కర్షగా విమర్శలుచేసే హ్యారిస్ నాలుగో డెమొక్రాట్ అభ్యర్థిగా 2020 ఎన్నికలకు వస్తున్నారు. 2020 జులైలో డెమొక్రటిక్ నేషనల్ కన్వెన్షన్‌తో తొలి వ్రపచారం ముగుస్తుంది. భారతీయ అమెరికన్ సంతతికి చెందిన నాయకులు మాట్లాడుతూ హ్యారిస్ భారత్, కరీబియన్ సంతతికి చెందినవారని, ఆమెకు శ్వేతసౌధంపై స్పష్టమైన అభిప్రనాయం ఉందని చెపుతున్నారు.

నేతాజీని జాతీయ నేతగా గుర్తించడం బిజెపికి ఇష్టంలేదు

బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



డార్జిలింగ్, జనవరి 23: నేతాజీ సుభాష్ చంద్ర బోస్‌ను జాతీయ నాయకునిగా గుర్తించడం భారతీయ జనతాపార్టీకి ఇష్టంలేనట్లుగా ఉందని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఎర్రకోటలో నేతాజీ మ్యూజియంను ప్రధాని మోడీప్రారంభించిన వెనువెంటనే మమతా వ్యాఖ్యలు తీవ్రచర్చనీయాంశం అయ్యాయి. బోస్ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతిని జాతీయ శెలవుదినంగా పాటిం చకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసారు. బిజెపి నేతాజీని జాతీయ నాయకునిగా గుర్తించడంలేదని ఆమె ఆరోపించారు. అందువల్లనే ఆయన పుట్టినరోజును జాతీయ శెలవుదినంగా ప్రకటించలేదని ఆమె పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 122వ జయంతి బుధవారం బెంగాల్‌లో జరిగిన కార్యక్రమానికి మమతా హాజరయ్యారు. అన్ని మతాలకు చెందిన వారిని, అన్ని కులాలకు చెందినవారిని స్వాతంత్ర్యసంగ్రామంలో భాగస్వాములను చేసారని, డార్జిలింగ్ కొండల్లోను, దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా భారత జాతీయ సైన్యాన్ని నిర్మించారని గుర్తుచేసారు. దేశ ప్రజల్లో సమిష్టి సమైక్యతను పెంపొందించారని ఆమె కొనియాడారు. మహాత్మాగాంధీ, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, బాబాసాహెబ్ అంబేద్కర్‌లు గొప్పజాతీయ నాయకులని అందుకు వేరువేరు నేపథ్యాలున్నా యన్నారు. అందరం సమిష్టిగా ఉంటేనే విజయం సాధిస్తామని ఆమె పేర్కొన్నారు. నేతాజీ అదృశ్యంపై ఆమె మాట్లాడుతూ ఆయన మరణం ఇప్పటికీ మిస్టరీగానే ఉందని, ఎలా అదృశ్యం అయ్యారో కూడా ఎవ్వరికీ తెలియదని పేర్కొన్నారు.

ఎయిర్ ఇండియా మాజీ సిఎండిపై సిబిఐ కేసు నమోదు



న్యూఢిల్లీ, జనవరి 23: కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ మాజీ ఎయిర్ ఇండియా సిఎండి మరికొందరిని అవినీతికేసుల్లో అభియోగాలు నమోదుచేసి కేసు రిజిస్టరుచేసింది. గత ఏడాది ఏప్రిల్‌లోనే ప్రాథమిక విచారణ చేపట్టింది. ఎయిర్ ఇండియా మాజీ సిఎండి అరవింద్ జాదవ్ మరికొందరు అవినీతికి పాల్పడినట్లు అభియోగాలు నమోదుచేసింది. అంతేకాకుండా మరో ముగ్గురు సబార్డినేట్లకు అనుచిత లబ్ది చేకూర్చేందుకు సహకరించారని వెల్లడించింది. ఎఫ్ఐఆర్‌లో జాదవ్, ఎల్.పి.నఖ్వా, జనరల్ మేనేజర్‌మెడికల్ సర్వీసెస్ కెప్టెన్ ఎ కథపాలియా, ఆపరేషన్స్ అదనపు జనరల్‌మేనేజర్ కెప్టెన్‌అమితాప్‌సింగ్, మరో ఆపరేషన్స్ ఎడిజిఎం కెప్టెర్ రోహిత్ భాసిన్, ఎడిజిఎం ఎయిర్ ఇండియా వంటి వారిని నిందితులుగా పేర్కొంది. జాదవ్ డా.ఎల్‌పి నఖ్వాకు అనుచిత లబ్దిని చేకూర్చేందుకు యత్నించారని ఇతర అధికారులతోకలిసి నేరపూరిత కుట్రలుచేసారని ఆరోపించింది. మరో ముగ్గురు జిఎంలుగా ఎన్నికైన కెప్టెన్ ఎ కథపాలియా, కెప్టెన్ అమితాబ్ సింగ్, కెప్టెన్ రోహిత్ భాసిన్‌లకు అనుచిత లబ్దిచేకూర్చారని ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. గత ఏడాదిప్రాథమిక విచారణ పూర్తిచేసిన తర్వాతనే ఈ కేసు నమోదుచేసారు. జాదవ్ అక్రమంగాను, అవకతవకలతో కూడిన పదోన్నతుల ప్యానెల్‌లో ఉన్నారని, జిఎం పోస్టుకు అర్హత కలిగినఅ భ్యర్థులను సూచించాలన్న ఉన్నతాధికారుల ఉత్తర్వులమేరకు జాదవ్ పలు అవినీతి కార్యకలాపాలకు పాల్పడినట్లు తేలింది. డా.నఖ్వ పోస్టుకు అర్హత లేకపోయినా ఆమెను నామినేట్‌చేసారని సిబిఐ ప్రస్తావించింది.

డా.ఎ.ఎస్ రావు ఒలింపియాడ్‌లో ఆలిండియా నం.1గా శ్రీచైతన్య

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: డిసెంబరు 30న డా. ఎ.ఎస్.రావు అవార్డ్స్ కౌన్సిల్ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 31వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఫైనల్ ఎక్జామినేషన్‌లో 9, 10వ తరగతులకు ఆలిండియా 1 ర్యాంకులు రెండు ప్రకటించగా ఆ రెండు శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులే సాధించారని శ్రీ చైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. టాప్ 10లో 13 ర్యాంకులు అలాగే టాప్ 20 లోపు 24 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులు సాధించారన్నారు. 9వ తరగతి నుండి 40 ర్యాంకులు ప్రకటించగా వాటిలో 26 ర్యాంకులు (65%) శ్రీచైతన్య విద్యార్థులేవనన్నారు. 10వ తరగతి నుండి 48 ర్యాంకులు విద్యార్థులకు ప్రకటించగా వారిలో 31 ర్యాంకులు (65%) శ్రీచైతన్య విద్యార్థులే ఉన్నారు. అలాగే మొత్తం 88 ర్యాంకులు ప్రకటించగా వాటిలో 57 ర్యాంకులు (64%), శ్రీచైతన్య విద్యార్థులవేనని చెప్పారు. ఆలాగే గత ఏడు సంవత్సరాలుగా డా.ఎ.ఎస్.రావు ఒలింపియాడ్‌లో అత్యుత్తమైన ర్యాంకులు సాధించడంద్వారా శ్రీచైతన్య తమ ఆధిపత్యాన్ని చాటుతూ నం.1గా నిలిచిందని శ్రీచైతన్య విద్యా సంస్థల ఛైర్మన్ డా.బి.ఎస్.రావు తెలిపారు. అదేవిధంగా ఇటీవల విడుదలైన ఐఎంఒ (ఇంటర్నేషనల్ మేథమెటిక్స్ ఒలింపియాడ్) పరీక్ష ఫలితాలలో రెండు ఇంటర్నేషనల్ 1 ర్యాంకులతోపాటు టాప్ 10లో 92 ర్యాంకులు, టాప్ 100లో 442 ర్యాంకులు మరియు మొత్తం 2541 మెడల్స్ శ్రీచైతన్య విద్యార్థులు సాధించారని ఆయన తెలిపారు. స్కూల్‌స్థాయి నుండే తాము అందించే ప్రణాళికాబద్ధమైన పటిష్టమైన సి-బ్యాచ్, మెడికాన్, ఐకాన, సి-ఐపియల్, ఎమ్‌పిఎల్‌వంటి అకడమిక్ ప్రోగ్రామ్స్, అంకితభావంతో పనిచేసే అధ్యాపకుల వల్లనే ఇంతటి ఘనవిజయాలను తాము సాధిస్తున్నామని శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సీమ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ డా. బి.ఎస్.రావు, అకడమిక్ డైరెక్టర్ సీమ అభినందనలు తెలియజేశారు.

అసోసియేషన్ ఆఫ్ మ్యాథ్స్ టీచర్స్ ఆఫ్ ఇండియా -2018-19 ఫలితాల్లో నారాయణ స్కూల్స్ సెన్సేషనల్ విక్టరీ

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: జాతీయ స్థాయిలో ఏటేటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అసోసియేషన్ ఆప్ మ్యాథ్స్ టీచర్స్ ఆఫ్ ఇండియా తుదిదశ పోటీ పరీక్షల్లో నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో మెరిశారు. జాతీయస్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షలో నారాయణ విద్యార్థులు ఆలిండియా టాప్ 10 ర్యాంకుల్లో 2, 5, 6, 7, 8, 10వంటి ర్యాంకులను చేజిక్కించుకుని నారాయణ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేశారని నారాయణ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్. డా.పి. సింధూర నారాయణ పేర్కొన్నారు. అన్ని కేటగిరీల్లో మొత్తం ప్రకటించిన 156 ఫలితాలలో 57 (37%) సెలక్షన్స్ ఒక్క నారాయణే కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు నిర్వహించే ఈ పరీక్ష మూడు కేటగిరీలుగా జరుగుతుందన్నారు. ప్రైమరీ కేటగిరీ (5,6వ తరగతులు)లో జాతీయస్థాయిలో 48 సెలక్షన్స్ ప్రకటించగా వారిలో 22 (46%) సెలక్షన్స్ నారాయణ విద్యార్థులవేన్నారు. సబ్ జూనియర్ కేటగిరీ (7,8వ తరగతులు)లో 54 సెలక్షన్స్ ప్రకటించగా వారిలో 25 సెలక్షన్స్ (46%) నారాయణ విద్యార్థులే దక్కించుకున్నారన్నారు. జూనియర్ కేటగిరీ (9, 10వ తరగతులు)లో 54 సెలక్షన్స్ ప్రకటించగా 10 సెలక్షన్స్ (19%) నారాయణ విద్యార్థులే కైవసం చేసుకున్నారన్నారు. ఈరికార్డు స్థాయి ఫలితాలు మరే ఇతర విద్యాసంస్థ సాధించలేదని ఆమె చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏ పోటీ పరీక్ష నిర్వహించినా అన్నింటా నారాయణ విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రపంచీకరణలో భాగంగా విద్యావ్యవస్థ పరిధి విస్తృతం అవుతుందన్నారు. విద్యార్థులకు అవకాశాలతోపాఉట పోటీ తీవ్రత మరింత పెరిగిందన్నారు. పోటీని తట్టుకుని విజేతగా నిలిచేందుకు అవసరమైన విద్యను అందించవలిసిన అవసరం స్కూల్స్‌పైనే ఉందన్నారు. సైంటిఫిక్ రీసెర్చ్‌తో రూపొందించిన నారాయణ సిఒ-సా ఫ్ఠ్, ఒలింపియాడ్, ఇ-టెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్స్‌తో సంచలన విజయాలు ఆవిష్కరించినట్లు తెలిపారు. న్యూమరికల్ స్కిల్స్‌ను పెంపొందించడంతోపాటు ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్‌పై ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. నారాయణ విద్యావిధానంలో మరో ప్రత్యేకత ఏమిటంటే ఇంటిగ్రేటెడ్ సిలబస్‌తోపాటు విశ్లేషణాత్మకంగా బోధించే ఉపాధ్యాయులు, అనుభవజ్ఞులచే రూపొందించిన స్టడీ మెటీరియల్ నారాయణ విజయాల్లో కీలక భూమిక వహిస్తున్నాయన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏ పోటీ పరీక్ష నిర్వహించిన అత్యుత్తమ ప్రతిభ కనపర్చటంలో నారాయణ సూపిరియర్ ప్లానింగ్, సూపర్లేటివ్ టీచిర్ కారణమన్నారు. అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను రోజువారీ పాఠ్యాంశంలో భాగంగా అందించటం ద్వారానే నేడు టాపర్స్ నిలుస్తున్నారని చెప్పారు. ఈసందర్భంగా విజయకేతనం ఎగురువేసిన విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కె.పునిత్ ప్రత్యేకంగా అభినందించారు.

ఎమ్మెల్యే గణేష్ ఆచూకీకోసం గాలింపు

హోంమంత్రి ఎంబి పాటిల్



బెంగళూరు, జనవరి 23: కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆనంద్ సింగ్‌పై దాడికి పాల్పడిన ఎమ్మెల్యే గణేష్ ఆచూకీకోసం గాలింపు చర్యలు చేపట్టినుట్ల హోంమంత్రి ఎంబి పాటిల్ వెల్లడించారు. పార్టీ ఇప్పటికే ఆయన్ను ససస్పెండ్ చేసిందని, క్రమశిక్షణా రాహిత్యాన్ని పార్టీ ఎట్టిపరిస్థితుల్లోను సహించదని అన్నారు. సహచర ఎమ్మెల్యే ఆనంద్‌సింగ్‌పై ఈగిల్టన్ రిసార్టు బస సమయంలోనే ఎమ్మెల్యే గణేష్ సీసాతో దాడిచేసి గాయపరిచిన సంగతి తెలిసిందే. చట్టానికి ఎవ్వరూ అతీతులు కారని, ఇప్పటికే ఆయనపై కేసు నమోదయిందని, పార్టీ కూడా క్రమశిక్షణ చర్యలు తీసుకున్నదని పోలీసుశాఖాపరంగాకూడా వారి విధి వారు నిర్వహిస్తారని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని హోంమంత్రి పాటిల్ వెల్లడించారు. ప్రభుత్వం, హోంశాఖపై ఎలాంటి వత్తిడిలేదని, మా శాఖపరంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎట్టిపరిస్థితుల్లోను ఆయన్ను ఉపేక్షించబోమని అన్నారు. బిజెపి ప్రలోభాలకు గురికాకుండా వారిని కాపాడుకునేందుకు కాంగ్రెస్‌జెడిఎస్ సంకీర్ణ కూటమి ఎమ్మెల్యేలను రిసార్టులకు తరలించింది. మేమంతా సింగ్‌ను కలిసేందుకు వెళ్లామని, ఆతనిపై అన్నిరకాల చర్యలు తీసుకుంటామని ఆయన కుటుంబానికి హామీ ఇచ్చామని, పార్టీ ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించదని అన్నారు. ఎమ్మెల్యే గణేశ్‌ను ఇప్పటివరకూ ఎందుకు అరెస్టుచేయలేదన్న ప్రశ్నపై పాటిల్ మాట్లాడుతూ ఇలాంటి కేసుల్లో నిందితులు పరారావుతుంటారని, న్యాయపరంగా సలహాలు తీసుకుని మరీ పరారవుతారని, పోలీస్‌లకు కొంతమేర కష్టం అవుతుందని కూడా వెల్లడించారు. కేసునమోదుచేసేముందు ప్రభుత్వమే గణేష్ పారిపోయేందుకు వీలు కల్పించిందన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, కెపిసిసి అధ్యక్షుడు దినేష్ గూండూరావులు, సిద్దరామయ్యలుసైతం అరెస్టుచేయించాలన్న నిర్ణయానికి వచ్చారని, అన్నారు. అరెస్టు చేస్తేనే ఆ కకుటుంబానికి విశ్వాసం పెరుగుతుందన్నారు. జరిగిన సంఘటనకు సంబంధించి ఏ ఒక్కరివద్ద పూర్తి సమాచారం లేదని, పార్టీ నాయకులు ఆసుపత్రిలో ఆనంద్‌సింగ్‌ను కలిసిన తర్వాతమాత్రమే తెలుసుకున్నారని అన్నారు. హత్యాయత్నానికి పాల్పడిన గణేష్ ఇప్పటికే బిజెపి నేతలతో టచ్‌లో ఉన్నట్లు కాంగ్రెస్ హైకమాండ్‌కు సమాచారం ఉంది. సింగ్ కుమారుడు సిద్ధార్థ్‌సింగ్ మీడియాతోమాట్లాడుతూ తన తండ్రికి రెండు ఎముకలు విరిగాయని, కుడి కంటికింద ఎముక దెబ్బతిన్నదని అన్నారు. ఛాతికింద భాగంలో కూడా ఎముకలు విరిగాయని ఆయన పేర్కొన్నారు. కుడివైపు కంటి వాపు తగ్గినతర్వాత వైద్యులు గుర్తించారని చెప్పారు. మరో నాలుగైదు రోజులపాటు చికిత్స తీసుకోవాల్సి ఉందని వైద్యులు సూచించారన్నారు. ఆయన సత్వరమే కోలుకోవాలని ప్రార్ధిస్తున్నట్లు హోంమంత్రి సైతం వెల్లడించారు.

రైల్వేల జాప్యం అభ్యర్థులకు శాపం

ఆర్ఆర్‌బిని మిస్సయిన అభ్యర్థుల నిరసనలతో అనుమతించిన అధికారులు


న్యూఢిల్లీ, జనవరి 23: రైలు ప్రయాణం 24గంటలు జాప్యంజరగడంతో 400మంది ఉద్యోగార్థులు రైల్వే రిక్రూట్ మెంట్‌బోర్డు నిర్వహిస్తున్న పరీక్షలకు హాజరుకాలేకపోయారు. ఢిల్లీనుంచి భువనేశ్వర్‌కు వీరంతా ఆర్ఆర్ బి పరీక్షలకు హాజరయ్యేందుకు వస్తున్నారు. అసిస్టెంట్ లోకోపైలట్ పోస్టు ఉద్యోగాలకోసం రైల్వేశాఖ నియామకాలను చేపట్టింది. వీరు ప్రయాణిస్తున్న రైతులు భువనేశ్వర్ 10.30 గటలకు రావాల్సి ఉంది. అయితే ఈ రైలు 24 గంటలు తర్వాత బుధవారం ఉదయం 9.30 గంటలకు చేరింది. పరీక్ష వాస్తవానికి ఉదయం 7.30 గంటలకే ప్రారంభమైంది. అసహనానికి గురైన అభ్యర్థులు నగరంలోనిరైల్వే బోర్డు కార్యాలయానికి చేరుకుని తమను పరీక్షకు అనుమతించాలని డిమాండ్‌చేసారు. రైల్వే బోర్డు అధికారులు కూడా అభ్యర్థుల తప్పిదంలేదని, కేవలం రైలు ఆలశ్యంగా రావడాన్ని గుర్తించి వారిని పరీక్షలకు రెండో షిఫ్ట్‌లో అనుమతించారు. రైల్వేశాఖకు ఇదే మీ కొత్తకాదు. సోమవారంకూడా వందలాదిమంది అభ్యర్థులు ఇదే సమస్యను ఎదుర్కొన్నారు. వారందరినీ మరుసటిరోజు పరీక్షలకు అనుమతించారు. భారతీయ రైల్వేలు నిర్దిష్టసమయానికి రైళ్లు రాకపోకలు నిర్వహించడం లేదన్న సంగతి తెలిసిందే. 2017-18సంవత్సరం అత్యంత అధ్వాన్నంగా ఉంది. గడచిన రెండు సంవత్సరలతో పోలిస్తే 30శాతం రైళ్లు అన్నీ ఆలశ్యంగానే నడిచాయి. 2018-19నాటికి ఐదువేల కిలోమీటర్లట్రాక్ నిర్వహణను పూర్తిచేస్తే వచ్చే ఆరునుంచి ఎనిమిది నెలలు ప్రయాణీకులు కొద్దిపాటి ఆలశ్యం అయినా సర్దుకుపోయి సహకరిస్తారని రైల్వేబోర్డుసభ్యుడు మహ్మద్ జమంషెడ్ పేర్కొన్నారు. ఇక మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సమయం ఏప్రిల్ 2017 నుంచి 2018 మార్చి వరకూ 71.39శాతం మాత్రమే కరెక్ట్ నడిచాయి. అంతకుముందు ఏడాది 76.69 శాతం ఖచ్చితత్వంతో నడిచినట్లు అధికారులు చెపుతున్నారు. 2015నుంచి 2016 మధ్యకాలంలో 77.44 శాతం ఖచ్చితత్వం రైళ్లరాకపోకల్లో ఉందని చెపుతున్నారు. మంచువాతావరణం, దట్టమైన మంచుతో ఉత్తరాది ప్రాంతాల్లో రైళ్ల రాకపోకలకు విపరీత ఆలశ్యం అవుతున్నదని, 25 ఢిల్లీప్రాంతపు రైళ్లు అన్నీ రెండు నుంచి 6 గంటలపాటు ఆలశ్యంగా నడుస్తున్నట్లు తేలింది. ఇదేతరహా సమస్య కర్ణాటకలోని డిఆర్ఆర్ పోలీస్ ఉద్యోగాల పరీక్షలకు సైతం అభ్యర్థులు ఎదుర్కొన్నారు. రాణి చెన్నమ్మ ఎక్స్‌ప్రెస్ రైలు శనివారం ఆలశ్యంగా రావడంతో వారు పరీక్షలకు రాలేకపోయారు. అయితే ముఖ్యమంత్రి కుమారస్వామి జోక్యంచేసుకుని వారికి మరోసారి పరీక్ష రాసే అవకాశం కల్పిస్తామని ప్రకటించడంతో అభ్యర్థులు నిరసనను విరమించారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు బెంగళూరులో పరీక్ష రాయాల్సి ఉండగా చెన్నమ్మ ఎక్స్‌ప్రెస్ హుబ్బలికి 10.30 గంటలకు రావాల్సి ఉంది. ఐతే రైలు మరుసటిరోజు ఉదయం 6 గంటలకు వచ్చింది. ముగద్‌వద్ద ఒకగూడ్స్‌రైలు నిలిచిపోవడంతో సమస్య తలెత్తిందని అన్నారు. రాణిచెన్నమ్మ ఎక్స్‌ప్రెస్‌కోసం ట్రాక్ క్లియర్‌చేసినట్లు వెల్లడించారు. అయితే ప్యాసింజర్‌లోకోమోటివ్ గూడ్స్‌రైలును రెండు కిలోమీటర్లకు మించి తీసుకెల్లలేకపోయింది. చెనమ్మ ఎక్స్‌ప్రెస్ కంబర్గావి స్టేషన్‌కు రాత్రి 1.08 గంటలకు వచ్చింది. ఆర్‌పిఎఫ్ సకాలంలో అక్కడకు చేరుకుని రైలును ముందుకు నడిపించారు. తీరా అసలు స్టేషన్ కు వచ్చసరికి పరీక్ష సమయం కూడా దాటిపోయింది. 8.30 గంటలకు చేరుకోవడంతో అభ్యర్థులుతీవ్ర నిరాశానిస్పృహలకు లోనయ్యారు. అయితే ముఖ్య మంత్రి కుమారస్వామి హామీతో వారికి కొండంత ఊరట లభించింది.

గోరఖ్‌పూర్-యశ్వంత్‌పూర్ రైలులో ప్రయాణీకుడికి గుండెపోటు

క్షేమంగా లక్నోకు చేర్చిన రైలు సిబ్బంది

సత్వర వైద్యసాయంతో ప్రయాణికుడిని కాపాడిన రైల్వే వైద్యులు

లక్నో, జనవరి 23: రైలులో ప్రయాణీకుడికి ఆకస ఇమకంగా గుండెపోటు రావడంతో ఆతణ్ణి ఎలాగైనా రక్షించాలన్న పట్టుదల మొండిధైర్యం ఆ రైల్వే గార్డు, కోచ్‌డ్రైవర్లను ఆఘమేఘాలమీద లక్నోస్టేషన్‌కు రైలును చేర్చింది. దేశంలోనే మొట్టమొదటిసారి ఒక మనిషి ప్రాణంకోసం 45 నిమిషాలు ముందే రైలు రావడం జరిగింది. గోరఖ్‌పూర్, యశ్వంత్‌పూర్ ట్రైను అనుకున్న షెడ్యూలుకంటే 45 నిమిషాలు ముందేవచ్చింది. గోరఖ్‌పూర్ యశ్వంత్‌పూర్‌ఎక్స్‌ప్రెస్ ఒకటికాదు రెండునిమిషాలుకాదు ఏకంగా 45 నిమిషాలముందే స్టేషన్‌కు చేరుకుంది. ప్లాట్‌ఫామ్‌పై ఉన్నప్రయాణీకులు మొత్తం రైలు వేగం చూసి ఆశ్చర్యపోయారు. రైల్లో ప్రయాణిస్తున్న చంద్ర అనే వ్యక్తిగా అకస్మాత్తుగా గుండెపోటురావడంతో ట్రైన్‌గార్డు, ట్రైన్ డ్రైవర్, చీఫ్ కంట్రోలర్ అందరూ అప్రమత్తం అయ్యారు. రైలు వేగం పెరిగింది. క్షణాలవ్యవధిలో తర్వాతి స్టేషన్ లక్నోలోని చార్‌బాగ్ రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. ఫజియాబాద్‌నుంచి లక్నో చేరుకోవాలంటే మొత్తం 135 కిలోమీటర్లఉ రెండున్నరగంటలు సమయం పడుతుంది. అయితే గంటా 30 నిమిషాల్లోనే ఈరైలు అక్కడకు చేరుకుంది. ఈరూటులో 80-100 కిమీ వేగంతోమాత్రమే వెళ్లాల్సి ఉన్న యశ్వంత్‌పూర్ రైలును గంటకు 120-130 కి.మీ వేగంతో నడిపారు. నాన్‌స్టాప్‌గా రైలు లక్నో స్టేషన్‌కు చేరుకుంది. అన్ని స్టేషన్లలో గ్రీన్‌సిగ్నల్స్ ఇచ్చి అన్ని రైళ్లను లూప్‌లైన్లలోనికి పంపించి ట్రాఫిక్‌ను క్లియర్‌చేసారు. షెడ్యూలుప్రకారంలక్నోకు సాయంత్రం నాలుగు గంటలకుచురుకునే రైలు మధ్యాహ్నం 3.15 గంటలకే లక్నోచార్



బాగ్‌స్టేషన్‌కు చేరుకుంది. అప్పటికే ప్లాట్‌ఫామ్‌పైకి చేరుకున్న వైద్యుగుల గుండెనొప్పివచ్చిన ప్రయాణీకుడు చంద్రకు వైద్యసాయం అందించారు. రెండున్నరగంటలపాటు చికిత్స అందించగా అనంతరం ఆప్రయాణీకుడు అదే రైలులోప్రయాణించి తన గమ్యాన్ని చేరుకున్నాడు. రైల్వేప్రయాణీకులకు అత్యవసరసేవలు అందించిన రైల్వే అధికారులు మరోసారి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు ఇలాంటివి ఎప్పుడూ రోడ్లపై జరిగితే అంబులెన్స్‌లో తరలించే టైమ్‌లో గ్రీన్‌కారిడార్‌పేరుతోరోడ్లను క్లియర్‌చేస్తారు. మొట్టమొదటిసారిగారైల్వే చరిత్రలోనే ఓ వ్యక్తిని కాపాడేందుకు రైలును అత్యంత వేగంగా నిర్దిష్ట వేళకు45నిమిషాలముందే స్టేషన్‌కు చేరుకోవడం ఇదే మొదటిసారి అని అధికారులు చెపుతున్నారు. ఆ ప్రయాణీకుణ్ణి కాపాడిన రైలుసిబ్బంది సర్వదా ప్రశంసనీయులే.

స్వాతంత్రోద్యమంలో నేతాజీ సేవలు మరువలేనివి

న్యూఢిల్లీ, జనవరి 23: ఆజాద్ హింద్‌ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 122వ జయంతి సందర్భంగా బుధవారం ఎర్రకోటలో ఏర్పాటుచేసిన ప్రత్యేక మ్యూజియంనుప్రధాని నరేంద్రమోడీప్రారంభించారు. ఈసందర్భంగా బోస్ కుటుంబసభ్యులు ఆనాడు నేతాజీ ధరించిన టోపీని ప్రధానికి బహూకరించారు. 122వ జయంతి సందర్భంగా బోస్‌సేవలను మరోసారి స్మరించుకోవాలని జాతి మొత్తం గుర్తుచేసుకోవాల్సిన రోజు అని పేర్కొన్నారు. మోడీకి బహూకరించిన టోపీని క్రాంతిమందిర్ గ్యాలరీలో ఉంచుతామని వెల్లడించారు. ఆనాడు బోస్ ధరించిన యూనిఫామ్‌తోపాటు, చెక్క కుర్చీ, కత్తి, మెడల్స్, బ్యాడ్జిలు వంటి వాటిని కూడ ఆప్రదర్శనశాల గ్యాలరీలో ఉంచుతామన్నారు.

జయంతి సందర్భంగా ప్రధాని మోడీ నివాళులు



నేతాజీ స్వాతంత్ర్యసంగ్రామం కోసం భారత జాతీయ సైన్యాన్ని స్థాపించిన సంగతి తెలిసిందే. ఐఎన్ఎ చీఫ్ జయంతిని పురస్కరించుకుని ప్రధాని మోడీ ఎర్రకోటలో ఆయన చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. అంతకుముందు సోషల్ మీడియా వేదికగా బోస్‌వంటి గోప్పనేత చేసిన స్వాతంత్ర్యసంగ్రామ ఉద్యమం భావి తరాలకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. రాష్ట్రపతి రామ్‌నాద్‌కోవింద్, బీజెపి చీఫ్ అమిత్‌షా, కేంద్ర మంత్రి రాజ్ నాథ్‌సింగ్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ తదితర కాంగ్రెస్ నేతల ఎసైతం సుభాస్‌చంద్ర బోస్ జ యంతి సందర్భంగా నివాళుల ర్పించారు. ఆయన చూపించిన దేశభక్తి, నాయకత్వ పటిమ వంటివాటిని మననం చేసుకున్నారు.

గంగకై ప్రతి ఏడాది ఉద్యమాలు తప్పవా?

నాడు రైతు సంక్షేమానికి కాలువలు: నేడు నీళ్లు లేక తిప్పలు

గాలేరు, నగరి,ఎస్ఎస్ కాలువ నిర్మాణాలతోనే తూర్పు నియోజకవర్గాలకు మోక్షం



ఎండిపోయిన ఉన్న తెలుగుగంగ బ్రాంచి కాలువల దృశ్యం

శ్రీకాళహస్తి,జనవరి 23 ప్రభాతవార్త: సిఎం సొంత జిల్లా చిత్తూరులో ఇటు తాగునీటి కోసం, అటు సాగునీటికోసం అర్రులు సాచే పరిస్థితి చోటు చేసు కుంది. జిల్లాలోని పడమటి ప్రాంతాలైన మదనపలి పరిసరాలకు హంద్రీ-నీవాను అందించి అపర భగీరథుడు అని ప్రశంసలందుకున్న ముఖ్య మంత్రి తూర్పు మండలాల్లో రైతుల ఉద్యమాలపై దృష్టి సారించాలి. ఈ ప్రాంతాల్లో వ్యవసాయం సజావుగా సాగాలంటే ఎంతో కాలంగా అమలుకు నోచుకోని, నిధుల కొరతతో తల్లడిల్లుతున్న గాలేరు: నగరి, ఎస్ఎస్ కెనాల్ నిర్మాణాలు పూర్తి చేస్తే తప్ప మోక్షముండదు. గాలేరునగరి, ఎస్ ఎస్ కెనాల్స్‌కు భూసేకరణ శాపంగా మారింది. నెల్లూరుజిల్లాలోని మంత్రి తన పలుకుబడితో తమ నియోజకవర్గంలోని పంటలకు నీరందించుకుంటూ సస్యశ్యామలం చేస్తుండగా అధికార పార్టీలో ఉన్న శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాల్లోని అధికార పార్టీ శాసనసభ్యులు మాత్రం స్పందించటం లేదు.

నీటి విడుదల పెంచాలి: కండలేరు నుంచి ప్రస్తుతం 300 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. శ్రీకాళహస్తి సరిహద్దుల్లోకి వచ్చే సరికి కేవలం 80 క్యూసెక్కులు మాత్రమే వస్తుంది. ఈ నీరు ఇటు బ్రాంచి కాలువలకు కానీ, పంట కాలువలకు తూము లకు అందవు. ఒక మీటర్‌కన్నా అధికంగా కాలువలో నీరు వస్తేనే తూములకు నీరందుతుంది. భూ మట్టానికి ఉంటే కేవలం బ్రాంచి కాలువలకే పరిమిత మౌతుంది. ప్రస్తుతం నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు రామకృష్ణ మంత్రితో పోరాడి తన నియోజకవర్గానికి నీటిని విడుదల చేయించుకున్నారు. కానీ శ్రీకాళహస్తి సత్యవేడు శాసనసభ్యులు పట్టించుకోవటం లేదు.

సోమశిల నిండా నీరు: అధికారిక సమాచారం మేరకు గత ఏడాది ఆగస్టు 16 నాటికి సోమశిలలో 17.5 టిఎంసిల నీరు ఉండగా పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి 51టిఎంసిల నీరు వచ్చింది. దాంతో సోమ శిలలో 68 టిఎంసిల నీరు చేరింది. ఈ నీటిని నెల్లూరుజిల్లా రైతులకు అందించారు. ప్రస్తుతం సోమశిలలో 23.7టిఎంసీల నీరుంది. డెడ్ స్టోరేజ్ అధికారుల సమాచారం మేరకు సుమారు 12 టిఎంసీలు. అంటే ఇంకా 11 టిఎంసీల నీరు ఉంటుంది. కండలేరులో 12.15 టిఎంసీల నీరుంది. డెడ్ స్టోరేజ్ పోను ఇంకా 7 టిఎంసీల నీరుంది. సోమశిల నుంచి నీటి విడుదల కోసం కాకుండా కండలేరు నుంచే కనీసం మూడు టిఎంసీల నీరు విడుదల చేసే అవకాశం ఉంది. ఈ చొరవను అధి కారులు, ప్రభుత్వం చూపితే మూడు నియోజక వర్గాలోని సుమారు లక్ష ఎకరాల్లో పంటను కాపాడిన వారౌతారు.

వెంకటగిరి,శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో సాగునీటిని ఇచ్చి లక్ష ఎకరాల్లో పంటను కాపాడటమే కాకుండా చెన్నై, తిరుపతి, శ్రీకాళహస్తిలకు మూడు టిఎంసీల నీరు ఇచ్చే అవకాశం ఉంది. అయితే అధికారులు వచ్చే ఏడాది వర్షాలు కురవకుంటే ఏమిటి పరిస్థితి అని అంచనాలు వేసుకుంటూ విడుదలకు ససేమిరా అంటున్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చొరవ చూపాల్సి ఉంది.

తెలుగుగంగ లక్ష్యం నెరవేర్చరా?: 1979లో బచావత్ అవార్డు మేరకు చెన్నైకు కృష్ణా జలాల నుంచి 15 టిఎంసిల నీరు ఇవ్వాల్సి ఉంది. అయితే 1983లో అధికారానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టిఆర్ పైప్ లైన్ల ద్వారా అయితే ఒక్క చెన్నైకే ప్రయోజనం ఉంటుంది. రాయలసీమ ప్రయోజనాల దృష్ట్యాకాలువలద్వారా నీటిని ఇవ్వ టానికి కాలువల ద్వారా ఇవ్వాలని నిర్ణయిం చారు. ఈ మేరకు 'తెలుగుగంగ'ప థకమని రూప కల్పన చేశారు. చెన్నైకు మంచిటినితో పాటు రాయల సీమ, నెల్లూరుజిల్లాలోని రైతులకు 5.75లక్షల ఎకరాలకు సాగునీరందించుటకు ఈ పథకాన్ని రూపొందించగా ఆయన వారసుడుగా రాజకీయాధి ,కారం చేపట్టిన చంద్రబాబు తిరుపతి, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రలకు వచ్చే భక్తులకు మంచినీటి అందించుటకు అనుమతిం చారు. 1999 ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉన్న చంద్రబాబు యుద్ధ ప్రాతిపదికపై చెన్నై నీరు విడుదల చేయించారు. ఆ ఏడాది పరివాహక ప్రాంతాల్లో ఎండుతున్న పంటలను కాపాడారు.

దిష్టిబొమ్మల్లా మారిన బ్రాంచి కాలువలు: తెలుగుగంగ పథకంలో అంతర్భాగమైన కండలేరు నుంచి విడుదలైన నీటిలో నెల్లూరుజిల్లాలోని వెంకటగిరి, సూళూరుపేట నియోజకవర్గాల్లోని భూములకు కండలేరు: పూండి రిజర్వాయర్‌కు నీటిని అందించే ప్రధాన కాలువలో ఒచి బ్రాంచి కాలువల్ని నిర్మించుటకు ప్రతిపాదించారు. ఇందులో ప్రధానంగా 7వ బ్రాంచి కాలువ ద్వారా సుమారు 29 కిలో మీటర్లు ద్వారా సుమారు 45 వేల ఎకరాలకు సాగునీరందించాలి. ఇక 9వ బ్రాంచి కాలువకు నాడు 5గురు మంత్రుల ద్వారా శిలాఫలకాల్ని వేయించారు. అయితే ఏ దాది కూడా పూర్తి స్థాయిలో పథకంలోని నిబంధనల మేరకు సాగునీరివ్వలేదు. కారణం బ్రాంచి కాలువలు, పంట కాలువల నిర్మాణానికి భూసేకరణ ఓ శాపంగా మారింది. ఇలా ఓ 8 సంవత్సరాలు గడిచింది. ఈ కాలువల ద్వారా సాగునీరు కలగానే మారుతుంది. ప్రభుత్వం అధికారికంగా నీరివ్వటం లేదు. కానీ రైతులు తమ పంటల్ని కాపాడుకొనుటకు అధికారుల హెచ్చరికలు, అరెస్టుల ప్రకటనల్ని లెక్క చేయక సైఫన్లు ఏర్పాటు చేసి నీటిని వాడుకుంటున్నారు.

నీటి విడుదల సామర్థ్యం పెంచాలి: బుధవారం సాయంత్రం వరకు అందిన సమాచారం మేరకు కండలేరు నుంచి 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అయితే కాలువలో కేవలం 80 క్యూసెక్కుల నీటిని మాత్రమే వస్తుంది. ఈ నీరు రైతులు వాడుకోవటానికి సైఫన్లు ఉపయోగించుదామన్నా ప్రయోజనం కల్గటం లేదు. కాలువలో కనీసం వెయ్యి కూసెక్కుల నీరు విడుదల అయితే తప్ప తూముల ద్వారా రైతులు నీటిని వాడుకోలేరు. కాబట్టి రైతు సంక్షేమాన్ని కాంక్షించే ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లాలోని తూర్పు మండలాల్లో నెలకొన్న దీన స్థితిపై స్పందించాలని కోరుతున్నారు. డెడ్ స్టోరేజ్‌లో కూడా చెన్నైకు తాగునీరిచ్చి అపరభగీరధుడు అనిపించుకున్న నాయకుడు సొంత జిల్లాలోని ఓ ప్రాంత రైతుల్ని ఆదుకోవాలని కోరుతున్నారు.



స్వాధీనం చేసుకున్న డబ్బు, పోలీస్ సిబ్బందికి రివార్డులు అందజేస్తున్న ఎస్పీ ఐశ్వర్య రస్తోగి

తడ వద్ద రూ.6 కోట్లు స్వాధీనం

ఇద్దరి అరెస్ట్: జిల్లా ఎస్పీ ఐశ్వర్య రస్తోగి


నెల్లూరుక్రైం, జనవరి 23 ప్రభాతవార్త: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు. ఈక్రమంలో జిల్లా సరిహద్దు అయిన తడ వద్ద బుధవారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వాహనంలో పెద్ద మొత్తంలో నగదు ఉన్నట్లు గుర్తించారు. ఏపి 37సికె8280 నెంబర్ గల మారుతీ సుజికి కారు వెనుకభాగంలో ప్రత్యేకంగా తయారుచేసిన అరలో అక్షరాల రూ.6కోట్ల నగదు ఉండటాన్ని చూసి పోలీసులు నివ్వెరపోయారు. దీంతో డ్రైవర్‌తోపాటు మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. పశ్చిమగోదావరిజిల్లా నరసాపురంనుండి జైదేవ్ జ్యూయి లరీ యజమాని ప్రవీణ్‌కుమార్‌జైన్ తమను ఈ మొత్తాన్ని చెన్నైకు తీసుకెళ్లమని తెలిపినట్లు ఆ వ్యక్తులు పోలీసులకు వివరించారు. ఆయా వ్యక్తుల ఇద్దర్ని అరెస్ట్‌చేసిన పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఐశ్వర్య రస్తోగి పోలీస్ కవాతుమైదానంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాలులో ఆయా వివరాలను వెల్లడించారు. తడ వద్ద నెల్లూరువైపు నుండి చెన్నై వెళుతున్న వాహనాన్ని తనిఖీ చేయగా ఆ వాహనంలో రూ.6,33,69,500ల నగదుతోపాటు 55గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నా మన్నారు. స్వదేశీ కరెన్సీతోపాటు విదేశీ కరెన్సీ ఉన్నట్లు గుర్తించామన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం చేమకూరిపాళెం గ్రామానికి చెందిన మాచినీడు కనక సురేష్, చేమకూరి హరిబాబులు ప్రవీణ కుమార్‌జైన్‌వద్ద గుమస్తాలుగా పనిచేస్తున్నారని ఎస్పీ వివరించారు. యజమాని సూచనల మేరకు ఈ మొత్తాన్ని చెన్నైకు తరలిస్తుండగా తమ సిబ్బంది గుర్తించి పట్టుకోవడం జరిగిందన్నారు. నగదుకు సంబంధించి ఎటువంటి బిల్లులు, సమాచారం లేనందు వల్ల ఆ మొత్తాన్ని ఐటీ శాఖ అధికారులకు అప్పగించనున్నట్లు ఎస్పీ తెలిపారు. దీనిపై కేసు నమోదుచేసి విచారణ చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఆ ఇద్దరి వ్యక్తులను అరెస్ట్‌చేశామన్నారు. పెద్ద మొత్తాన్ని చాకచక్యంగా గుర్తించి పట్టుకున్న పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

సిబ్బందికి రివార్డులు: తడ - తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో కారులో తరలిస్తున్న రూ.6కోట్ల నగదును పట్టుకున్న సూళ్లూరుపేట సిఐ కిషోర్‌బాబు, తడ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బందిని ఎస్పీ అభినందించి వారికి నగదు రివార్డులనుఅందజేశారు. విలేకరులసమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పంచాతీయ ఎన్నికల్లో ప్రలోభాల జోరు

ప్రజల తీరు ప్రజాస్వామ్యానికే చేటంటున్న పరిశీలకులు

నర్సాపూర్, జనవరి 23, ప్రభాతవార్త: గల్లి నుంచి డిల్లీ దాక జరిగే ఎన్నికల్లో ప్రలోభాలకు దూరంగా ఉండాలని ఎంత విస్తృత ప్రచారం చేస్తున్నా కొన్ని వర్గాల్లోని ప్రజల్లో మాత్రం మార్పు రాలేకపోతుం డటంపై పరిశీలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీ ఎన్నికల్లో స్థానిక వ్యక్తుల ప్రభావం ఉంటుందనుకున్న పరిస్థితుల్లోనూ డబ్బు, మద్యమే ప్రధానం కావడం గమనార్హం. ఈ విష యంలో కొన్ని వర్గాల ప్రజలు అనుసరిస్తున్న వైఖరి ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టుగా మారడం ఆందోళన కలిగిస్తున్న అంశంగా పరిశీలకులు అభిప్రాయపడు తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా స్వామ్య వ్యవస్థలో వజ్రాయుధం లాంటి ఓటు హక్కును ఇలా నోటుకు, సీసాకు అమ్ముకునే విష సంస్కృతి నుంచి ఆ వర్గాల ప్రజలు బయటపడే దుకు అవగాహన కల్పించా ల్సిన అవసరమెంతైనా ఉందని పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా నీతి, నిజాయితీగా జన్మభూమి కోసం, స్వగ్రామ ప్రజల కోసం, గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం కోసం అడుగుపెట్టిన కొందరి ఆశలకు భంగం కలిగించేలా పలు పంచాయతీల్లో పరిస్థితులు చోటుచేసుకోవడం గమనార్హం. ఓటుకు నోటు, మద్యం పంపిణీకి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులది ఎంత తప్పు ఉందో అదే స్థాయిలో ఓటు వేయాలంటే తమను ప్రసన్నం చేసుకోవాల్సిందేనన్న కొన్ని వర్గాల ప్రజల డిమాండ్ అంతే తప్పుగా ఈ సందర్భంగా నొక్కి చెప్పవచ్చు. ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థులు తక్కువ తక్కువలో 2నుంచి5లక్షల వరకు ఖర్చు చేస్తుండగా మేజర్ గ్రామపంచాయతీల్లో దీనిస్థాయి రెట్టింపుకన్నా ఎక్కువేనని తెలుస్తుంది. పారిశ్రామిక ప్రాంతంతో కూడుకున్న పంచాయతీల్లోనైతే ఈ ఖర్చు అమాంతం ఎక్కువేనని పేర్కొంటున్నారు. ఇటీవల చిప్పల్‌తుర్తి ఎన్నికల నిఘా బృందం పెద్దఎత్తున మద్యం సీసాలను ఒక దుకాణంలో స్వాధీనం చేసుకోవడం ఈ సందర్భంగా గమనార్హం.



నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఓ పంచాయతీ ముఖచిత్రం. ఇటీవల చిప్పల్‌తుర్తిలో లభ్యమైన మద్యం(ఫైల్)

పంచాయతీ బరిలో మాజీ ఎమ్మెల్యే కూతురు

ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గం నుంచి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన స్వర్గీయ చిలుములవిఠల్‌రెడ్డి కుమార్తె అంబటికవిత పోటీ చేస్తుంది. నర్సాపూర్ మండలం లో కొత్తగా ఏర్పాటైన తిర్మలాపూర్ పంచాయతీ ఓసి మహిళకు రిజర్వు అయ్యింది. దీంతో ఇక్కడ ఆమెను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు వెనక్కి తగ్గకపోవడంతో పోటీ అనివార్యమైంది.

నేడు గీతంలో ఆరోగ్య యుటోపియా వైద్య ఆరోగ్య ప్రదర్శన 2019

ప్రభాతవార్త, విశాఖపట్నం : గీతం వైద్య కళాశాల, పరిశోధనా ఆసుపత్రి నిర్వహించు ఆరోగ్య యుటోపియా వైద్య ఆరోగ్య ప్రదర్శన 2019ను ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని గీతం వైద్య కళాశాల, పరిశోధనా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఈ ప్రదర్శన ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఈ ప్రదర్శన సభాకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ కె.భాస్కర్, అధ్యక్షులుగా గీతం ఎండీ ఎం.శ్రీభరత్ పాల్గొంటున్నారన్నారు. ఈ ప్రదర్శన ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు. ప్రదర్శనశాలలో ప్రదర్శించబడు శరీర భాగాలు, అని పనిచేయు విధానం గురించి అవగాహన కలిగిస్తామన్నారు. వివిధ శరీర భాగాలకు వచ్చే వివిధ రకాలైన వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ విధమైన శాస్త్రీయ అవగాహన కల్పించుట ద్వారా సందర్శకులు, వారి తల్లిదండ్రులు వైద్యవిద్యపై తమ పిల్లలలో ప్రోత్సాహాన్ని కలిగించడానికి దోహదం చేస్తాయన్నారు. విద్యార్థుల్లో వైద్య విద్యపై శాస్త్రీ అవగాహన కల్పిస్తామన్నారు. ఈ ప్రదర్శనలో వివిధ శరీర భాగాలను, పరికరాలను ప్రదర్శిస్తామన్నారు. ఈ ప్రదర్శన ప్రత్యేకతలు, వీడియో ప్రదర్శనలు ఉంటాయన్నారు.

ప్రపంచ స్థాయిలో జంగారెడ్డిగూడెం విద్యార్థుల ప్రతిభ

జంగారెడ్డిగూడెం, జనవరి 23, ప్రభాతవార్త: పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో గల అప్‌ల్యాండ్ ఏరియాలోని జంగారెడ్డిగూడెం యూసీమాస్ ఫ్రాంచైజీ విద్యార్థులు పట్టణ ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా ఇనుమడింపజేశారు. గత ఏడాది డిసెంబర్ 9వ తేదీన మలేషియాలోని తెనగా నేషనల్ యూనివర్శిటీలో జరిగిన అంతర్జాతీయ స్థాయి యూసీమాస్ పోటీ పరీక్షల్లో మన దేశ మువ్వన్నెల జెండాను గగన వీధుల్లో ఎగురవేశారు. ప్రపంచంలోని 79 దేశాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. సుమారు 16 వేల మంది విద్యార్థులు తమ ప్రతిభను చూపడానికి ప్రపంచ నలుమూలల్లోని వివిధ దేశాల నుండి హాజరుకాగా జంగారెడ్డిగూడెం యూసీమాస్ ఫ్రాంచైజీ బడ్స్ అండ్ బ్లోసమ్స్ విద్యార్థిని బి.గోష్మితదుర్గ 6 సంవత్సరాల (2వ తరగతి) విద్యార్థిని ఫ్లాష్ కాంపిటీషన్‌లో ప్రపంచ ఛాంపియన్‌గా నిలచి 300 యూఎస్ డాలర్లను ప్రైజ్‌మనీగా గెలుపొందడంతో పాటు, విజువల్ కాంపిటీషన్ కేటగిరి-ఎ లో మూడో ర్యాంకును సంపాదించుకుందని బడ్స్ అండ్ బ్లోసమ్స్ వ్యవస్థాపకులు పి.వి. వరలక్ష్మి బుధవారం విలేకరులకు తెలిపారు. అదేవిధంగా ఐ.మాధవన్, 5వ తరగతి విద్యార్థి విజువల్ కాంపిటీషన్ "కేటగిరి -ఇ"లో ఛాంపియన్‌గా నిలిచాడని తెలిపారు. అదేవిధంగా జి.యుక్తాసరయ, 3వ తరగతి (7 సంవత్సరాలు) విద్యార్థిని విజువల్ కాంపిటీషన్ 'కేటగిరి-డి'లో ఫస్ట్ ర్యాంకర్‌గా నిలవడంతో పాటు లిజనింగ్ కాంపిటీషన్‌లో ప్రపంచ స్థాయిలో 5వ ర్యాంకును సంపాదించడమే కాకుండా 50 యూఎస్ డాలర్లను ప్రైజ్‌మనీగా పొందిందని తెలిపారు. అదేవిధంగా ఎస్.హర్షిత, 3వ తరగతి (8 సంవత్సరములు), విజువల్ కాంపిటీషన్ 'కేటగిరి-డి'లో ఫస్ట్ ర్యాంకును సంపాదించుకుందని తెలిపారు. పి.రోహిత్‌మణికంఠ శ్రీరామ్ కేటగిరి-హెచ్‌లో ఫస్ట్ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. ఎం.శ్రవణ్‌బాబు విజువల్ కాంపిటీషన్ "కేటగిరి-ఎఫ్"లో మూడో ర్యాంకును సాధించాడని తెలిపారు. మరో విద్యార్థిని ఎస్.తన్విశ్రీ, 2వ తరగతి విద్యార్థిని కేటగిరి-ఎఫ్ విజువల్ కాంపిటీషన్‌లో మూడో ర్యాంకును కైవసం చేసుకుంది. అదేవిధంగా జి.మేఘన, 8వ తరగతి విజువల్ కాంపిటీషన్ కేటగిరి-ఎఫ్‌లో మూడో ర్యాంకును సంపాదించుకుందని బ్లడ్స్ అండ్ బ్లోసమ్స్ వ్యవస్థాపకురాలు వరలక్ష్మి విలేకరులకు తెలిపారు. ప్రపంచ స్థాయిలో ఈ ఘనతను సాధించిన ఈ 8 మంది విద్యార్థులు బడ్స్ అండ్ బ్లోసమ్స్ విద్యార్థులు కావడం గమనార్హం. ప్రపంచ స్థాయిలో ఇంతటి ఘన విజయాన్ని సాధించిన ఈ విద్యార్థులకు, బడ్స్ అండ్ బ్లోసమ్స్ వ్యవస్థాపకురాలు, జంగారెడ్డిగూడెం యూసీమాస్ ఫ్రాంచైజీ పి.వి.వరలక్ష్మికి విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందం హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బడ్స్ అండ్ బ్లోసమ్స్ వ్యవస్థాపకురాలు పి.వి.వరలక్ష్మి మాట్లాడుతూ మలేషియాలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో 4 నుండి 13 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2వ తేదీన గుజరాత్‌లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో కూడా తాము విజయం సాధించినట్లు సమాచారం అందిందని, వరల్డ్‌బుక్‌లోకి చేరడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, తెలిపారు. యూసీమాస్ వలన విద్యార్థుల్లో ప్రతిభ, విజ్ఞానాలు అమితంగా పెరుగుతుందని అన్నారు. ప్రతీ విద్యార్థి ఇండియాలో యూసీమాస్‌లో చేరితే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని అప్‌ల్యాండ్‌లో గల ప్రతీ విద్యార్థిని యూసీమాస్ విద్యార్థిగా చేయాలనే లక్ష్యంతో తాను ఉన్నానని యూసీమాస్ ఫ్రాంచైజీ వ్యవస్థాపకురాలు పి.వి.వరలక్ష్మి తెలిపారు. ఈ సమావేశంలో బడ్స్ అండ్ బ్లోసమ్స్ స్కూల్ నిర్వాహకులు పెన్మెత్స మహేష్‌వర్మ కూడా పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాలు అగ్రవర్ణ పేదలకు కల్పించిన రిజర్వేషన్‌లను అమలు చేయాలి. జి.కరుణాకర్‌రెడ్డి డిమాండ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జి.కరుణాకర్‌రెడ్డి

సైఫాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: అగ్రవర్ణ పేదలకు కల్పించిన పది శాతం రిజర్వేషన్‌లను తక్షణమే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు చేయాలని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. విద్యా ప్రవేశాలు, ఉద్యోగ నియా మకాలలో తెలంగాణ, నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభు త్వాలు ఈ రిజర్వేషన్‌లపై ఇప్పటి వరకు స్పందిం చకపోవడం శోచనీయమన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేసే ఉద్యోగాలతోపాటు ఇతర ఉద్యోగ నియామకాలు నిరుపేద ఓసిలకు రిజర్వేషన్‌లు వర్తింపజేస్తూ ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణ పేదలకు కల్పించే రిజర్వేషన్‌లలో కాపులకు ఐదు శాతం రిజర్వేషన్‌లు, మిగిలిన ఐదు శాతం అగ్రవర్ణ పేదలకు అమలు చేస్తామని ఏపి ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు ప్రకటించి అందరిని అయో మయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. అగ్రవర్ణ పేదల రిజర్వేషన్‌ల అమలుపై త్వరలో లక్నో, జైపూర్, ఫరిదాబాద్, బెంగుళూరు, భోపాల్ తదితర నగరాలలో జాతీయ చైతన్య సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పటేళ్ల నాగిరెడ్డి, పోలీసు నరసింహా రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సూర్యకుమార్, ఉషా, శ్రీనివాస, రఘునాధ్ తదితరులు పాల్గొన్నారు.



ఆధునాతన శాస్త్రీయ సాంకేతిక ప్రయోగశాల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శిద్ధా రాఘవరావు, తదితరులు

కాలుష్య రహిత పారిశ్రామిక హాబ్‌గా రాష్ట్రం

- ప్రజలకు ఇబ్బందులు కలిగించే పరిశ్రమల తరలింపు లేదా లైసెన్సు రద్దు

- శ్రీకాకుళం, కడప, ప్రకాశం, అనంతపురం జిల్లాల్లో కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయాలు: మంత్రి శిద్ధా రాఘవరావు

ప్రభాతవార్త, విశాఖపట్నం: కాలుష్య రహిత ప్రారిశ్రామిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని ఏపీ పర్యావరణ, అడవులు, శాస్త్రసాంకేతిక శాఖామాత్యులు శిద్ధా రాఘవరావు అన్నారు. కాలుష్యాలను వెదజల్లే పరిశ్రమలకు హెచ్చరికలు జారీ చేస్తామనీ, అప్పటికీ వారిలో పరివర్తన రాకుంటే వాటిని వేరే ప్రాంతాలకు తరలించడమో లేక వాటి లైసెన్సులను రద్దు చేయడమో జరుగుతుందని మంత్రి తెలిపారు. నగరంలోని కాలుష్య నియంత్రణ మండలి భవనంలో ఏర్పాటు చేసిన ఆధునాతన శాస్త్రీయ సాంకేతిక ప్రయోగశాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జాతీయ అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా ఆంధ్ర ప్రదేశ్ మ్యాప్‌లో ప్రముఖ స్థానాన్ని పొందిన విశాఖలో వాయు, నీటి కాలుష్యం పెరుగుతుండటం వలన కొత్త పరిశ్రమల రాకకు కాస్త ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురవుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొనే రాష్ట్ర ప్రభుత్వం అధునాతన, శాస్త్రీయ సాంకేతిక ప్రయోగశాలను రూ.19 కోట్ల ప్రపంచ బ్యాంక్ నిధులతో ఏర్పాటు చేసిందన్నారు. పారిశ్రామిక వాడలు నుంచి వచ్చే వాయువులు, వ్యర్థ పదార్థాలను సేకరించి పరీక్షలు పంపేందుకు దిల్లీ వంటి మహా నగరాలను ఆశ్రయించాల్సి వచ్చేదనీ, మరికొన్ని సార్లు బెల్జియం వంటి దేశాలకు కూడా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వెళ్లేవారని తెలిపారు. ప్రపంచస్థాయి కలిగిన ఈ ప్రయోగశాల అందుబాటులోకి రావడంతో ఇకపై ఆ తిప్పలు తప్పినట్లేనని సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని శ్రీకాకుళం, ప్రకాశం, అనంతపురం, కడప తదితర ప్రాంతాల్లో ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటివరకూ ఖాళీగా ఉన్న చీఫ్ ఇంజనీరు పోస్టులను కూడా భర్తీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రయోగశాలకు సంబంధించి పారిశ్రామిక వాడల్లో శాంపిళ్ల సేకరణపై సిబ్బందికి శిక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించే క్రియలో భాగంగా పర్యావరణాన్ని రక్షిస్తే.. అది మనుషులను రక్షిస్తుందనే నినాదంతో గ్రీనరీ పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో విద్యా సంస్థలు, పారిశ్రామికవేత్తలను కూడా భాగస్వామ్యం చేస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖలో ఒక్కోసారి గాలి పీల్చుకోవడానికే ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులు తలెత్తుతున్నాయని అన్నారు. ఇలాంటి ఆధునిక ప్రయోగశాలలు రావడం వలన ఇక్కడి ప్రజలకు ఆరోగ్యపరంగా ఎంతోఉపయోగంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలోపాల్గొన్న ఎపి పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు చైర్మన్ బిఎస్ఎస్ ప్రసాద్ రెండు మొబైల్ వ్యాన్ల పనితీరును వివరించారు. ఒక్కో మొబైల్ వ్యాన్‌కూ రూ.1.8 కోట్ల ఖర్చు అయిందన్నారు. ఈ వ్యాన్ల సహాయంతో పరిశ్రమల నుంచి వెలువడే విష వాయువుల శాతాన్ని ఖచ్చితంగా కొలవచ్చని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబరు సెక్రటరీ వివేక్‌యాదవ్, విశాఖపట్నం పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు జోనల్ కార్యాలయంజాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు ఎన్‌వి భాస్కరరావు, రీజనల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్ష్మీనారాయణ, ఇతరులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రయోగశాలకు సంబంధించి మంత్రి శిద్ధారాఘవరావు బ్రోచర్‌ను విడుదల చేశారు.

జగన్‌పై హత్యాయత్నం కేసులో ఎన్ఐఏ చార్జ్‌షీట్

ఎన్ఐఏ విచారణ ఆపాలంటూ ప్రభుత్వం పిటిషన్

విజయవాడ సిటి, జనవరి 23, ప్రభాతవార్త: ప్రతిపక్ష వైసిపి పార్టీ అధినేత జగన్‌పై విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన హత్యాయత్నం కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బుధవారం చార్జ్‌షీట్‌ను న్యాయమూర్తికి సమర్పించింది. ఈకేసులో నిందితుడు శ్రీనివాసరావు జైల్లో రాసిన 22 పేజీల పుస్తకాన్ని చార్జ్‌షీట్‌తో పాటు జతచేసింది. చార్జ్‌షీట్ కాపీని ఎవరికి అందకుండా చూడాలని, గోప్యంగా వుంచాలని కోర్టు సిబ్బందిని ఈ సందర్భంగా న్యాయమూర్తి ఆదేశించారు. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న జునుమిల్లి శ్రీనివాసరావును ఏ1 నిందితుడుగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. కుట్రకోణం వుందేమోనని విచారణ కొనసాగిస్తామని ఎన్ఐఏ అధికారులు కోర్టుకు తెలిపారు. చార్జ్‌షీట్లో ఏముందే ఈనెల 25న తెలిసే అవకాశముంది. ఈ కేసులో పలు పిటీషన్లు పెండింగ్‌లో వుండగా అత్యవసరంగా చార్జ్‌షీట్ దాఖలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిందితుడి తరపు న్యాయవాది మట్టా జయకర్ ప్రశ్నించారు.

ఎన్ఐఏ విచారణ ఆపాలంటూ ప్రభుత్వంపిటీషన్...: ప్రతిపక్షనేతవైసిపి అధినేత జగన్ మోహన్‌రెడ్డిపై విశాఖ ఏయిర్‌పోర్టులో జరిగిన హత్యాయత్నం కేసును దర్యాప్తు చేస్తున్న ఎన్ఐఏ విచారణను ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం కోర్టులో పిటీషన్‌ను దాఖలు చేసింది. హత్యాయత్నానికి సంబంధించిన కేసు హైకోర్టు పరిధిలో వున్నందున ఎన్ఐఏ విచారణను నిలిపేయాలని ఆ పిటీషన్‌లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.

ఓటమి తెలిసే సాకులు వెతుకుతున్న చంద్రబాబు: వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: ఈవిఎంలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి అనుమానాలు చూస్తుంటే ఓటమికి ముందుగానే సాకులు కోసం వెతుకుతున్నట్లుగా ఉందని, ఈవిఎంను ట్యాంపర్ చేసి చూపమని ఈసి సవాలుచేస్తే ఒక్క పార్టీ కూడా ముందుకు రాలేదని వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. ట్యాంపర్‌కు అవకాశమే ఉంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగి ఉండేది, ఇప్పుడు నాయుడుబాబు బిజెపిని వదిలేవాడు కాదన్నారు. ఎన్‌టిఆర్ జీవించి ఉన్నపటి రాచకోట రహస్యాలు నాదెండ్ల బయటపెట్టాక చంద్రం సారు అలర్టు అయ్యాడని, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ నోరు మెదపవద్దని ఆదేశించారట. ఆయన ఏపికి వచ్చి మాట్లాడితే ఇంకా డ్యామేజీ జరుగుతుందని బయటపడుతున్నాడు. నాదెండ్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నాడన్నారు. యూనిఫాంలో ఉన్న కానిస్టేబుల్‌ను నడిరోడ్డుపై కొడతారా? టిడిపి నాయకుడు చిత్తూరు జిల్లాలో కర్రతో బాదిన వీడియో మీ వరకు రాలేదా బాబు అంటూ ప్రశ్నించారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా పచ్చచొక్కాలకు అప్పగించారా, మూడు నెలలు ఓపిక పడితే పీడా విరగడ అవుతుందని ఉద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు.

సరకు రవాణా పనితీరుపై

కృష్ణపట్నం పోర్టు రవాణా వినియోగదారుల సమీక్షా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న రైల్వే అధికారులు

సికింద్రాబాద్ (మెట్టుగూడ) ప్రభాతవార్త: కృష్ణపట్నం పోర్టు రవాణా వినియోగదారుల సమీక్షా సమావేశం బుధవారం దక్షిణ మధ్యరైల్వే కేంద్ర కార్యాలయం (రైల్వే నిలయం)లో జరిగింది. ప్రిన్సిపల్ ఛీఫ్ అపరేషన్స్ మేనేజర్ ఎన్.మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఛీఫ్ ఫ్రైట్ ట్రాన్స్‌పోర్టు మేనేజర్ డి. నాగ్యాతో పాటు అపరేటింగ్ మరియు కమర్షి యల్ విభాగం ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దక్షిణ మధ్యరైల్వే ద్వార నిర్వహించ బడుతున్న ముఖ్యమైన పోర్టులో ఒకటైన కృష్ణపట్నం పోర్టు వద్ద సరుకు రవాణా పనితీరును సమీక్షించడం కోసం ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత అర్థిక సంవత్సరంలో డిసెంబర్ 2018 వరకు కృష్ణ పట్నం పోర్టు నుండి అనూహ్య స్థాయిలో 15.19 మిలియన్ టన్నుల సరుకు రవాణా జరిగిందని తెలిపారు. ఈ అర్థిక సంవత్సరం చివరి వరకు ఇదే విదమైన ఉత్సాహంతో ముందుకు సాగుతూ 20.25 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. పోర్టు అధికార, సరుకు రవాణ, వినియోగ దారులతో సమగ్రమైన చర్చజరుపడం ద్వార సమస్యకు పరిష్కారం చేయడానికి మరియు సరుకు రవాణా లక్ష్య సాధనలో విజయం సాధించడానికి ఈ సమావేశం ఉపయోగ పడుతుందన్నారు. సరుకు రవాణా ఎగుమతిలో మెరుగుదల కోసం రవాణా వినియోగదారులకు ఇవ్వబడుతున్న వివిద రాయితీ పథకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్స్‌ద్వార ఈ సందర్భంగా వివరించారు. త్వరలో ప్రారంభించబోయే ఓబుల్ వారి పల్లె, కృష్ణ పట న్నం మద్య కొత్త రైల్వే మార్గ నిర్మాణం గురించి సరుకు రవాణా అభివృద్ధికై కార్యచరణ ప్రణాళిక గురించి ఈ సమావేశంలో చర్చించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పట్నం పోర్టు చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ అనిల్ ఎన్‌గ్లూరి, పోర్టు ఛీఫ్ అపరేషన్స్ ఆఫీసర్ సుబ్బారావు, జిందాల్ స్టీల్స్ సంస్థ ఉపాధ్యక్షులు సుశీల్ నోవల్‌తో పాటు ప్రధాన సరుకు వినియోగదారుల ప్రతినిధులు పాల్గొన్నారు.

నవరత్నాలను కాపీకొట్టారనడంపై ఆర్థిక మంత్రి యనమల ఆగ్రహం

- పత్రికా ప్రకటనలో వైఎస్సార్సీపై ధ్వజం
- కుంభకోణాలే జగన్మోహనరెడ్డి నవరత్నాలు: యనమల



వెలగపూడి, సచివాలయం, జనవరి 23, ప్రభాతవార్త: వైఎస్సార్సీ అధినేత, ప్రతిపక్షనేత జగన్ నేరాలను కాపీకొట్టడం ఎవరితరమూ కాదు. హెర్యార్డు యూనివర్సిటీలో జగన్ అవినీతి ఒక సబ్జెక్టు. నవరత్నాలు కాదు జగన్‌వి అష్టావక్ర దోపిడీలు, ఎమ్మార్ కుంభకోణం జగన్ 1వ రత్నం. లైటానియం కుంభకోణం ఇంకో రత్నం. వోక్స్‌వ్యాగన్ కుంభకోణం మరో రత్నం. మద్యం కుంభకోణం ఇంకోరత్నం. ముగ్గురాయి కుంభకోణం ఒక రత్నమైతే, బాక్సైట్ కుంభకోణం ఇంకో రత్నం. ఇసుక ఖనిజం కుంభకోణం జగన్ మరో రత్నం. వాన్‌పిక్ కుంభకోణం ఇంకో రత్నం. లేపాక్షి కుంభకోణం జగన్ మరో రత్నం. జలయజ్ఞం ధనయజ్ఞం ఇంకో కుంభకోణం, ఈవిధంగా చెప్పుకుంటూపోతే.. జగన్ కుంభకోణాలకు అంతేలేదు. రూ. లక్ష కోట్లు, 13 చార్జిషీట్లు, 16 నెలల జైలు, ఇవితప్ప జగన్ సాధించిందేముంది? ఫించన్ 10 రెట్లు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీ ఒక్కటే. రూ.200 నుంచి రూ.2 వేలకు పెంచిన ఘనత టిడిపిదే. 3 ఎకరాల రైతుకున్న రాబడి ప్రతి ఫించన్‌దారుడికి ఆత్మగౌరవం పెంచాం ఫించన్‌దారులకు నెలకు రూ.2 వేలు పింఛన్ గొప్ప భరోసా, పింఛన్లు పెంపును అందరూ స్వాగతించాలి. పేదలకు పింఛన్ల పెంపును వైఎస్సార్సీ నిందిస్తోంది. కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే నిందిస్తోంది. ఆటో డ్రైవర్లకు పన్ను తొలగిస్తే నిందిస్తున్నారు. ట్రాక్టర్లపై పన్ను తొలగిస్తే విమర్శిస్తున్నారు. మంచి చేయడాన్ని వ్యతిరేకించే ఏకైక పార్టీ వైఎస్సార్సీ. సమాజానికి చెడు జరగాలని కోరే పార్టీ వైఎస్సార్సీ. పేదల సంక్షేమ పార్టీ తెలుగుదేశం. ప్రజాధనం దోపిడీ పార్టీ వైఎస్సార్సీ. నిర్మాణానికి టిడిపి నిదర్శనం, విధ్వంసానికి నిదర్శనం వైఎస్సార్సీ. అందుకే అన్నివర్గాల ప్రజలు టిడిపి వెన్నంటే ఉన్నారని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.

కుట్ర ప్రకారమే జగన్‌పై హత్యాయత్నం: పద్మ



హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: వైఎస్సార్సీ అధ్యక్షుడు జగన్‌పై విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన హత్యాయత్నం కుట్ర ప్రకారమే జరిగిందని వైఎస్సార్సీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ ఆరోపించారు. బుధవారం వైఎస్సార్సీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై జరిగిన జరిగిన హత్యాయత్నం కేసును నీరుగార్చడానికే రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిందని విమర్శించారు. వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో ఎన్ఐఏ దర్యాప్తు ముందుకు సాగకుండా అడ్డుపడుతుందని చంద్రబాబు కాదా అంటూ ప్రశ్నించారు. ఎన్ఐఏ విచారణలో చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ పాత్ర బయటకు వస్తుందనే భయం కనిపిస్తుందని ఆరోపించారు. అందుకే సిట్ దర్యాప్తు మాత్రమే ఫైనల్ కావాలనే భావనలో చంద్రబాబు ఉన్నట్లు తెలుస్తుందన్నారు. ఎన్ఐఏ విచారణ ఆపేందుకు చంద్రబాబు ప్రధానికి లేఖ కూడా రాశారని తెలిపారు. ఈ కేసులో ఆధారాలతో ఎన్ఐఏకు ఇవ్వకుండా ఉండేందుకు చంద్రబాబు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకే ఇలాంటి కుట్రలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పదేపదే ఎన్ఐఏ విచారణకు చంద్రబాబు అడ్డుపడటం చూస్తుంటే ఈ కేసులో ఆయన పాత్ర ఉందనేది స్పష్టం అవుతుందన్నారు. చంద్రబాబు తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఆయనకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో సమస్యలను వదిలి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని, కానీ ఆయన మీటింగ్ అంటే ఇతర పార్టీల నేతలు టైం ఇవ్వని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాకుండా స్వప్రయోజనాల కోసమే ఆయన ఢిల్లీ వెళ్తున్నారని విమర్శించారు. చంద్రబాబు ఈవిఎంలు వద్దు అంటున్నారని, 2014లో ఆయన ఈవిఎంలను ట్యాంపరింగ్ చేసే గెలిచారా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబును కలిసి వచ్చిన తరువాత టిజి వెంకటేష్ జనసేనతో పొత్తు అంటూ మాట్లాడుతారని, కానీ ఆ కొద్ది సేపటికే టిడిపి ఆ వ్యాఖ్యలను ఆసహనం అని లీకులు ఇస్తారని వ్యాఖ్యానించారు. టిడిపి, బిజెపి, కాంగ్రెస్, జనసేన అంతా ఒక్కటేనని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఓటమికి చంద్రబాబు సాకులు వెతుక్కునే పనిలో పడినట్లుగా కనిపిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు డ్రామాలన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు.

శ్రీవారి సర్వదర్శనం 6 గంటలు

తిరుమల, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో భక్తులు బాగా తగ్గుముఖం పట్టారు. బుధవారం ఉదయానికి తిరుమలలో భక్తుల సంఖ్య తగ్గడంతో వైకుంఠం-2లో 2కంపార్టుమెంట్లలో వుండగా సాయంత్రానికి 8కంపార్టుమెంట్లలో వుండటంతో సర్వదర్శనానికి 6గంటలు సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రంవరకు42వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

రూ. 2600 కోట్లతో చిత్తూరు జిల్లాలో
శాశ్వత మంచినీటి పరిష్కారం

- మహిళా సంఘాల్లోని ప్రతి సభ్యురాలికి రూ.10 వేలు
- ట్రాక్టర్, ఆటోలకు టాక్స్ రద్దు: మంత్రి అమరనాథరెడ్డి



అర్జీలను స్వీకరిస్తున్న మంత్రి అమరనాథరెడ్డి

గంగవరం, జనవరి 23, ప్రభాతవార్త: రూ. 2600 కోట్లతో వాటర్‌గ్రిడ్ ద్వారా గండికోట రిజర్వాయర్ నుండి చిత్తూరు జిల్లాలో శాశ్వత తాగునీటి పరిష్కారానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి తెలిపారు. చిత్తూరు జిల్లా గంగవరం మండలంలోని కల్లుపల్లె, కలగటూరు, తాళ్లపల్లె, పంచయతీలలో గ్రామదర్శిని-గ్రామవికాసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.2600 కోట్లతో వాటర్‌గ్రిడ్ ద్వారా గండికోట రిజర్వాయర్ నుండి జిల్లాలో తీసుకొచ్చి ఇంటింటికి నీటిని అందించే కార్యక్రమానికి టెండర్లు పూర్తి కానున్నాయని తెలిపారు. ట్రాక్టర్, ఆటోలకు టాక్స్ రద్దు చేయడం ద్వారా ఎంతో మందిమేలు జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాల్లోని ప్రతి సభ్యురాలికి రూ.10వేలను త్వరలోనే అందించనున్నామని తెలిపారు. కృష్ణ జలాలు చిత్తూరు జిల్లాకు రావడం చారిత్రక ఘట్టమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన భగీరథ ప్రయత్నంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. 1100కు ఫోన్ చేసి రేషన్ కార్డులు పొందవచ్చని తెలిపారు. మహిళలకు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు, ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. పార్టీలకు అతీతంగా టిడిపి ప్రభుత్వం అర్హులకు పెంచన్లు పంపిణీ చేస్తుందన్నారు. చదువుకున్న యువతకు నిరుద్యోగ భృతి ఇస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం ప్రతి గ్రామంలోను ఎల్ఇడిలతో విద్యుత్ కాంతులు నింపిందని, రాష్ట్రంలో 3లక్షల రేషన్ కార్డుల అందించామని తెలిపారు. 40శాతం కంటే ఎక్కువ వికలాంగత్వం ఉంటే పెంచన్లు అందించామని తెలిపారు. ముఖ్యమంత్రి పై నమ్మకంతోనే రాష్ట్రానికి భారీ పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. చంద్రన్న బీమా లాంటి పథకాన్ని భారతదేశంలో మరే రాష్ట్రం అమలు చేయడం లేదన్నారు. రూ.25వేల కోట్లు రైతు రుణమాఫీ చేసిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రైతులుపడ్డ కష్టాల నుంచి గట్టెక్కించేదుకు నిర్దేశించిన సమయంలోనే నిరంతరాయంగా విద్యుత్‌ను అందిస్తూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇక రైతులకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి అందులో భాగంగా రైతురథంద్వారా సబ్సిడీతో ట్రాక్టర్లను, యాంత్రీకరణ, గిట్టుబాటు ధర కల్పించడం, సబ్సిడీ విత్తనాలు పోషకాల పంపిణీ, లోవోల్టేజీ సమస్య తలెత్త కుండా నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు, నీరు చెట్టు కార్యక్రమం ద్వారా కోట్లాది రూపాయలను ఖర్చుచేసి చెరువులు చెక్ డాములు మరమ్మతు పనులు చేయించడం, కోల్డ్‌స్టోరేజీలను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. అనుకోని పరిస్థితుల్లో ప్రమాదం జరిగి కుటుంబంలో వ్యక్తి మరణిస్తే చంద్రన్నబీమా పథకంద్వారా రూ.5లక్షలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న జాతీయ సఫాయి కర్మచారీ ఛైర్మన్

తిరుమల, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరుని బుధవారం ఉదయం జాతీయ సఫాయి కర్మచారీ ఛైర్మన్ మనహర్ వాల్జీబాయ్ జాలదర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో స్వామివారి ఆశీస్సులందుకున్న వీరికిరంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, శ్రీవారిఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంధ్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి చిత్రపటం బహుకరించారు.



బుధవారం తిరుమలలో స్వామిని జాతీయ సఫాయి కర్మచారీ ఛైర్మన్ మనహార్ వాల్జీబాయ్

'తుడా' అభివృద్ధికి బహుదూరం!

- 9 మండలాలు కలపడంలో సుదూర కాలయాపన
- 23 మండలాలను ఏవిధంగా కలిపి అభివృద్ధి చేస్తారో దేవుడుకే ఎరుక అంటున్న మేథావులు, నగర ప్రజలు

తిరుపతి (ఎస్వీవర్సిటీ), ప్రభాతవార్త: తుడా అభివృద్ధి బహుదూరంగా కనిపిస్తోంది. తుడా మాటలు కోటలు దాటుతున్నాయి. అభివృద్ధి మాత్రం ఎక్కడా కనపడ లేదు. అంతా కాగితాలకే పరిమితమవుతున్న నేపథ్యం. గత 15 సంవత్సరాలుగా తుడా ఎటువంటి అభివృద్ధికి నోచుకోక, గోడలపై బొమ్మలు, హుండీలు, మొక్కల పెంపుకు, చిన్న చిన్న పనుల అభివృద్ధికి పెద్దపీఠ వేస్తూ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనా తయారైందని మేథావులు, నగర ప్రజలు, విద్యావేత్తల నుంచి పెద్ద ఎత్తున వినిపిస్తున్న ఆరోపణలు. గత బోర్డు సమావేశ సుదీర్ఘ కాలంలో తొమ్మిది మండలాలు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించలేని ప్రభుత్వ, తుడా అధికారులు, 23 మండలాల పరిధిలో ఉన్న ప్రజల సమస్యలను 15 రోజుల్లో ఏవిధంగా తెలుసుకుని దానికి సంబంధించిన నివేదికలను ఏవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంపొంది వాటిని కలిపి ఆ మండలాలను ఏవిధంగా అభివృద్ధి చేస్తారో ఆ దేవుడే ఎరుకని వారి నుంచి వినిపిస్తున్న విమర్శలు.

మాదిగల గొంతుకోసిన 'బాబు'

ఫిబ్రవరి 19న మాదిగల విశ్వరూపం: మందకృష్ణమాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త: మాదిగ, రెల్లి కులాలు వాటి ఉప కులాల ఆధ్వర్యంలో అమరావతిలో ఫిబ్రవరి 19న జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం నగరంలో ఓ హోటల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలంగాణాలో నడిచినా ఏపీలో గెలిచినా అది కేవలం మాదిగ, రెల్లి, వాటి ఉపకులాల దయతోనేనన్న విషయం మరిచి పోయి వ్యవహరిస్తున్నారన్నారు. మాలలకు పెద్దపీట వేస్తూ మాదిగల గొంతుకోసిన ఘనత చంద్రబాబునాయుడుదేనన్నారు. 2014 జూన్ నెలలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డిసెంబరు 2014లో జూపూడి ప్రభాకరరావుకు ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని కట్టబెట్టినప్పటి నుంచి స్వరంలో మార్పు వచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 41 లక్షల మంది మాలలు ఉంటే 39 లక్షల మంది మాదిగలు, 6 లక్షల వరకూ రెల్లి కులస్తులు ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ఎస్సీ కార్పొరేషన్‌కు 40వేల కోట్లు నిధులు కేటాయించామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ తమ వర్గానికి 400 కోట్ల రూపాయలు కూడా దగ్గలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ, మంత్రి నక్కా ఆనందబాబు, క్రైస్తవ మైనార్టీశాఖ ఛైర్మన్ ఇమ్మాన్యుయేల్ తదితర వ్యక్తులంతా మాల సామాజికవర్గీయు లేనన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణకు, తెలంగాణాలో ఎన్నికల మేనిఫెస్టేలో కూడా వర్గీకరణకు అంగీకరించిన చంద్రబాబు కేవలం ఒక్క నవ్యాంధ్రప్రదేశ్‌లో ఎందుకు వ్యతిరేకంగా ఉన్నారని ఆయన నిలదీశారు. ఫిబ్రవరి 13న అమరావతిలో చంద్రబాబు నిర్వహించబోయే సభ కంటే పెద్దసభ నిర్వహించి తమ సత్తా ఏంటో మాదిగలు చూపిస్తారని ఆయన హెచ్చరించారు. సమావేశంలో తొత్తరమూడి శ్రీనివాసరావు, జిల్లా ఇన్‌చార్జి ఇవిఆర్‌వి కుమార్, కాంతారావు, చిన్నా, మధుబాబు, సాధూరావు, మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు రోజులకే అత్యవసర లిస్టింగ్ చీఫ్ జస్టిస్ రంజన్‌గగొయ్



న్యూఢిల్లీ, జనవరి 23: కేసుల కేటాయింపులో వెల్లువెత్తిన గత విమర్శలను దృష్టిలో ఉంచుకుని డిజిటల్‌వ్యవస్థను ఆధునీకరించి కేసుల కేటాయింపును అమలుచేసేందుకు సుప్రీంకోర్టు ప్రధా నన్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్ నిర్ణయించారు. ఇందుకు ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తోంది. నాలుగురోజులు వేచి ఉండనవసరం లేకుండా న్యాయవాదులు వారి వారి పిటిషన్లను అత్యవసర లిస్టింగ్‌కోసం చేసుకునేవిధంగా రిజిస్ట్రార్ వ్యవస్థను డిజిటైజ్‌చేస్తున్నారు. ఈ వ్యవస్థతో కేసుల ఫైలింగ్ ఆటోమేటిక్‌గానే నాలుగురోజుల్లో విచారణకు వస్తుందని, అంతకుమించి న్యాయవాదులు వేచి ఉండనవసరం లేదని రంజన్ గగోయ్ వెల్లడించారు. న్యాయవాదులు మొత్తం తమ కేసులను అత్యవసర లిస్టింగ్‌కోసం రిజిస్ట్రార్‌వద్ద నమోదుచేయించుకుంటే సరిపోతుందని, వెంటనే తాము ఆ పిటిషన్‌ను పరిశీలిస్తామన్నారు. ఒక న్యాయవాదినుంచి వచ్చిన అత్యవసర లిస్టింగ్ ఫిర్యాదుపై రంజన్ గగోయ్ తక్షణమే స్పందించారు. జస్టిస్ ఎల్.నాగేశ్వరరావు, సంజీవ్‌ఖన్నాలున్న బెంచ్‌పై అత్యవసర లిస్టింగ్‌కు దాఖలుచేస్తే మూడురోజులయినా తన కేసు రాలేదని లిస్టింగ్ కాలేదని ఫిర్యాదుచేసారు. గత ఏడాది అక్టోబరు 3వ తేదీ ఆయన బాధ్యతలు స్వీకరించిన మొదటిరోజే ఛీఫ్‌జస్టిస్ తన వైఖరిని స్పష్టంచేసారు. కేసుల విచారణకు సంబంధించి ప్రాధాన్యతా క్రమాన్ని పాటిస్తామని, అత్యవసర విచారణలు సైతం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. అప్పట్లో చీఫ్‌జస్టిస్ మార్గదర్శకాలు, నిబంధనలు రూపకల్పనచేసేంతవరకూ ఎలాంటి అత్యవసర లిస్టింగ్‌లు ఉండవని కూడా ఆనాడేప్రకటించారు. ఎవరైనా మరుసటిరోజే వారిని ఉరితీసే పరిస్థితి వస్తే అలాంటి పిటిషన్లను అత్యవసర విచారణకింద పరిశీలిస్తామని, అలాంటి పిటిషన్లను అత్యవసర జాబితాచేస్తారని చీఫ్‌జస్టిస్ ఆనాడు ప్రకటించిన సంగతి తెలిసిందే.

సామాజిక దృక్పథం, అంకితభావంతో పనిచేయాలి: మంత్రి దేవినేని

విజయవాడ సిటి, జనవరి 23, ప్రభాతవార్త: సామాజిక దృక్పథంతో యువ ఇంజనీర్లు జలవనరుల శాఖలో అంకితభావంతో కూడిన పనితీరు చూపాలని, నిబద్ధతతో కూడిన పనితీరు ఎంతో ముఖ్యమని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. బుధవారం విజయవాడ జలవనరుల శాఖ మంత్రి క్యాంప్ కార్యాలయంలో రైతు శిక్షణ కేం ద్రంలో భూగర్భ జలాలల అభివృద్ధి మరియు నిర్వహణపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం ఒక చారిత్రాత్మకమైన ఘట్టమన్నారు. కృష్ణాజలాలలను చిత్తూరు జిల్లాకు అందించడం ద్వారా భారత స్వాతంత్ర్యానంతరం 65 సంవత్సరాల కల నెరవేరిందనా న్నరు. జలవనరుల శాఖలో పనిచేయడం ఒక గొప్ప అదృష్టమని, 58 మందిని నూతనంగా ఎంపిక చేశామనా న్నరు. యువత ఉత్సా హంతో కూడిన పనితీరు చూపుతారని అదే తీరులో శాఖలో కూడా కష్టించి పనిచేసి ప్రజలకు తమవంతు సేవలందించాలని పిలుపునిచచ్చారు. ఈ సందర్భంగా భూగర్భ జలాల అన్వేషణ అనే పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. శిక్షణ కార్యక్రమాల ద్వారా యువత వారిలోని నైపుణ్యాన్ని మరింత పెంచుకోవాలనా న్నరు. జలవనరుల శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన వారి పూర్తి అనుభవాన్ని అందించడానికి కేంద్ర జలవనరుల సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్రంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి అమలు చేస్తున్న ప్రతి అంశంపైనా క్షుణ్ణంగా అవగాహన పెంచుకుని సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఒత్తిడిలో కూడా సమర్థవంతమైన పనితీరు చూపడంలో నైపుణ్యాన్ని పెంచుకునే విషయంలో శిక్షణా కార్యక్రమాని న్న సద్వినియోగంచేసుకోవాలని నూతనంగా నియమించబడ్డ అధికారులకు జలవనరుల శాఖకార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల సిజిడబ్ల్యు బోర్డు అధికారులను ఆయన అభినందించారు. రెండవరోజు శిక్షణలో భాగంగా రీజనల్ డైరెక్టర్ డి సుబ్బారావు శిక్షణ కార్యక్రమాలను వివరాలను వివరించారు. గ్రౌండ్‌వాటర్ డైరెక్టర్ కె వేణుగోపాల్ ఆచార్య ఎన్‌జీ రంగా యూనివర్శిటీ డీన్ కె ఎల్లారెడ్డిలు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా కేంద్ర భూగర్భ జలవనరుల సంస్థ ఎన్‌జిఆర్‌ఐ, రాష్ట్ర ప్రభుతా న్వికి సంబంధించిన సమన వ్యయ శాఖల అధికారులు, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ అధికారులు, వసార్ లాబ్స్ ప్రతినిధులు తదితరులు నూతన ఆవిష్కరణలపై సమావేశంలో వివరించారు.

SINGAM KUIL RED WEDNESDAY : Draw No:189 DrawDate on:23/01/19

SINGAM SERIES	KUIL SERIES
1st Prize Rs.50,000/- 119692	1st Prize Rs.50,000/- 596949
2nd Prize Rs.7,000/- 77146	2nd Prize Rs.7,000/- 38449
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
02377 05775 09315 21434 26352	01825 18728 38655 56726 65666
29978 36243 59906 77487 79370	76550 79353 82413 86945 95805
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0801 1396 4021 4428 5102 7043 8134	0379 0412 4279 5932 6246 6958 8589
8282 9846 9950	9012 9254 9885
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1058 1268 2486 3333 5053 6511 6676	0617 1699 2055 3444 4850 5227 6045
7276 7293 8292	8227 8726 8867
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0039 1275 2805 4507 6245 7843 9325	0116 1810 3498 4801 5946 7842 8872
0240 1374 2855 4652 6668 7862 9382	0151 1900 3621 4819 6425 7900 8955
0273 1499 2941 4865 6985 7885 9393	0274 1957 3633 4967 6432 7923 9023
0283 1611 2953 4974 6990 8321 9410	0524 2421 3683 5009 6474 7967 9044
0294 1923 3081 5268 7047 8400 9491	0614 2459 3782 5023 6525 8100 9122
0316 1939 3162 5356 7095 8415 9626	0723 2545 3971 5166 6687 8173 9278
0406 1944 3185 5516 7204 8502 9787	0783 2553 4049 5169 7051 8293 9364
0507 2035 3198 5564 7228 8620 9814	0800 2823 4075 5242 7261 8381 9651
0605 2060 3471 5592 7240 8627 9919	0920 2846 4105 5275 7356 8461 9689
0609 2198 3495 5832 7402 8731 9997	1065 2902 4185 5328 7438 8516 9903
0651 2233 3516 5891 7420 8763	1155 3021 4224 5416 7458 8600
0724 2358 3584 6083 7480 8891	1205 3083 4289 5451 7477 8635
0809 2441 4081 6156 7604 8895	1597 3207 4448 5839 7620 8737
0982 2581 4139 6172 7657 9248	1626 3439 4721 5846 7686 8795
1243 2741 4273 6215 7744 9299	1660 3462 4765 5878 7803 8835

ROSA DEER PEARL WEDNESDAY : Draw No:189 DrawDate on:23/01/19

ROSA SERIES	DEER SERIES
1st Prize Rs.50,000/- 968335	1st Prize Rs.50,000/- 131581
2nd Prize Rs.7,000/- 91183	2nd Prize Rs.7,000/- 84070
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
01580 03793 08319 10326 23122	01863 10280 31103 33628 48924
24056 30570 36898 41696 74427	61758 63977 67684 81296 92719
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0378 1578 1609 2101 2616 5043 6030	0526 0814 1554 1646 1980 5148 6612
6593 7773 9246	6752 8657 9018
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0671 0674 1062 1258 2683 3167 4068	0450 1849 4356 5989 8275 8663 8864
7483 8952 9984	8882 9082 9981
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0020 2183 3757 4724 6397 7754 8608	0201 1556 2923 4464 6046 8096 9086
0244 2192 3783 4763 6488 8058 8667	0225 1731 3161 4614 6085 8123 9191
0749 2217 3869 4872 6549 8062 8675	0398 1976 3403 4635 6319 8231 9334
0821 2272 3915 4966 6569 8065 8739	0418 1994 3530 4975 6347 8455 9338
1011 2316 4100 4982 6656 8182 8851	0475 1997 3666 5021 6506 8566 9369
1056 2345 4191 5059 6733 8206 9003	0477 2070 3675 5041 6617 8567 9399
1100 2516 4227 5221 6991 8252 9190	0599 2109 3676 5167 6685 8761 9454
1175 2638 4316 5226 7058 8279 9580	0928 2112 3732 5209 6698 8780 9556
1274 2903 4328 5397 7412 8357 9658	1019 2325 3981 5558 7015 8842 9604
1304 3145 4355 5746 7452 8398 9796	1081 2365 3988 5645 7434 8847 9768
1547 3311 4377 5815 7461 8401	1105 2387 4016 5672 7466 8881
1633 3321 4556 5889 7520 8462	1198 2494 4018 5699 7883 8999
1811 3463 4626 5951 7533 8464	1346 2495 4116 5964 7925 9000
1859 3639 4643 6221 7656 8573	1362 2753 4410 5968 8011 9024
2048 3752 4671 6266 7722 8587	1507 2817 4434 6006 8045 9038

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:189 DrawDate on:23/01/19

THANGAM SERIES	NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 389512	1st Prize Rs.50,000/- 953575
2nd Prize Rs.7,000/- 31984	2nd Prize Rs.7,000/- 76682
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
09323 10302 25326 45527 47480	13372 21587 27964 50587 57944
47691 51589 52812 72622 84635	83812 89893 90619 92583 98770
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1424 1879 2787 2881 2978 3795 4388	0155 1815 5087 6189 6629 7858 8312
6892 7075 7601	9878 9937 9942
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1247 2187 4115 6089 6134 6896 7269	0519 1230 3133 4292 4315 4918 4965
7804 9615 9772	8194 8378 8521
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0100 1029 2905 4725 6778 8333 9367	0025 1231 2670 4167 5745 6873 9391
0258 1210 3025 4837 6921 8486 9378	0081 1277 2758 4187 5888 6929 9416
0501 1395 3165 5528 7121 8554 9407	0140 1290 2794 4270 5953 7638 9465
0531 1528 3254 5828 7135 8555 9409	0163 1345 2919 4325 6071 7821 9562
0536 1807 3434 5849 7185 8624 9611	0197 1527 3000 4391 6124 7951 9565
0540 1886 3576 5867 7219 8660 9612	0277 1686 3006 4737 6148 7976 9584
0567 1890 3637 6018 7266 8696 9714	0424 1991 3202 4867 6165 8104 9585
0581 2054 3648 6190 7291 8756 9736	0435 2069 3338 4932 6210 8452 9832
0624 2185 3663 6514 7292 8769 9856	0699 2121 3784 4991 6396 8571 9863
0664 2489 3682 6522 7496 8805 9893	0710 2154 3834 5099 6625 8591 9891
0708 2499 3881 6535 7537 8862	0935 2176 3885 5110 6647 8716
0727 2535 3897 6563 7839 8974	1043 2303 4091 5219 6692 8970
0829 2645 3965 6586 7978 9051	1122 2355 4095 5254 6755 9206
0881 2730 4003 6743 7991 9290	1137 2594 4144 5661 6822 9253
0944 2756 4664 6777 8284 9297	1197 2630 4152 5732 6839 9311

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:189 DrawDate on:23/01/19

KUMARAN SERIES	VISHNU SERIES
1st Prize Rs.50,000/- 665666	1st Prize Rs.50,000/- 359529
2nd Prize Rs.7,000/- 12553	2nd Prize Rs.7,000/- 16685
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
05749 11611 52990 56452 56890	01258 04095 34656 43551 58447
61102 65374 77823 92870 96784	64249 71359 83470 83893 88949
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1551 3241 3469 3587 3729 3818 5004	1926 2714 5229 5757 7621 7629 7817
6642 7160 8073	8200 9952 9991
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0064 0098 1398 6028 7381 7830 8021	1414 2539 3117 4293 4655 5723 6564
8672 9548 9809	6984 8052 8578
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0119 1708 3673 5092 7129 8289 9425	0036 1567 3300 5134 6197 7580 9181
0123 1769 3837 5198 7238 8417 9464	0061 1604 3366 5201 6283 7643 9501
0275 2497 3936 5278 7485 8433 9480	0111 1616 3540 5336 6434 7648 9560
0315 2500 4141 5318 7502 8448 9574	0127 1841 3712 5345 6461 7846 9631
0430 2550 4286 5366 7749 8596 9609	0544 1884 3797 5608 6515 7872 9657
0604 2664 4338 5442 7756 8749 9655	0608 1953 3926 5612 6611 8066 9716
0759 2800 4372 5449 7784 8786 9734	0658 2237 4146 5614 6727 8067 9881
0908 3014 4374 5676 7795 8804 9795	0850 2242 4202 5628 6770 8098 9970
0943 3031 4404 5801 7800 8830 9853	0877 2289 4565 5651 6855 8220 9973
1404 3164 4527 5886 7855 8839 9901	0882 2322 4594 5770 7027 8326 9975
1433 3219 4534 5990 8160 8912	0948 2693 4787 5853 7241 8478
1446 3265 4567 6063 8180 8950	0972 2697 5018 5855 7363 8626
1448 3344 4786 6505 8222 9110	1070 2841 5030 5876 7418 8661
1482 3499 4790 6526 8253 9178	1341 3149 5046 6078 7421 8683
1702 3618 4826 6675 8254 9408	1449 3201 5065 6101 7555 9013

SWARNALAXMI EMERALD WEDNESDAY
Draw No:189 DrawDate on:23/01/19

SWARNALAXMI SERIES		
1st Prize Rs.50,000/- 724333	4th Prize Rs.200/-	6th Prize Rs.50/-
2nd Prize Rs.7,000/- 46998	0287 1040 3724 4184 6683	0150 0422 0764 1216 1675 2453 3156 3790 4898 5476 6091 6987 7534 8459 9569
3rd Prize Rs.3,500/-	7212 7433 7674 7826 9656	0214 0486 0842 1253 1701 2512 3176 4064 4947 5539 6159 7083 7853 8630 9806
03401 12205 37359 38041 70198	5th Prize Rs.100/-	0239 0573 0900 1470 1762 2543 3229 4189 5034 5609 6320 7152 8000 8691
75157 81029 84910 96292 98097	0779 2759 3810 4208 4396	0307 0645 0956 1487 2047 2580 3505 4269 5076 5714 6378 7155 8049 8751
	5231 6012 8150 9011 9476	0325 0675 0975 1541 2122 2877 3545 4271 5264 5776 6409 7251 8110 8913
		0352 0705 0980 1544 2144 2904 3578 4511 5377 5976 6450 7277 8204 9258
		0373 0722 1038 1628 2357 2909 3609 4766 5417 5996 6547 7510 8429 9436

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.